అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, య్రైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

హైదరాబాద్ సంపుటి:05 సంచిక :249 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 17 - మార్చి - 2026

## పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కల్యాణ్



విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

అమరావతి : అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు భారీ విగ్రహావిష్కరణ వేడుక తెలుగు వారి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచింది. ఈ విగ్రహాన్ని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ... "శ్రీరాములు లాంటి వారు 11 మంది ఉంటే చాలు, ఒక ఏడాదిలోనే దేశానికి స్వాతంత్ర్యం తీసుకురాగలను" మిగతా..2లో

## హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు..



హైదరాబాద్ ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్‌లో బస్‌డిపో సమీపంలోని సోఫాల తయారీ దుకాణంలో అగ్నిప్రమాదం జరిగింది. అక్కడి నుంచి మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర దుకాణాలకు వ్యాపించాయి.

హైదరాబాద్, మార్చి 16 : హైదరాబాద్ నగరంలోని ఫలక్‌నుమా ప్రాంతంలో ఈరోజు(సోమవారం) అగ్నిప్రమాదం జరిగింది. ఫలక్‌నుమా ఫరూఖ్‌నగర్‌లోని బస్‌డిపో సమీపంలో ఉన్న సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం నెలకొంది. ఈ ఘటనపై స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందజేశారు. సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మిగతా..2లో

## నందిని సిధారెడ్డి.. తెలంగాణ గర్వించదగ్గ కవి



2

- ప్రముఖ తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు.
- నందిని సిధారెడ్డిని అభినందిస్తూ కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు
# సీఎం రేవంత్ రెడ్డి క్లాస్

- అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు.
- అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు.
- ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు.
- రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు.



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు క్లాస్ తీసుకున్నారు. పలువురి తీరుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీలో, బయట అనవసర విషయాలు మాట్లాడవద్దని సూచించారు. సభకు అన్ని విధాలుగా ప్రిపేర్ అయి రావాలని అన్నారు. బయట చిట్‌చాట్‌లు మానివేయాలని అన్నారు. ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాలలోని సమస్యలను చెప్పుకోవడానికి మంత్రులు వారికి సమయం ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యేలు చెప్పే సమస్యలకు స్పందించాలని అన్నారు. ఇక నుంచి తాను కూడా ఎమ్మెల్యేలకు సమయం ఇస్తానని ముఖ్యమంత్రి అన్నారు. సభలో ప్రతిపక్షాల ప్రతి అంశానికి కౌంటర్ ఇవ్వాలని సూచించారు. ఇప్పటి సీఎల్పీ సమావేశానికి ఆరుగురు సభ్యులు రాలేదని ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని అసహనం వ్యక్తం చేశారు. ఆరోగ్య సమస్యలు ఉంటే మాత్రం మినహాయించవచ్చని పేర్కొన్నారు.

మిగతా..2లో

## ఎన్నికల హామీలపై అసెంబ్లీ సమావేశాల్లో
# కాంగ్రెస్‌ను నిలదీస్తాం



- కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, వాటికి చట్టబద్ధత కల్పించాలని, బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్
- కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు.

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. సోమవారం నాడు బడ్జెట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా, అసెంబ్లీకి వెళ్లేముందు ఆయన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి గన్‌పార్క్ వద్ద ఉన్న అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన మిగతా..2లో

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు... కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం



2

- అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.
- "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా ఇది వాళ్ల జాగీరా" అని ప్రశ్నించారు.
- "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు.

ఢిల్లీ :పశ్చిమ బెంగాల్‌లో కీలక ఉన్నతాధికారులను కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) బదిలీ చేయడంపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అర్ధరాత్రి వేళ ఈ బదిలీలు చేపట్టడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## దేశంలో ముడి చమురు కొరత లేదు
## పెట్రోల్ బంకులు యథావిధిగా పనిచేస్తున్నాయి

- దేశంలో ముడి చమురు కొరతపై కీలక ప్రకటన చేసిన కేంద్ర సర్కార్
- భారత్‌లో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉందని వెల్లడి



ఢిల్లీ: దేశంలో ముడి చమురు కొరత లేదని కేంద్రం స్పష్టం చేసింది. భారతదేశం అంతటా ఇంధన సరఫరా స్థిరంగా ఉందని పేర్కొంది. ముడి చమురు తగినంత పరిమాణంలో అందుబాటులో ఉందని, అన్ని శుద్ధి కర్మాగారాలు వాటి అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది. ఈ మేరకు పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ సుజాత శర్మ వెల్లడించారు. "దేశంలో తగినంత పరిమాణంలో ముడి చమురు అందుబాటులో ఉంది. అన్ని శుద్ధి కర్మాగారాలు అత్యధిక సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. దేశంలో పెట్రోల్ పంపులు సాధారణంగా పనిచేస్తున్నాయి. ఎక్కడా పెట్రోల్, డీజిల్ కొరత ఉన్నట్లు నివేదికలు రాలేదు." అని సుజాత శర్మ తెలిపారు. దేశంలో ఇంధన లభ్యతకు సంబంధించి కొన్ని ప్రాంతాలలో ఆందోళనల నేపథ్యంలో ఈ మేరకు ఆమె వివరణ ఇచ్చారు.

### 'సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోంది'

పెట్రోలియం సరఫరా గొలుసు సజావుగా పనిచేస్తోందని పెట్రోలియం అండ్ నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ అధికారులు స్పష్టం చేశారు. పెట్రోల్, డీజిల్ పంపిణీలో ఎటువంటి అంతరాయం లేదని పేర్కొన్నారు. రిటైల్ అవుట్‌లెట్‌లో మిగతా..2లో

## కొత్త సుంకాల విధానం ఖరారైన తర్వాతే అమెరికా
## భారత్ వాణిజ్య ఒప్పందం' ప్రస్తుతం భారత్

అమెరికా మధ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నామని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వెల్లడి



ఢిల్లీ : అమెరికా- భారత్ మధ్య కొత్త సుంకాల విధానం ఖరారైన తర్వాతే ఇరు దేశాల ప్రతిపాదిత వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరుగుతాయని ప్రభుత్వం సోమవారం వెల్లడించింది. ప్రస్తుతం భారత్ - అమెరికా మధ్య ఒప్పందంపై చర్చలు జరుపుతున్నామని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ వివరించారు. దేశ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఇతర దేశాలతో ఒప్పందాలను కుదుర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రస్తుతం గ్లోబల్ టారిఫ్ ఆర్కిటెక్చర్‌పై అమెరికా పని చేస్తోందని రాజేశ్ అగర్వాల్ తెలిపారు. ట్రేడ్ డీల్ సిద్ధంగా ఉందని, ఈ విషయంలో ఇరుదేశాల మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు.

### 'అనిశ్చితుల నేపథ్యంలో భారత ఎగుమతి పనితీరు స్థిరంగా ఉంది'

"మేము ప్రస్తుతం అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చిస్తున్నాం. కొత్త సుంకాల విధానం అమల్లోకి వచ్చిన తర్వాతే భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై అధికారికంగా సంతకాలు జరుగుతాయి" అని ఆయన చెప్పారు. తాజా వాణిజ్య డేటాను ప్రభుత్వం ప్రచురించిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారు. నెలవారీ తగ్గుదల ఉన్నప్పటికీ, ప్రపంచ అనిశ్చితుల నేపథ్యంలో భారత ఎగుమతి పనితీరు స్థిరంగా ఉందని వాణిజ్య కార్యదర్శి రాజేష్ అగర్వాల్ అన్నారు. పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంక్షోభం నేపథ్యంలో సరకు అంతరాయాల కారణంతో మార్చిలో షిప్‌మెంట్‌లు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని పేర్కొన్నారు.

మిగతా..2లో

## యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా: 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ్



2

అమరావతి : అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజారాజధాని అమరావతిలో తన హామీకి ప్రతిరూపంగా నిలిచిన 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని అమరావతిలోని శాఖమూరులో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,

## ఏపీలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' - పొట్టి శ్రీరాములు త్యాగాన్ని
# తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి



- అమరావతిలో పొట్టి శ్రీరాములు భారీ విగ్రహం ఆవిష్కరణ
- విగ్రహాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు, పవన్‌కల్యాణ్, లోకేశ్, మాధవ్
- పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా 58 అడుగుల భారీ కాంస్య విగ్రహం

అమరావతి : రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు 58 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్, మంత్రులు పాల్గొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం పొట్టి శ్రీరాములు చేసిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు గుర్తుగా ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 6.8 ఎకరాల్లో నిర్మిస్తున్న స్మృతివనంలో అమరజీవి 125వ జయంతి వేడుకలను భారీస్థాయిలో నిర్వహించడానికి ఆర్యవైశ్య సంఘాలు, ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. విగ్రహ ఆవిష్కరణ అనంతరం మంత్రులతో కలిసి సీఎం చంద్రబాబు పొట్టి శ్రీరాములు స్మృతివనం నిర్మాణ పనుల్ని పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, స్ఫూర్తికి మారు పేరు పొట్టి శ్రీరాములు అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. 58 రోజుల నిరాహారదీక్షకు చిహ్నంగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటు చేశారని తెలిపారు. స్టాట్యూ ఆఫ్ లిబర్టీ, స్టాట్యూ ఆఫ్ యూనిటీ తరహాలో ఏపీలో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ ఉందని వ్యాఖ్యానించారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకుని ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలుగువారికి గుర్తింపు కూడా లేని రోజుల్లో తెలుగు వారి సత్తా చాటిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియడారు. ప్రాణాలను లెక్క చేయకుండా తెలుగు వారి రాష్ట్రం కోసం పోరాడారన్నారు. పొట్టి శ్రీరాములు త్యాగం తర్వాత భాషా ప్రయుక్త రాష్ట్రాలకు కేంద్రం నాంది పలికిందని సీఎం చంద్రబాబు చెప్పారు. ఐదు దశాబ్దాల్లో అనునిత్యం అనేక విషయాల్లో పొట్టి శ్రీరాములు గాంధీజీ స్ఫూర్తితో పోరాడారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భార్య, పిల్లలు చనిపోయిన తర్వాత బాధను మిగతా..2లో

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం



2

- 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల హామీని నిలబెట్టుకోవడమేనని స్పష్టం చేశారు.
- వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు దుర్మార్గమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు.

మొదటి పేజి తరువాయి

## పొట్టి శ్రీరాములు విగ్రహంపై వైసీపీ విమర్శలు దుర్మార్గం

అమరావతి : అమరావతిలో ఏర్పాటు చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు విగ్రహంపై వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు దుర్మార్గమని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మండిపడ్డారు. భవిష్యత్ తరాలకు పొట్టిశ్రీరాములు త్యాగనిరతి స్ఫూర్తిగా నిలవాలనే లక్ష్యంతో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, ఇది ఎన్నికల హామీని నిలబెట్టుకోవడమేనని స్పష్టం చేశారు. దోపిడీ, లూటీలకు అలవాటుపడిన వైసీపీ నేతలకు త్యాగాల విలువ తెలియడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆర్యవైశ్యులు తీవ్రంగా నష్టపోయారని ఆరోపించారు. ఎవరికీ సాయం చేయకూడదనే డీఎన్ఏ జగన్‌ది కాబట్టే, కన్నతల్లిని, చెల్లిని కూడా మోసం చేశారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్లు అడ్డగోలుగా అప్పు చేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందని మంత్రి విమర్శించారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రాన్ని తాము అధికారంలోకి వచ్చాక ఐసీయూలోకి తీసుకొచ్చామని అన్నారు. గత ప్రభుత్వ తప్పిదాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, పవన్ కల్యాణ్ రాష్ట్రంలో సౌకర్యవంతమైన ఆర్థిక వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నారని నిమ్మల రామానాయుడు వివరించారు.

## పొట్టి శ్రీరాములు గురించి గాంధీ వ్యాఖ్యలను గుర్తు చేసిన పవన్ కల్యాణ్

అని గాంధీజీ అన్నారంటే, ఆయన సంకల్ప బలం ఎంతటిదో అర్థం చేసుకోవచ్చని కొనియాడారు. రాజధాని ప్రాంతంలో ఇంతటి మహోన్నతమైన విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ద్వారా భావితరాలకు మన చరిత్రను అందించినట్లవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పొట్టి శ్రీరాములు వంటి మహనీయుల త్యాగాల వల్లే మనకు స్వేచ్ఛ లభించిందని ఆయన తెలిపారు. తాను పొట్టి శ్రీరాములు గారిని ప్రత్యక్షంగా కలిసే అవకాశం పొందలేదని, అయితే వారి కుటుంబ సభ్యులను చూడటం ద్వారా వారి త్యాగాలను గుర్తు చేసుకునే అవకాశం లభించిందని పవన్ అన్నారు. అమరావతి నడిబొడ్డున పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేసినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన మంత్రి నారా లోకేశ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## సీఎల్పీ సమావేశంలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి క్లాస్

అసెంబ్లీకి ప్రతి ఒక్కరు హాజరు కావాల్సిందే అని స్పష్టం చేశారు. తాము ప్రవేశపెట్టనున్న ఈ బడ్జెట్ ఇన్నోవేటివ్‌గా ఉంటుందని, విద్య, వైద్యంకు ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. సభలో మాట్లాడే సమయంలో విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. బీఆర్ఎస్ హయాంలో జానారెడ్డి, మల్లు భట్టివిక్రమార్కలకు కూడా మైక్ ఇవ్వని సందర్భాలు ఉన్నాయని, కానీ తాము ప్రతిపక్షాలకు మాట్లాడే సమయం ఇస్తున్నామని అన్నారు. రాజకీయాల్లో మాట్లాడే మాటల వల్ల వ్యక్తిగత డ్యామేజీ ఏమో కానీ, వ్యవస్థపై ప్రభావం పడుతుందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు పార్టీ, ప్రభుత్వం లైన్‌లోనే స్పందించాలని సూచించారు.

## ఎన్నికల హామీలపై అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్‌ను నిలదీస్తాం

ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని, వాటికి చట్టబద్ధత కల్పించాలని, బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించడం తమ పార్టీకి సంప్రదాయమని కేటీఆర్ గుర్తుచేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను మోసం చేసిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. రైతులను పట్టించుకోకుండా రాహుల్ గాంధీ కోసం రూ.1000 కోట్లు కేటాయించేందుకు ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని ఆరోపించారు. "రాహుల్ బంధు కాదు, రైతు బంధు ఇవ్వండి" అనే నినాదంతో తాము పోరాడతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో పంట వేయకముందే రైతు బంధు నిధులు అందేవని, ఇప్పుడు పంట కోతలు పూర్తవుతున్నా ప్రభుత్వ సాయం అందడం లేదని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని, తొలి కేబినెట్‌లోనే చట్టబద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని కేటీఆర్ గుర్తుచేశారు. కానీ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు గడిచినా గ్యారెంటీలకు చట్టపరమైన భద్రత కల్పించలేదని విమర్శించారు. గతంలో గవర్నర్ ప్రసంగంలోనూ ఈ హామీ ఇచ్చినా, ప్రభుత్వం ఆ మాట నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు. బలహీన వర్గాలకు ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్లు కేటాయిస్తామన్న హామీపైనా స్పష్టత లేదని అన్నారు. ఈ అంశాలన్నింటినీ అసెంబ్లీలో ప్రస్తావించి, కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడతామని కేటీఆర్ హెచ్చరించారు.

## హైదరాబాద్‌లో అగ్నిప్రమాదం.. సోఫాల తయారీ దుకాణంలో ఒక్కసారిగా మంటలు..

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఒక్కసారిగా మంటలు...

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సోఫాల తయారీ షాపులో మొదలైన మంటలు వేగంగా వ్యాపించాయి. అక్కడ ఎక్కువగా ఫోమ్, చెక్క సామగ్రి, ఫర్నిచర్ వస్తువులు ఉండటంతో మంటలు వేగంగా విస్తరించాయి. సోఫాల తయారీ దుకాణంలో ప్రారంభమైన మంటలు పక్కనే ఉన్న ఫర్నిచర్ షాపు, ఇతర చిన్న దుకాణాలకు కూడా వ్యాపించాయి. దీంతో అక్కడి వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. స్థానికులు వెంటనే అప్రమత్తమై అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. కొన్ని దుకాణాల నుంచి వస్తువులను బయటకు తీసి నష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేశారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

### మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నాలు..

సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం ప్రారంభించారు. అగ్నిమాపక సిబ్బందితో పాటు స్థానికులు కూడా మంటలను ఆర్పేందుకు సహకరించారు. మంటలను నియంత్రించేందుకు ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ఫోమ్, చెక్క వంటి పదార్థాలు ఎక్కువగా ఉండటం వల్ల మంటలు పూర్తిగా అదుపులోకి రావడానికి కొంత సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

### భారీ నష్టం సంభవించే అవకాశం..

ఈ అగ్నిప్రమాదంలో దుకాణాల్లో ఉన్న ఫర్నిచర్ వస్తువులు, సోఫాలు, ఇతర సామగ్రి దగ్ధమయ్యే అవకాశం ఉందని నిర్వాహకులు చెబుతున్నారు. అయితే ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా అనే విషయంపై పూర్తి సమాచారం ఇంకా తెలియాల్సి ఉంది. మంటలను పూర్తిగా అదుపులోకి వచ్చిన తర్వాతే ఈఘటనకు జరగడానికి అసలు కారణాలపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

## ఏమిటీ అర్ధరాత్రి బదిలీలు... కేంద్ర ఎన్నికల సంఘంపై మమత ఆగ్రహం



బీజేపీ కనుసన్నల్లోనే ఈసీ పనిచేస్తోందని, ఇది ప్రజాస్వామ్యంపై దాడి అని ఆరోపించారు. సోమవారం అర్ధరాత్రి రాష్ట్ర చీఫ్ సెక్రటరీ నందిని చక్రవర్తి, హోం సెక్రటరీ జేపీ మీనాలతో పాటు డీజీపీ, కోల్‌కతా పోలీస్ కమిషనర్‌ను ఈసీ బదిలీ చేసింది. దీనిపై మమత ఘాటుగా స్పందించారు. "అర్ధరాత్రి ఒంటి గంటకు నాకు మెసేజ్ వచ్చింది. ఇలాంటి చర్యలు ఎప్పుడైనా చూశారా చీఫ్ సెక్రటరీ ఒక బెంగాలీ మహిళ. ఆమెను తొలగించారు. వీళ్లు బెంగాలీలకు, మహిళలకు వ్యతిరేకులు" అంటూ కేంద్రంపై మండిపడ్డారు. గతంలో అధికారుల బదిలీకి ముందు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముగ్గురి పేర్లతో జాబితాను ఈసీ కోరేదని, కానీ ఈసారి ఏకపక్షంగా నిర్ణయం తీసుకుందని మమత ఆరోపించారు. "ఇదేమైనా ఢిల్లీ లడ్డూ అనుకుంటున్నారా ఇది వాళ్ల జాగీరా" అని ప్రశ్నించారు. డీజీపీగా ఉన్న పీయూష్ పాండే బెంగాలీ కాదని, ఆయనను కూడా తొలగించారని గుర్తు చేశారు. బీజేపీకి అనుకూలంగా పనిచేసే వారిని మాత్రమే ఎంపిక చేసుకుంటున్నారని విమర్శించారు. వంటగ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ కోల్‌కతాలో నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. "మీరు అన్నీ మార్చండి.. అయినా సరే బెంగాల్‌లో ప్రభుత్వం మారదు. ఇది నా మాట" అని స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రి శశి పంజా ఇంటిపై దాడి జరిగినట్లే, తన నివాసంపై కూడా దాడి చేసే అవకాశం ఉందని మమత ఆందోళన వ్యక్తం చేశారు. "ధైర్యం ఉంటే వచ్చి దాడి చేయండి. మేం ఎదుర్కొంటాం" అని సవాల్ విసిరారు. అదే సమయంలో, ప్రజలు సంయమనం పాటించాలని, రెచ్చగొట్టే చర్యలకు లొంగవద్దని సూచించారు.

# ఏపీలో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' - పొట్టి శ్రీరాములు త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలి

మొదటి పేజి తరువాయి

దింగమింగి దేశం కోసం పోరాడారని ఉద్ఘాటించారు. దళితులకు ఆలయ ప్రవేశం కోసం 29 రోజుల నిరాహార దీక్ష చేశారని సీఎం తెలిపారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగు జాతి గుర్తు పెట్టుకోవాలన్నారు. రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్ర : తెలుగు జాతి గతంలోనూ ఇప్పుడూ అనేక సమస్యలు ఎదుర్కొంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ఆంధ్ర రాజధాని కర్నూలు, ఆంధ్రప్రదేశ్ రాజధాని హైదరాబాద్ గా ఏర్పాటు చేసుకుని తెలుగు జాతి మనుగడ సాగించిందన్నారు. ఆ తర్వాత అమరావతి రాజధానిగా నవ్యాంధ్ర రాష్ట్రం ఏర్పడిందని చంద్రబాబు స్పష్టం చేశారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని మూడు ముక్కలాటగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు రాజధానులన్నవారు, అసలు రాజధానే లేని పరిస్థితి తెచ్చారని దుయ్యబట్టారు. ఇప్పుడు ప్రజా రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందుతోందన్నారు. తెలుగు జాతి వివిధ సమయాల్లో విడిపోయి ఉంది, వివిధ సందర్భాల్లో కలిసి ఉందన్నారు. తెలుగు జాతికి రెండు రాష్ట్రాలు ఉన్నాయని గుర్తు చేశారు. రాజధానితో గత పాలకులు ఆటలాడటం బాధేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ముందుగా ఎవ్వరూ గుర్తించని విధంగానే, ఇక్కడి రైతుల త్యాగాన్ని కూడా గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. రైతుల త్యాగం ఓ స్ఫూర్తి, చరిత్ర అని గుర్తు చేసుకున్నారు. 2019-24 మధ్య కాలంలో రాజధాని రైతుల పోరాటం ఓ చరిత్రని కొనియాడారు. అమరజీవి జలధార పేరుతో జజీవన్ మిషన్ : భాష ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆద్యుడు



పొట్టిశ్రీరాములు అని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలుగు జాతి ఉనికి కోసం ఆత్మార్పణ చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అన్నారు. ఆంధ్రరాష్ట్రం స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవటానికి కారకులైన మహనీయుడిని స్మరించుకోవటం అందరి బాధ్యత అని అన్నారు. త్యాగానికి ప్రతిరూపంగా 58 అడుగుల విగ్రహం రాజధాని అమరావతిలో ఏర్పాటు చేయటం గొప్ప విశేషమన్నారు. అమరజీవి జలధార పేరుతో జలజీవన్ మిషన్ ను రాష్ట్రంలో అమలు చేస్తున్నామని పవన్‌కల్యాణ్ వెల్లడించారు. నీరు తాగే ప్రతి ఒక్కరూ పొట్టిశ్రీరాములు పేరును స్మరించుకోవాలనే ఈ పేరు పెట్టామన్నారు. దాదాపు రూ.10వేల కోట్లతో 7వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అమరజీవి జలధార పేరుతోనే వాటర్ గ్రిడ్ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. పొట్టి శ్రీరాములు వారసులతో కూర్చుని కార్యక్రమంలో పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. రాజధాని నడిబొడ్డున 58 అడుగుల విగ్రహం ఏర్పాటుకు కృషి చేసిన చంద్రబాబు, లోకేశ్ లకు పవన్‌కల్యాణ్ అభినందనలు తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ : మరణం లేని గొప్ప శక్తి అమరజీవి పొట్టి శ్రీరాములు అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవం ఈ స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైజ్ అని అన్నారు. తాను తెలుగువాడిని అని గర్వంగా చెప్పుకునే గౌరవం అందించిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని కొనియాడారు. యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు అనతికాలంలోనే పొట్టిశ్రీరాములు విగ్రహం అమరావతిలో ఏర్పాటు చేశామని తెలిపారు. పొట్టి శ్రీరాములు చరిత్ర భావితరాలు గుర్తు పెట్టుకునేందుకే ఈ భారీ విగ్రహం ఏర్పాటు చేసుకున్నామని మంత్రి వివరించారు. నిస్వార్థ పోరాటం చేసిన మహనీయుడు పొట్టిశ్రీరాములు అని అన్నారు. వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం అన్నట్లుగా నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాధించారని గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అన్నారు. ప్రపంచ చిత్ర పటాన్ని రూపొందించిన మర్కటర్ తరహాలో ఆంధ్ర రాష్ట్ర రూపానికి పొట్టిశ్రీరాములు కారకులయ్యారని తెలిపారు. పొట్టి శ్రీరాములు పేరుతో ప్రత్యేక కాయిన్ విడుదల చేసేందుకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నామని మంత్రి లోకేష్ తెలిపారు. అనంతరం తపాలా శాఖ రూపొందించిన అమరజీవి పొట్టి శ్రీరాములు పోస్టల్ కవర్ లను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్, మంత్రి లోకేశ్ లు ఆవిష్కరించారు. అమరావతి అభివృద్ధి, అమరజీవి పొట్టి శ్రీరాములు స్ఫూర్తితో చేపట్టబోయే కార్యక్రమాలపై ఏవీ ప్రదర్శించారు.

### కొత్త సుంకాల విధానం ఖరారైన తర్వాతే అమెరికా

# భారత్ వాణిజ్య ఒప్పందం' ప్రస్తుతం భారత్

మొదటి పేజి తరువాయి

ఫిబ్రవరిలో దిగుమతులు 24.11 శాతం పెరిగి 63.71 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గతేడాది ఇదే కాలంలో 51.33 బిలియన్ డాలర్ల దిగమతులు నమోదయ్యాయి. ఫలితంగా ఫిబ్రవరిలో వాణిజ్య లోటు 27.1 బిలియన్ డాలర్లకు పెరిగింది. 2025 ఫిబ్రవరి 13న నుంచి భారత్ , అమెరికా మధ్య పలు దశల్లో ద్వైపాక్షిక వాణిజ్య చర్చలు జరిగాయి. భారత్, అమెరికా పరస్పర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇరు దేశాలు గత నెలలో తొలిదశ వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఫ్రేమ్‌వర్క్‌నకు ఇరు దేశాలు ఆమోదం తెలిపాయి. దాని ప్రకారం భారత్‌పై విధించిన సుంకాలను 18 శాతానికి తగ్గించేందుకు అమెరికా అంగీకరించింది. ఇందులో భాగంగా ఈ నెలలో వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేయాల్సి ఉంది. అయితే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలను ఆ దేశ సుప్రీం కోర్టు కొట్టివేసింది. దీంతో ఆర్టికల్ 122 ప్రకారం అన్ని దేశాలపై అమెరికా 10 శాతం టారీఫ్‌లను విధించింది. గత నెల 24 నుంచి 150 రోజుల పాటు ఇవి అమల్లో ఉంటాయి. దీంతో టారిఫ్ అంశంపై సందిగ్ధత నెలకొంది.

### ఏప్రిల్ లో సంతకాలు జరిగే అవకాశం

మరోవైపు భారత్- అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై భారత్‌లోని అమెరికా రాయబారి సెర్గియో గోర్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్- భారత ప్రధాని నరేంద్ర మోదీ మధ్య ఉన్న వ్యక్తిగత స్నేహం వల్లే ఈ డీల్ కుదిరిందని చెప్పారు. వచ్చే నెలలో ఈ ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. అలాగే ఇరుదేశాల మధ్య త్వరలోనే క్రిటికల్ మినరల్స్ అగ్రిమెంట్ కూడా కుదరనుందని అన్నారు.

### వాణిజ్య ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడం లేదని కేంద్రం స్పష్టం



అంతకుముందు అమెరికాతో గత నెలలో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని భారత్ నిలిపివేయనుందని ప్రచారం సాగింది. అయితే, అమెరికా ట్రేడ్ డీల్ రద్దు చేసుకోనున్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. పరస్పర ప్రయోజనాన్ని అందించే ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై భారత్-అమెరికా చర్చలు కొనసాగుతున్నాయని వాణిజ్య మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. గత నెలలో వాషింగ్టన్‌లో ఇరు దేశాలకు చెందిన ముఖ్య సంధానకర్తలు సమావేశం కావాల్సి ఉన్నా, టారిఫ్ రద్దు చేస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు నేపథ్యంలో వాయిదా పడింది.

# యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా: 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ్

మొదటి పేజి తరువాయి

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి త్యాగశిల్పం వద్ద ఆయన పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది. ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చింది. పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం. ఆయన 125వ జయంతి రోజున 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఈ విగ్రహానికి ఏం పేరు పెట్టాలని దూండి రాకేష్ అడిగినప్పుడు, ఆయన త్యాగం గుర్తుకురావాలనే ఉద్దేశంతో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' అని సూచించాను. ఈ విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతుంది" అని వివరించారు.

### యువగళం హామీని నిలబెట్టుకున్నా

తాను తెలుగువాడినని, ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నానని, ఆ గౌరవాన్ని మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు అని లోకేశ్ అన్నారు. "యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిసి వారి సమస్యలు చర్చించాను. వారికిచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని ఇంత తక్కువ సమయంలో నిలబెట్టుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ విగ్రహంలోని 58 అడుగులు, ఆయన చేసిన 58 రోజుల దీక్షకు సంకేతం. మనం ఒక్కరోజు ఉపవాసం ఉండటానికే



ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్రం కోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వాన్ని, ట్రస్ట్ సభ్యులను, అధికారులను ఆయన అభినందించారు.

### నిత్య పోరాటయోధుడు పొట్టి శ్రీరాములు

పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్మరించుకుంటూ, ఆయన నిత్య పోరాటయోధుడని లోకేశ్ కొనియాడారు. "ఆయన స్వార్థం లేని ఉద్యమాలు చేశారు. గాంధీజీతో కలిసి సబర్మతి ఆశ్రమంలో పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్లారు. నెల్లూరులో దళితుల ఆలయ ప్రవేశం కోసం, అంటరానితనంపై పోరాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడకపోవడం మహాపాపం అని ప్రకటించి, 'వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం' అని నిశ్చయించుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే చేస్తానన్న ఆయన స్ఫూర్తి నా యువగళం పాదయాత్రకు ప్రేరణగా నిలిచింది" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినప్పుడు 53.9 కిలోల బరువున్న పొట్టి శ్రీరాములు, 58వ రోజుకు 38.1 కిలోలకు పడిపోయారని, అయినా వెనకడుగు వేయకుండా ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని లోకేశ్ వివరించారు. ఆయన ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించి, ఢిల్లీని దిగివచ్చేలా చేసిందని, ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ వ్యాసాన్ని ఉటంకిస్తూ, "పొట్టి శ్రీరాములు గారి దీక్ష తర్వాతే భారతదేశ చిత్రపటంపై భాషా ప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని గుహ అన్నారు. అందుకే ఆయనను 'భారతదేశ మెర్కాటర్'గా అభివర్ణించారు. 16వ శతాబ్దంలో ప్రపంచ పటాన్ని రూపొందించిన భౌగోళిక శాస్త్రవేత్త మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి చరిత్రను దేశం గుర్తుంచుకునేలా ఈ విగ్రహం దోహదపడుతుంది" అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి రోశయ్యను స్మరించుకున్న లోకేశ్, ఆయన రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ కోరిక మేరకు పొట్టి శ్రీరాములు పేరు మీద స్మారక నాణెం విడుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని లోకేష్ వెల్లడించారు. రాబోయే 12 నెలల్లో స్మృతివనం, ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, అధికారులు, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

# నందిని సిధారెడ్డి.. తెలంగాణ గర్వించదగ్గ కవి: కేసీఆర్

హైదరాబాద్, మార్చి 16 : ప్రముఖ తెలంగాణ కవి, రచయిత నందిని సిధారెడ్డికు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వచ్చిన నేపథ్యంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నందిని సిధారెడ్డిని అభినందిస్తూ కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. నందిని సిధారెడ్డి దీర్ఘ కవితా సంపుటి 'అనిమేష', కరోనా సమయంలో ప్రపంచం ఎదుర్కొన్న సంక్షోభాన్ని, ముఖ్యంగా మానవ సంబంధాల విచ్ఛిన్నతలను హృద్యంగా చిత్రీకరించడం ద్వారా ఈ అవార్డు పొందడం గొప్ప విషయయని తెలిపారు.

### తెలంగాణకు గర్వకారణం..

ఈ సందర్భంగా నందిని సిధారెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. తెలంగాణ మట్టివాసన తెలిసిన కవి నందిని సిధారెడ్డి అని పేర్కొన్నారు. తన సాహిత్యం తెలంగాణ జీవితాన్ని అక్షరబద్ధం చేసిందని, తెలంగాణ ప్రజలకు గర్వకారణంగా నిలిచిందని చెప్పుకొచ్చారు. నందిని సిధారెడ్డి తెలంగాణ గర్వించదగ్గ కవి మాత్రమే కాక, మానవ సంబంధాలు, సామాజిక సమస్యలు, ప్రజల జీవిత అనుభవాలను సృజనాత్మకంగా చిత్రించే ప్రతిభావంతమైన రచయిత అని కేసీఆర్ అభిప్రాయపడ్డారు.

### మంజీరా రచయితల సంఘం..

మెదక్ జిల్లాకు కేంద్రంగా ఏర్పాటైన మంజీరా రచయితల సంఘం ద్వారా నందిని సిధారెడ్డి అన్నివర్గాల ప్రజల సమస్యలు, సామాజిక సమానత్వం కోసం రచనలు చేశారని కేసీఆర్ తెలిపారు. తన కలను, భావాలను కవిత్వ రూపంలో ప్రజల ముందుకు తీసుకొచ్చారని అన్నారు. ఇది తెలంగాణ ప్రజలకు ఆలోచనాత్మక మార్గదర్శకత్వం ఇచ్చే ప్రయత్నంగా, సామాజిక చైతన్యాన్ని పెంపొందించే విధంగా ఉందని కేసీఆర్ తెలిపారు.

ఉద్యమ కవిగా తెలంగాణ సాధనలో ప్రతిభ..

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో నందిని సిధారెడ్డి పాటలు, కవిత్వం ద్వారా ప్రజలను ఆలోచింపజేసి, ఉద్యమ కవిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని తెలిపారు. కవిత్వం, సాహిత్యం ద్వారా సామాజిక చైతన్యానికి ప్రేరణ కలిగించారని అన్నారు. ప్రజల జీవితాల అనుభవాలను అక్షరబద్ధం చేయడం వంటి అంశాలను కేసీఆర్ ప్రత్యేకంగా హైలైట్ చేశారు.

### కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు..

భారతీయ సాహిత్య ప్రపంచంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు అత్యున్నతమైనదని కేసీఆర్ తెలిపారు. ప్రతి సంవత్సరం భారతీయ భాషల్లో ప్రసిద్ధ రచయితలకు, వారి సాహిత్య కృషికి ప్రతిఫలంగా ఈ అవార్డు ఇస్తారని చెప్పుకొచ్చారు. నందిని సిధారెడ్డి 'అనిమేష' ద్వారా సాహిత్య రంగంలో చేసిన విశిష్టమైన కృషికి ఈ అవార్డు పొందడం తెలంగాణ సాహిత్య ప్రపంచానికి గొప్ప ఘనత అని కేసీఆర్ అభిప్రాయపడ్డారు.

# దేశంలో ముడి చమురు కొరత లేదు- పెట్రోల్ బంకులు యథావిధిగా పనిచేస్తున్నాయి

ఇంధనం నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా చమురు మార్కెటింగ్ కంపెనీలు సరఫరా పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నాయని వెల్లడించారు.

ముంద్రా పోర్టుకు చేరుకోనున్న నౌకలు

మరోవైపు, శివాలిక్ నౌకలో ఎల్పీజీ క్యారియర్‌ను తీసుకొస్తున్నామని కేంద్ర షిప్పింగ్ మంత్రిత్వ శాఖ అధికారి రాజేశ్ కుమార్ సిన్హా తెలిపారు. ఆ నౌకను త్వరలోనే గుజరాత్‌లోని ముంద్రా ఓడరేవులో డాకింగ్ చేయనున్నట్లు చెప్పారు. "పర్షియన్ గల్ఫ్ నుంచి హర్ముజ్ జలసంధిని దాటి శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ ఈ రోజు (సోమవారం) సాయంత్రానికి ముంద్రా పోర్టుకు చేరుకుంటుంది. ఆ నౌక రాకముందే సరుకును విడుదల చేయడంలో ఎటువంటి ఆలస్యం జరగకుండా డాక్యుమెంటేషన్, ప్రాధాన్యత బెర్తింగ్ వంటి వాటిని ఓడరేవులో ఏర్పాటు చేశాం." అని రాజేశ్ సిన్హా స్పష్టం చేశారు. "పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలోని అందరూ భారతీయ నావికులు సురక్షితంగా ఉన్నారు. గత 24 గంటల్లో ఎటువంటి దుర్ఘటన జరగలేదు. మేము వారి పరిస్థితిపై నిరంతరం నిఘా ఉంచాం. ప్రతి నౌక, అందులోని సిబ్బందితో సంప్రదింపులు జరుపుతున్నాం. 22 భారతీయ జెండా కలిగిన నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోని హర్మూజ్ జలసంధికి పశ్చిమాన ఉన్నాయి. ఆ నౌకల్లో 611 మంది భారతీయ నావికులు ఉన్నారు. మార్చి 14న యూఏఈ నుంచి బయలుదేరిన భారత జెండా ఉన్న నౌక జాగ్ లాడ్కి దాదాపు 81,000 టన్నుల ముర్బన్ ముడి చమురును మోసుకొస్తోంది. అది భారత్‌వైపునకు సురక్షితంగా ప్రయాణిస్తోంది. ఆ నౌకలో ఉన్న భారతీయ నావికులందరూ సేఫ్‌గా ఉన్నారు. వారు మంగళవారం ముంద్రా పోర్టుకు చేరుకుంటారు." అని రాజేశ్ సిన్హా పేర్కొన్నారు.

దేశానికి తిరిగొచ్చిన 2,20,000 మంది భారతీయులు

యూఏఈ, సౌదీ అరేబియా, ఒమన్, ఖతార్‌తో సహా వివిధ గల్ఫ్ దేశాల నుంచి 45 విమానాలు సోమవారం భారత్ లోని వివిధ విమానాశ్రయాలకు చేరుకోనున్నాయని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సీమ్ మహాజన్ తెలిపారు. పశ్చిమాసియాలో యుద్ధం మొదలైన ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు సుమారు 2,20,000 మంది భారతీయులను స్వదేశానికి తీసుకొచ్చామని పేర్కొన్నారు. ఖతార్ గగనతలం పాక్షికంగా తిరిగి తెరుచుకోవడంతో అక్కడి నుంచి విమానాలు భారత్‌కు నడుస్తున్నాయని వెల్లడించారు. సోమవారం, మంగళవారం నాడు ఖతార్ నుంచి మూడు విమానాలు భారత్‌కు చేరుకుంటాయని స్పష్టం చేశారు. "మార్చి 13న ఒమన్‌లోని సోహార్ నగరంలో జరిగిన ఒక దాడిలో దురదృష్టవశాత్తు ఇద్దరు భారతీయ పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మస్కట్‌లోని ఇండియన్ ఎంబసీ మృతుల కుటుంబాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది. ఒమన్ అధికారులతో టచ్‌లో ఉంది. మృతుల భౌతిక కాయాలను త్వరలోనే భారత్‌కు తరలించే అవకాశం ఉంది. ఇరాన్ నుంచి దాదాపు 90 మంది భారతీయులు

విజేత
మంగళవారం-17-మార్చి-2026

# మూసీ సుందరీకరణ పేరుతో పేదలను నిర్వాసుతులను చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



తెలంగాణ రాజధాని హైదరాబాద్ గుండెల్లో ప్రవహించే మూసీ నది, ఒకప్పుడు సంస్కృతికి ప్రతీక. నేడు అదే నది పేరుతో చేపట్టిన సుందరీకరణ ప్రక్రియ మానవత్వం మీదే ప్రశ్నలు లేవనెత్తుతోంది. పేదలు, మధ్యతరగతి వారి ఇళ్ళు బుల్డోజర్లకు బలవుతుండగా, అధికారం, డబ్బు ఉన్నవారి నిర్మాణాలు మాత్రం సురక్షితంగా ఉండటం సహజమైన న్యాయ సందేహాలకు తావిస్తోంది. ఇది కేవలం నదీ పరిరక్షణ సమస్య మాత్రమే కాదు; ఇది సామాజిక న్యాయం, రాజకీయ దృష్టి దోషం మరియు పాలనా విధానం యొక్క వైరుధ్యానికి అద్దం పట్టే సంక్లిష్ట సమస్య. మూసీ నది ఒడ్డున శతాబ్దాలుగా నివసిస్తున్న కుటుంబాలు ఈ నిర్మూలన ప్రక్రియకు గురవుతున్నాయి. వీరిలో అత్యధికులు నిరుపేదలు, రోజువారీ కూలీలు, చిన్న వ్యాపారస్తులు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) పరిధిలోని హైడ్రా (హెచ్ఎండిఏ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్) చేపట్టిన ఈ కూల్చివేతలు నియమ ఉల్లంఘనల సవ్యమైన అమలు కంటే, ఒక వర్గాన్ని మాత్రమే లక్ష్యంగా చేసుకున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడి విషాదకరమైన అంశం ఏమిటంటే, ఈ కూల్చివేతలు కేవలం పేదలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. నదీ పరీవాహక ప్రాంతంలో ధనికుల భవంతులు, రాజకీయ నాయకుల ఇళ్ళు, కళాశాలలు, వాణిజ్య సముదాయాలు కూడా ఉన్నాయి. కానీ వాటిపై హైడ్రా బుల్డోజర్ ఇంకా దండయాత్ర చేయలేదు. తమకు కూడా పొరుగున ఉన్న ప్రభావశాలుల ఆస్తుల మాదిరిగానే న్యాయం జరగాలని నిర్వాసితులు వాపోతున్నారు. నదీ పరిరక్షణ అంటే నిర్మాణ కట్టడలు తొలగించడమే అయితే, అది సమానంగా అందరికీ వర్తించాలి కానీ, ఒకే వర్గాన్ని శిక్షించేలా ఉండకూడదు. గత కొన్ని నెలలుగా మూసీ ఒడ్డున కనిపిస్తున్న దృశ్యాలు హృదయ విదారకంగా ఉన్నాయి. కుటుంబాలు తమ సామాను మోసుకుని వీధిన పడటం, చిన్నారులు తమ చదువుకున్న పుస్తకాలు మట్టిలో కలవడం, వృద్ధులు తమ జీవితకాలం సంపాదించిన ఇంటిని కోల్పోవడం ఇవి గాజా లేదా ఇరాన్ లోని యుద్ధ ప్రాంతాలను గుర్తు చేస్తున్నాయి. ఇది కేవలం ఒక నది సుందరీకరణ కాదు, మానవ కనీస జీవితాలను ప్రశ్నార్థకంగా మార్చింది. కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేకుండా, ఒక రాత్రి నోటీసుతో ఇళ్లు కూల్చేయడం పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లే. ఈ సమస్యకు మరో కోణం రాజకీయ అపశ్రుతి. ఇదే కాంగ్రెస్ పార్టీ గతంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పై "బుల్డోజర్ సంస్కృతి" అని తీవ్రంగా విమర్శించింది. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న నేతలు, మైనారిటీలు, పేదలపై జరుగుతున్న అణచివేతగా దాన్ని అభివర్ణించారు. కానీ ఇప్పుడు తాము అధికారంలోకి వచ్చాక, అదే "బుల్డోజర్ సంస్కృతి"ని తెలంగాణలో మరింత నిర్దాక్షిణ్యంగా అమలు చేయడం రాజకీయ వైరుధ్యానికి నిదర్శనంగా మారింది. 'ఇందిరమ్మ కాంగ్రెస్' పాలనలో పేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని చేసిన వాగ్దానాలు, 'రేవంత్ రెడ్డి కాంగ్రెస్' పాలనలో ఇళ్లు కూల్చివేతతో ముగియడం విడ్డూరంగా ఉంది. ఇది పార్టీ ప్రతిజ్ఞలపై ప్రజల్లో తీవ్ర అపనమ్మకాన్ని కలిగిస్తోంది. ఈ కూల్చివేతల వెనుక రియల్ ఎస్టేట్ లాబీ ప్రభావం ఉందనే ఆరోపణలు కూడా బలంగా వినిపిస్తున్నాయి. మూసీ ఒడ్డునున్న విలువైన భూమిని స్వాధీనం చేసుకుని, అక్కడ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడానికి ఈ నిర్మూలన ఒక పునాది వేస్తుందా? ధనికుల భవంతులు ఎందుకు మినహాయింపు పొందుతున్నాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరకనంత వరకు, ఈ ప్రాజెక్టు సామాన్య ప్రజల సంక్షేమం కంటే, కొందరి స్వార్థ ప్రయోజనాలకే పనికొస్తుందనే అనుమానం బలపడుతుంది. నిర్వాసితుల ప్రాథమిక డిమాండ్ చాలా స్పష్టంగా ఉంది: తమకు అక్కడే ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. వారు శతాబ్దాలుగా అక్కడ జీవించారు, వారి జీవనాధారం, పిల్లల చదువులు, ఉపాధి అవకాశాలు అక్కడితో ముడిపడి ఉన్నాయి. కేవలం దూర ప్రాంతంలో ఇల్లు కట్టిస్తే సరిపోదు, వారి జీవనోపాధిని కాపాడాలి. ప్రభుత్వం భూ సేకరణ చట్టం ప్రకారం వారికి పునరావాసం కల్పించాల్సిన బాధ్యతను విస్మరించడం, కేవలం నోటీసులు జారీ చేసి బలవంతంగా తొలగించడం న్యాయ విరుద్ధమే కాదు, అమానవీయం కూడా. కోర్టులు కూడా ఈ విషయంలో ప్రభుత్వం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి. సుందరీకరణ అవసరమేనని, కానీ అది మానవత్వం, న్యాయం, పారదర్శకతతో జరగాలని కోర్టులు స్పష్టం చేశాయి. పునరావాసం లేకుండా కూల్చివేతలు చేపట్టడం చట్టబద్ధం కాదని హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయినా ప్రభుత్వ యంత్రాంగం తన దూకుడు విధానాన్ని కొనసాగిస్తుండటం ఆందోళన కలిగిస్తుంది. మొత్తంమీద, మూసీ సుందరీకరణ ప్రాజెక్టు ఒక సంక్లిష్టమైన సవాలుగా మారింది. ఇది నది పునరుజ్జీవనానికి సంబంధించిన పర్యావరణ సమస్య మాత్రమే కాదు; ఇది సామాజిక న్యాయం, రాజకీయ నిజాయితీ, పాలనా సామర్థ్యాల పరీక్షగా మారింది. ప్రభుత్వం ధనికులు-పేదలు అనే తారతమ్యం లేకుండా సమానంగా నియమాలు అమలు చేస్తుందనే నమ్మకాన్ని కల్పించాలి. కూల్చివేతకు గురైన ప్రతి కుటుంబానికీ న్యాయమైన, గౌరవప్రదమైన పునరావాసం కల్పించే వరకు ఈ ప్రాజెక్టు నిజమైన సుందరీకరణ సాధించలేదు. చివరికి, ఒక నగరం యొక్క గొప్పతనం దాని ఎత్తైన భవనాల్లో కాదు, దాని పౌరుల జీవితాల్లో నెలకొనే గౌరవం, సంతృప్తిలో ఉంటుంది. డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్. 9849328496.

# ప్రజావాణి పెండింగ్ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి



జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** ప్రజావాణికి ప్రజలు జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం కొరకు వస్తారని, వారి ఫిర్యాదులను పూర్తి స్థాయి లో పరిశీలించి పెండింగ్ ఉంచకుండా సత్వరమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి 119 పిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అధికారులు జాగ్రత్తగా చదివి, అందులో పేర్కొన్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకుని, అవసరమైన విచారణ జరిపి సరైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా నిర్ణీత కాలంలో పరిష్కరించి స్పష్టమైన నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా వివిధ శాఖ ల వారిగా మున్సిపాలిటీలు, పంచాయతీ రాజ్, అటవీ శాఖ, డీఆర్డీఏ, ప్రణాళిక శాఖ, భూ సేకరణ విభాగాలకు చెందిన అధికారుల వద్ద పెండింగ్లో ఉన్న దరఖాస్తులపై వివరణ ఇవ్వాలని కోరారు. వారంలోపు అన్ని పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గత వారం అందిన దరఖాస్తుల సంఖ్య, పరిష్కరించినవి, ఇంకా పెండింగ్లో ఉన్నవి వంటి వివరాలతో కూడిన సమగ్ర నివేదికను స్పష్టమైన నమూనాలో సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై అధికారులతో మాట్లాడుతూ గ్రామ పంచాయతీ, మండల, మున్సిపాలిటీ , జిల్లా స్థాయిలో రోజువారీ షెడ్యూల్ ప్రకారం ప్రజలు ప్రజా ప్రతినిధులు నిర్వహించిన కార్యక్రమాలను తప్పని సరిగా ఫోటోలు పంపించాలని సూచించారు. ప్రతి రోజూ చేపట్టిన కార్యక్రమాలకు సంబంధించిన ఫోటోలు , వివరాలను కార్యక్రమం అనంతరం జిల్లా అధికారుల వాట్సాప్ గ్రూపులో అప్లోడ్ చేయాలని, ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ హార్ష్ చౌదరి జడ్పి సి ఇ ఓ సుధీర్,ఆర్ డి ఓ వాసు చంద్ర,ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న కిష్టాపూర్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల

భారత గడ్డపై హరిత విప్లవంతో కరువును చీల్చి చెండాడిన మహా గొప్ప నేత డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్


బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకట్ రెడ్డి

ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** మహనీయులు రాజకీయ కోవిదులు భారత ఉప ప్రధానమంత్రి హరిత విప్లవ ప్రధాత కార్మిక పక్షపాతి భారత దేశంలో అతి చిన్న వయసులో ముఖ్యంగా దళిత సామాజిక వర్గం లో పుట్టి ఎన్నో పదవులను అధిరోహించిన మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్. ప్రపంచంలోనే అతి ఎక్కువ కాలం పార్లమెంట్ మెంబర్ గా పనిచేసిన ఘనత ఆయనది. ఎన్నోసార్లు ఉత్తమ పార్లమెంటరీగా పేరు తెచ్చుకున్న వ్యక్తి ఈస్ట్ వెస్ట్ పాకిస్తాన్ యుద్ధంలో భారత రక్షణ శాఖ మంత్రిగా ఉండి బంగ్లాదేశ్ కి విముక్తి కలిగించిన మరో గొప్ప ఘన కీర్తిని అందుకున్న మహనీయులు. ఆయన విగ్రహాన్ని ఏప్రిల్ నాలుగవ తేదీన కిష్టాపూర్ గ్రామం దోమ మండలం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాది విచ్చేస్తున్న సందర్భంగా సోమవారం జిల్లా హెడ్ క్వార్టర్ లోని బారాసోసియేషన్ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోలీస్ వెంకటరెడ్డి, జాయింట్ సెక్రటరీ పి ఆనంద్, సీనియర్ న్యాయవాదులు లవ కుమార్, గోవర్ధన్ రెడ్డి, రామచంద్ర రావు, జనార్దన్ రెడ్డి, అశోక్ కుమార్, మహేష్, శుభప్రద పటేల్ మహేష్ రెడ్డి సిహెచ్ వెంకటేష్, యూత్ అధ్యక్షులు యాదగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను పంపిణీచేసిన డాక్టర్ మట్టా దయానంద్







ఐదు మండలాల లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీపై రోటావేటర్లు, బేలర్లు, స్పేయర్లు అందజేత

**విజేత, సత్తుపల్లి :** సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం 2025--2026 కింద రైతులకు శ్రీరాయితీపై వ్యవసాయ పనిముట్లను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పంపిణీ చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా రైతులు ఆధునిక యాంత్రీకరణ పద్ధతులను అనుసరించాలని ఆయన సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలోని సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, పెనుబల్లి, తల్లాడ మండలాలకు చెందిన రైతులకు ఈ పథకం ద్వారా వ్యవసాయ పరికరాలను అందజేశారు. ఐదు మండలాల్లో ఎంపికైన లబ్ధిదారులకు 50 శాతం సబ్సిడీపై రోటావేటర్లు, బేలర్లు, స్ప్రేయర్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ పరికరాల వినియోగంతో రైతుల పనిభారం తగ్గడమే కాకుండా వ్యవసాయ పనులు త్వరగా పూర్తవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయం లాభసాటిగా లేక రైతులపై పెట్టుబడి భారం పెరుగుతోందని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు పలు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. వ్యవసాయంలో సాంకేతికత, యాంత్రీకరణ వినియోగం పెరగడం ద్వారా ఉత్పాదకత పెరగడమే కాకుండా ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతోందని, రైతులు కూడా కొత్త పద్ధతులను స్వీకరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకొని వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కల్లూరు ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, సత్తుపల్లి ఏఎంసీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్ప రెడ్డి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, వ్యవసాయశాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం





**విజేత,తరిగొప్పుల:** చెన్న కేశవ స్వామి దేవాలయ ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా సోమవారం రోజున మంటప పూజ అవాహిత దేవత హోమం బలి ప్రధానం, పూర్ణాహుతి, చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, భక్తులు భారీగా హాజరై స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారులు సోమయ్య శర్మ, సతీష్ శర్మ, బృంగి పరమేశ్వరయ్య, బృంగి శివాజీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్ రావు ను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్





**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర మెడికల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి తో కలిసి బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ను బిజెపి పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ వికారాబాద్ జిల్లా నాయకులు అశోక్ ముదిరాజ్ విజేత ప్రతినిధితో మాట్లాడుతూ, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ను కలవడం సంతోషంగా ఉందని అన్నారు. వికారాబాద్ జిల్లాలో బిజెపి పార్టీ ఎదుగుదల కోసం కృషి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావును కలిసిన వారిలో తెలంగాణ రాష్ట్ర మెడికల్ కన్వీనర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, బిజెపి పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా నిలిచిన ఆదర్శ సెట్రింగ్ మేస్త్రీ యూనియన్ సభ్యులు



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని వరదరాజపూర్ గ్రామానికి చెందిన వల్లపు సత్తయ్య( 49) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందాడు. సోమవారం విషయం తెలుసుకున్న ఆదర్శ సెంట్రింగ్ మేస్త్రీ యూనియన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యుల ను పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి అసరాగా నిలిచారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు కప్ప చంద్ర యూనియన్ సభ్యులు మన్నె నర్సింలు,గడ్డం స్వామి, మల్లేశం,గోవిందం కన్నయ్య,సూరారం రాజు,సిద్దిరాల యాదగిరి,హేమా కనకయ్య, బుడిగే నర్సింలు,శివులు,బోయినీ నర్సింలు,తిగుల్ సురేష్,బుడిగే నరేష్,మద్దూరి బాబు తదితరులున్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా.

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, గ్యాస్ సిలిండర్, నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం పెంచినందుకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం చౌరస్తాలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కావలి నర్సింహా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని తీవ్రంగా విమర్శించారు. గ్యాస్ సిలిండర్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమవుతోందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు, శ్రీకాంత్, కిరణ్, అభి అజయ్, రాజు, మధు, బిట్టు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విజేత



# చలో హైదరాబాద్ అంగన్వాడీలపిలుపు

## ముందస్తు అరెస్ట్



**విజేత బయ్యారం :** తెలంగాణలో అంగన్వాడీ కార్యకర్తలు,సహాయకులు తమ న్యాయమైన డిమాండ్ల కోసం ధర్నాలుఆందోళనలు మార్చి16 తీవ్రతరం చేశారు.ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,వేతనాలు పెంచాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.అంగన్వాడీల ప్రధాన డిమాండ్లు తాజా పరిణామాలు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు అంగన్వాడీలను శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించి టీచర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి.ప్రస్తుత వేతనాలు ఏమాత్రం సరిపోవడం లేదని,పెంచాలని కోరుతున్నారు.తెలంగాణలో ప్రస్తుతం టీచర్లకు13,500ఆయాలకు8,000 వరకు వేతనం ఉంది.రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగ విరమణ చేసిన వారికి5 లక్షల నుండి10 లక్షల వరకు ఆర్థిక సాయం అందించాలి.ఆందోళనలు మహాధర్నాలు,నిరసనలు చేపట్టారు.ధర్నాలు రాస్తరోకలు ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేవని సోమవారం మహబూబాబాద్ జిల్లాలోని బయ్యారం పోలీసులు ప్రాజెక్టు అధ్యక్షురాలు సరోజ,బయ్యారం అధ్యక్షులు లలిత,అచ్చమ్మ,ఆశ,ముకుంద,స్వప్న,భూలి లను ముందస్తు అరెస్ట్ చేశారు.

# ఇలా అయితే.. రోగాలు రావా..?

## తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర నిలిచిన మురుగునీరు చెత్తాచెదారం



**విజేత చొప్పదండి :** ఈ ఫొటోలో కనిపిస్తున్న మురికినీరు చెత్తాచెదారం చొప్పదండి మున్సిపాలిటీ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర లోనిది . పట్టణంలో డ్రెయినేజీలు సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఇలా ఇళ్ల మధ్యలో నిలిచిపో తోంది. దోమలు, పందులకు ఆవాసంగా మారుతోంది. దుర్గంధం వెదజల్లుతూ వ్యాధులకు కా ణమవుతోంది. పట్టణంలోని చాలా కాలనీల్లో ఇలాంటి పరిస్థితే ఉంది.నూతన పాలకవర్గం అధికారులు పారిశుధ్య నిర్వహణను గాలికి వదిలేయకుండా, కొత్త కొత్త రోగాలు రాకుండా పారిశుద్ధ్యం సక్రమంగా ఉంచాలని, అలాగే కొత్త పాలకులపై ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేర్చాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు

# సేవారత్న జాతీయ అవార్డు అందుకున్న మార్త బిక్షపతి


## సామాజిక సేవలకు గుర్తింపు



**విజేత/పరకాల :** పరకాల పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు మార్త బిక్షపతి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికయ్యారు. బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన 18వ సౌత్ ఇండియా కాన్ఫరెన్స్ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ సేవా రత్న జాతీయ అవార్డును తెలంగాణ ప్రభుత్వ అడ్వైజరీ బోర్డు సభ్యులు దరువు ఎల్లన్న అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు బొమ్మకంటి రాజేందర్ ల ఆధ్వర్యంలో అందజేశారు.ఆదివారం ఆయనకు అవార్డును అందజేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలలో ప్రతిభావంతులను ప్రోత్సహించేందుకు అకాడమీ ప్రతి సంవత్సరం ఈ అవార్డులను ప్రదానం చేస్తోంది.హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో జన్మించిన మార్త బిక్షపతి 1978 నుంచి ఆర్ఎస్ఎస్, జనసంఘ్ కార్యకలాపాల్లో పాల్గొంటూ సామాజిక సేవలో చురుకుగా కొనసాగుతున్నారు. 1980 నుంచి భారతీయ జనతా పార్టీ క్రియాశీలక కార్యకర్తగా సేవలందిస్తున్నారు. 1995లో పరకాల మేజర్ గ్రామపంచాయతీ రెండో వార్డు సభ్యుడిగా ఎన్నికై ప్రజా సేవలో తన పాత్రను చాటుకున్నారు. పరకాల పట్టణ పద్మశాలి సంఘం మార్కండేయ హార్దిక సహకార సమితి కార్యదర్శిగా, పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షునిగా పలు సంవత్సరాలు సేవలందించారు. ప్రస్తుతం పట్టణ పద్మశాలి సేవా సంఘం గౌరవ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ట్రస్ట్ బోర్డు భవన నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషించారు. అలాగే శ్రీనివాస చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షుడిగా చేనేత కార్మికులకు సేవలు అందిస్తున్నారు. 2020 నుంచి 2025 వరకు భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడిగా పనిచేశారు. కరోనా సమయంలో ప్రతిరోజూ సుమారు వందమందికి ఆహారం అందిస్తూ సేవలందించారు. కుటుంబ వివాదాల పరిష్కారం, ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా ముందుండి పనిచేస్తున్నారు. తన సేవలను గుర్తించి సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మార్త బిక్షపతి బహుజన సాహిత్య అకాడమీ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల పద్మశాలి సంఘం నాయకులు, బీజేపీ నాయకులు మరియు ప్రముఖులు ఆయనకు అభినందనలు తెలిపారు

# తెలుగు జాతిరత్నం అమరజీవి

## ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** తెలుగువారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన త్యాగ ధనుడు పొట్టి శ్రీరాములు చిరస్మరణీయు లని, ఆయన కీర్తి అజరామరమని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఎలాంటి గుర్తింపు, అభివృద్ధి లేకుండా వెనకబడి ఉన్న తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహారదీక్ష చేసి, తెలుగుజాతిని ఉద్ధరించిన మహనీయుడు శ్రీరాములు అని కీర్తించారు. ఆయన చేసిన అసాధారణ త్యాగం తెలుగు ప్రజల గుండెల్లో తరతరాలు నిలిచి ఉంటుందన్నారు. తెలుగు భాషకు, తెలుగువారి భావజాలానికి జాతీయస్థాయి లో గుర్తింపు రావాలని, తెలుగుజాతి అభ్యుదయానికి ప్రత్యేక రాష్ట్రం సాధించాలని ఆయన చేసిన ఉద్యమం స్ఫూర్తిదాయకమని అన్నారు. వ్యక్తిగత స్వార్థం లేకుండా ప్రజల కోసం,తెలుగు జాతి కోసం ఆయన చేసిన ఉద్యమం తెలుగువారి కీర్తిని దేశానికి చాటి చెప్పిందన్నారు. మన భాష,మన సంస్కృతి, స్వాభిమానాన్ని రక్షించుకుం టూ ఆయన ఆశయాలను సాధించాలనే సంకల్పంతో మనం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అత్యున్నత రాజకీయ లక్ష్యంతో, త్యాగానికి ప్రతీకగా నిలిచిన పొట్టి శ్రీరాములు చూపిన మార్గాన్ని నేటి తరం అనుసరించాలని అన్నారు. నిస్వార్థంగా ప్రజాసేవ ఎలా చేయాలో ఆచరించి చూపిన ధన్యజీవి పొట్టి శ్రీరాములు అడుగుజాడల్లో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో స్పెషలాఫీసర్ బి మల్లికార్జున్ వర్తనపల్లి కాశి, పాలూరి వెంకటేశ్వరరావు, పుల్లా బాబి, మద్దాల మణికుమార్, గట్టిం నాని, నల్లగంచి రాంబాబు, అడ్డగర్ల సురేష్, సూర్పనేని శ్రీను, పరిమి సురేష్, కూటమి నాయకులు పాల్గొన్నారు

# రైతుభరోసా కు బ్యాంక్ ఖాతా మార్పుచేర్పులకు అవకాశం:ఏఓ



**విజేత,రాయికోడ్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగికి రైతు భరోసా పథకం కింద రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయనున్న నేపథ్యంలో రైతులు బ్యాంక్ ఖాతా మార్పుచేర్పులు ఉంటే వెంటనే మండలంలోని ఆయా క్లస్టర్ ల వ్యవసాయ విస్తీర్ణ అధికారులు(ఏఈఓ లను) కలిసి త్వరగా రైతు ఆధార్ కార్డ్,పట్టా పాస్ బుక్,బ్యాంక్ ఖాతా జిరాక్స్ లను ఇచ్చి మార్పులు చేసుకోవాలని,ఏమైనా సందేహాలు ఉంటే ఏఈఓ లను సంప్రదించాలని సోమవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల వ్యవసాయ అధికారిని సారిక తెలిపారు.

# రైతుబంధు ఎకరానికి 15వేలు తక్షణమే చెల్లించాలి

## బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ




**విజేత చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో సోమవారం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలి 420 హామీలు ఆరు గ్యారంటీలను నేరవేర్చాలని భారతీయ జనతపార్టీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతి పత్రం ఇచ్చారు ఈ కార్యక్రమశీ లో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో నెరవేర్చలేదు కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇవ్వాలి మహాలక్ష్మి పథకం కింద మహిళలకి నెలకి 2500 చొప్పున రెండు సంవత్సరాల గాను 60 వేల రూపాయలు చెల్లించాలి నిరుద్యోగ భృతి నెలకు 4వేల రూపాయలు చొప్పున రెండు సంవత్సరాల 96 వేల రూపాయలు చెల్లించాలి రైతు భరోసా సంవత్సరానికి 15 వేల రూపాయలు తక్షణమే చెల్లించాలి,కౌలు రైతులకు కూడా రైతుభరోసా చెల్లించాలి,విద్యార్థులకు పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ను తక్షణమే చెల్లించాలి, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే ప్రకటించాలి ఆసరా పెన్షన్ 2000 నుంచి 4000 రూపాయలకు తక్షణమే పెంచాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గుంట రవి సింగిరెడ్డి భూమిరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఉప సర్పంచ్ సాయి కృష్ణ, తోట కోటేష్ విలాసాగరం అంజయ్య, ఎడ్ల సురేష్ జక్కుల అంజయ్య, జొంగోని తిరుపతి గౌడ్, కుక్కల అంజయ్య, దామెర మధుసూదన్ రెడ్డి, గుండె వెంకటేష్ మొగిలి శంకర్, ఐద మారుతి బద్దెనపల్లి లచ్చయ్య, ముని, మేకల రాములు సింగసాని నరేష్ లచ్చయ్య, తిరుపతి, గుంట ఐలయ్య, నెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు

# వై.ఎస్.ఆర్.సి.పి.ఇన్‌ఛార్జ్ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**విజేత, భీమవరం ;** భీమవరం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ 16వ ఆవిర్భావ దినోత్స వం కార్యక్రమాన్ని క్యాంప్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైయస్ రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్ర మంలో పార్లమెంటు స్టేట్ సెక్రటరీ, ఎంపిపి పేరిచర్ల నరసింహరాజు , ఎ.ఎస్.ఎన్.రాజు మరియు పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు , భీమవరం మండల అధ్యక్షులు జల్ల కొండయ్య, మరియు భీమవరం నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయ కులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైద్యుల పనితీరు మారాల్సిందే .. లేకుంటే చర్యలు తప్పవ్

## ప్రభుత్వాసుపత్రిపై విమర్శలు ఎక్కువగా వస్తున్నాయ్...

## లోపాలను సరిదిద్దుకోవాలి .. ఆస్పత్రులను తనిఖీ చేయాలని

## ఎమ్మెల్యే అంజిబాబు డీఎంహెచ్ వో కు ఆదేశాలు




**విజేత,భీమవరం ;** భీమవరం ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ల పనితీరు మారాల్సిందేనని లేకుంటే చర్యలు తప్పవని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) హెచ్చరించారు. సోమవారం ప్రభుత్వాస్పత్రిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిపై విమర్శలు ఎక్కువగా వస్తున్నాయని, ఎక్కువగా కేసులను, టెస్టులను బయటకు రిఫర్ చేస్తున్నారని, వైద్య సేవలు సక్రమంగా అందించాలన్నారు. లోపాలు ఇలాగే కొనసాగితే ఈసారి చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది సమన్వయంతో సేవాభావంతో పని చేయాలని, పేదలకు ప్రేమతో దయతో వైద్య సేవలు అందించాలన్నారు. లోపాలు ఇలాగే కొనసాగితే ఈసారి జరిగే ఆకస్మిక తనిఖీలలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి నెల తనిఖీలు చేపట్టాలని డీఎంహెచ్ వో కు సూచించారు. కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

# పేకాట రాయుళ్లు అరెస్ట్



**విజేత,ములుగు :** ములుగు జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెట్ సమీపంలో ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో జూదం ఆడుతున్నారు అనే సమాచారం తో ములుగు ఎస్సై ఉపేందర్ రావు మరియు 2వ ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దాడి చేయగా 5 గురుని పట్టుకొనగ వారి వద్ద నుండి రూ.5300 నగదు,4 మొబైల్ ఫోన్లు స్వాధీనం, పట్టుబడిన వారందరి పై కేసు నమోదు చేసి కోర్టు ముందు హాజరు పరచడం జరిగింది.జూదం అనే వ్యసనానికి గురై యువత అప్పుల పాలై ఆత్మహత్యలు, మరియు కుటుంబంలో కలహాలకు కారణం అవుతుంది కాబట్టి , జూదం, గంజాయి వంటి ప్రభుత్వ నిషేధిత వ్యసనాలకు అలవాటు అయిన వారందరినీ చట్ట ప్రకారం కఠినంగా శిక్షించడం జరుగుతుంది అని ములుగు ఎస్ హెచ్ ఓ యు ఉపేందర్ రావు హెచ్చరించడం జరిగింది.అదేవిధంగ జూదం ఆడటం, గంజాయి త్రాగే వారి సమాచారం అందించిన వారికి తగిన పారితోషికం తో పాటు వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారు.

# 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు పూర్తిచేస్తా

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి చొరవ మరువలేనిది

## వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారం తో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

## సర్పన్ పల్లి గ్రామ సర్పంచ్ సైజాది బేగం ఆయుబ్ ఖాన్



**విజేత,వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ మండల పరిధిలోని సర్పన్ పల్లి గ్రామంలో ఐదు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులను చేస్తున్నామని గ్రామ సర్పంచ్ సైజాది బేగం ఆయుబ్ ఖాన్ తెలిపారు. సోమవారం సర్పన్ పల్లి గ్రామ సర్పంచ్ సైజాది బేగం ఆయుబ్ ఖాన్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రభుత్వ సహకారంతో గ్రామంలో అండర్ డ్రైనేజీ పనులు పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గ్రామం మొత్తం సీసీ రోడ్డు వేయిస్తామని అన్నారు. ప్రభుత్వ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిల్లపాటి రాజశేఖర్ రెడ్డి చొరవ మరువలేనిదని కొనియాడారు. వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స

## మహిళ భుజం నుండి 750 గ్రాముల ట్యూమర్ తొలగింపు

## ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ



**విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరోసారి తమ నైపుణ్యాన్ని చాటుకున్నారు. ఆర్థిక స్థోమత లేక ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించలేని నిరుపేద రోగులకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందిస్తూ ఆదర్శంగా నిలిచారు. గజ్వేల్ పట్టణానికి చెందిన జ్యోతి (32) భర్త హనుమంతు అనే మహిళ గత కొంతకాలంగా కుడి భుజంపై పెద్ద కణితి (ట్యూమర్) సమస్యతో బాధపడుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన ఆమె, ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకునే స్తోమత లేక గజ్వేల్ జిల్లా ఆసుపత్రిని ఆశ్రయించారు. రోగి పరిస్థితిని గమనించిన వైద్యులు వెంటనే అవసరమైన పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఒక బృందంగా ఏర్పడిన వైద్యులు సుమారు 750 గ్రాముల బరువున్న భారీ ట్యూమర్‌ను (నియోప్లాజమ్) విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం బాధితురాలు కోలుకుంటున్నారని, ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ, “పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడమే మా లక్ష్యం. శరీరంలోని కణాలు అసాధారణంగా పెరగడం వల్ల డీఎన్ఏ మార్పులు, రేడియేషన్ లేదా జన్యుపరమైన కారణాలతో ఇటువంటి ట్యూమర్లు ఏర్పడతాయి. శరీరంలో ఎక్కడైనా అసాధారణ గడ్డలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి బయాప్సీ వంటి పరీక్షలు చేయించుకోవాలి” అని సూచించారు. ఈ క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన జనరల్ సర్జన్ డా. ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డా. మహిపాల్, డా. ఇశ్రత్, ఓటీ టెక్నీషియన్లు సునీల్, రాజ్‌కుమార్, స్టాఫ్ నర్సులు రాజు, పవని, ఆస్మాను సూపరింటెండెంట్ ప్రత్యేకంగా అభినందించారు. తమకు మెరుగైన వైద్యం అందించిన వైద్య బృందానికి రోగి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# అర్హులైన పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి

## గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం.



**విజేత, ఇబ్రహీంపట్నం :-** దండుమైలారం గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టి.యాదగిరి, ఎం.జంగయ్య, కె.మల్లేష్ లు మాట్లాడుతూ... అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి అని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో దాదాపు 250 కుటుంబాలకు ఇంటి స్థలాలు లేవని, చాలీచాలని ఇరుకు గదుల్లో సంసారాలు నెట్టుకొస్తున్నారని ఆవేదన చెందారు. ఒక ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురం చేస్తున్నారని గ్రామంలోని సర్వే నెంబర్ 101, 102, 103, 109 లలో దాదాపు 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని దానిలో ఇంటి స్థలం లేని పేదలందరికీ వంద గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. భూముల రేట్లు ఆకాశాన్ని అంటడంతో ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత పేదలకు లేదన్నారు. కొంతమందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన స్థలం లేకపోవడంతో ఇల్లు కట్టుకోలేదన్నారు. గత ఎన్నికలలో ప్రభుత్వం ఇంటి స్థలం లేనివారికి ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసింది. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సీహెచ్ నర్సింహా, శాఖ కార్యదర్శి తింక యాదగిరి, సీపీఎం నాయకులు మంకు జంగయ్య, కాస మల్లేష్, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు బలం .. ధైర్యం .. జనసేన...

మానవతా దృక్పథం కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్...

జన సైనికులు, వీర మహిళలు పార్టీకి అండగా నిలవాలి...

రాయలంలో జనసేన పార్టీ జెండాను ఎగరవేసిన ఎమ్మెల్యే అంజిబాబు.

మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు..




**విజేత భీమవరం :** కార్యకర్తల్లో ధైర్యాన్ని నింపి, కార్యకర్తల కోసం బలంగా నిలబడే నాయకుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం రాయలంలో పట్టణ కార్యదర్శి పత్తి హరివర్ధన్ ఆధ్వర్యంలో శనివారం జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎమ్మెల్యే అంజిబాబు ఎగురవేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. నైతిక విలువలు, గొప్ప మానవతా దృక్పథం కలిగిన నాయకుడు పవన్ కళ్యాణ్ తో కలిసి పని చేయడం అదృష్టమన్నారు. నాయకులు, జన సైనికులు, వీర మహిళలు పార్టీకి అండగా నిలవాలన్నారు. అన్ని దానాలకెల్ల రక్తదానం ఎంతో గొప్పదని, ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేస్తే ఒకరి ప్రాణాలను కాపాడివారు అవుతామన్నారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలను, రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు, వీర మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేమం కోసం కృషి చేద్దాం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** పదవుల కోసం,అధికారం కోసం కాకుండా ప్రజాక్షేమమే లక్ష్యంగా జనసైనికులు కృషి చేయాలని శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే కార్యాల యంలో సోమవారం, పట్టెంపా



లెంకి చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు జనసేనలో చేరారు.ఎమ్మెల్యే వారిని పార్టీలోకి ఆహ్వానించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను వంద శాతం నెరవేర్చే విధంగా తాను కృషి చేస్తున్నానన్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి గా పవన్ కళ్యాణ్ ఉండటంతో గ్రామాల అభివృద్ధికి అవకాశం ఏర్పడిందని చెప్పారు. నియోజకవర్గం లో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి గ్రామాభివృద్ధికి అందరూ కలిసి రావాలన్నారు. తాను రాజకీ య వేధింపులకు దూరంగా ఉంటానని,ఏ పార్టీ వారైనా ప్రజలందరికీ న్యాయం చేయడమే తన విధానమ న్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని, తర్వాత అభివృద్ధి, సంక్షేమాలే ముఖ్యమని అన్నారు. 2019లో ఓటమి చెందిన ప్పటికీ పట్టెంపాలెం గ్రామస్తులు తన పట్ల ఎంతో ఆదరాభి మానాలు చూపించారని, వారి రుణం తీర్చుకుంటానన్నారు. పట్టెంపాలెం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలియజేశా రు. ఆరుగొల్లు వెంకన్న, కడలి వెంకటేశ్వర రావు, చేపల గంగరాజు, చేపల సతీష్, చాపల శ్రీను, గడ్డం నాగార్జున, కాసగాని సూరి చంద్రం, జయరాజు, తానేటి సుబ్బారావు, చేపల వనవయ్య, చేపల పెద్దిరాజు, బొమ్మ మార్నియ్యా, బొమ్మ చిట్టయ్య, మద్దాల వెంకట్రావు, కడియం ప్రసాద్, నిడదవోలు వెంకటేష్ జనసేన లో చేరారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండలం జనసేన పార్టీ అధ్యక్షులు అడపా ప్రసాద్, సర్పంచ్ బొనిగే పోతన్న, రాయుడు శ్రీను, వాసు పాల్గొన్నారు.


# దార్శనికుడు వాసిరెడ్డి



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** పూర్వపు ఆంధ్రాబ్యాంక్ అధికారుల ఉద్యోగుల సంఘం సిటిజన్ కార్పొరేటర్ సొసైటీ వ్యవస్థాపకుడు వాసిరెడ్డి హనుమంతరావు గొప్ప దార్శనీకుడని సొసైటీ మేనేజర్ వినోద్ వర్మ పేర్కొన్నారు. స్థానిక బ్రాంచ్ కార్యాలయంలో స్వర్గీయ హనుమంతరావు 14వ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. భీమ విశ్రాంతి ఉద్యోగుల జాతీయ నాయకుడు గరికపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ సొసైటీ సేవలను హనుమంతరావు నాయకత్వ పటిమను ప్రస్తుతించారు. సమావేశంలో దేవి, అయ్యప్ప శ్రీనివాసు ఖాతాదారులు పాల్గొన్నారు..

# పదవ తరగతి పరీక్షలకు ఇద్దరు మినహా శత శాతం హాజరు

ఎంఈఓ వర్మ



**విజేత మెంటాడ:** మండలంలో 429 మంది పదవ తరగతి విద్యార్థులు ఉండగా కుంటినవలస నుండి 20 మంది పదవ తరగతి విద్యార్థులు దత్తరాజేరి మండలం మరడాం పాఠశాలలో ఉన్న పరీక్ష కేంద్రానికి వెళ్లడం జరిగిందని,ఇద్దరు విద్యార్థులు మినహా శతశాతం హాజరయ్యారని ఎంఈఓ వర్మ తెలిపారు. మండలంలో మెంటాడ జిల్లా పరిషత్ పాఠశాలలో ఉన్న పరీక్ష కేంద్రానికి 144 మంది విద్యార్థులకు పూర్తిగా హాజరయ్యారని, పెద్ద మేడపల్లి మోడల్ స్కూల్లోపరీక్ష కేంద్రానికి 147 మంది పదవ తరగతి విద్యార్థులు పూర్తిగా హాజరయ్యారని, చల్లపేట పాఠశాలలోఉన్న పరీక్ష కేంద్రానికి 118 మంది విద్యార్థులకు 116 మంది హాజరయ్యారని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఉల్లాసంగా పరీక్షలలో పాల్గొన్నారని ఎటువంటి మాస్కాపింగ్ కు ఎవరు పాల్పడలేదని ఎంఈఓ వర్మ తెలిపారు . అలాగే ఇంటి దగ్గర తల్లిదండ్రులు విద్యార్థులకు ఎటువంటి వత్తులు పెట్టకూడదని ప్రశాంతమైన వాతావరణంలో పరీక్ష కేంద్రాలకు పంపాలని ఆయన సూచించారు.

# జనసేన ఆవిర్భావ దినోత్సవం .. జన సైనికులకు ఒక పండుగ...

ప్రజలకు అండగా .. వారి భవిష్యత్తు కోసం జనసేన పార్టీ...

పేదల సంక్షేమ కోసం ఆవిర్భవించిన పార్టీ జనసేన పార్టీ...

ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పవన్ కల్యాణ్ నిరంతరం కృషి...

భీమవరంలో జరిగిన జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభలో ఎమ్మెల్యే అంజిబాబు





**అక్షరవిజేత భీమవరం :** ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తు కోసం నిరంతరం పని చేస్తున్న పార్టీ జనసేన పార్టీ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు భీమవరం ఆనంద ఫంక్షన్ హాల్లో శనివారం జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నిరంతరం కృషి చేస్తున్నారని, పేదల సంక్షేమ కోసం ఆవిర్భవించిన పార్టీ జనసేన పార్టీ అని అన్నారు. ప్రారంభంలో ఎదురుదెబ్బలు తగిలిన ఓటమిని జయించి 2024 ఎన్నికల్లో 100 శాతం స్ట్రైక్ రేట్ తో చారిత్రకమైన విజయాన్ని అందుకున్నామన్నారు. జనసేన పార్టీ ఆవిర్భవించి నేటికీ 13 ఏళ్ళు పూర్తి అయ్యాయని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు జనసేన పార్టీ అండగా ఉంటుందని, పవన్ కళ్యాణ్ నీతి నిజాయితీ గల నాయకుడని ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు సేవ చేయాలని ఉద్దేశంతో జనసేన పార్టీని స్థాపించారన్నారు. సినీ రంగంలో ఎంతో ఉన్న స్థితిలో ఉన్న పవన్ కళ్యాణ్ ఆదాయాన్ని వదులుకొని పేద ప్రజలకు సామాన్యులకు సేవలు అందించాలని ఉద్దేశంతో 2014 సంవత్సరంలో జనసేన పార్టీని స్థాపించారని, 2024 ఎన్నికల్లో బలమైన శక్తిగా ఎదిగి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటానికి పవన్ కళ్యాణ్ చేసిన కృషి ఎంతో ఉందని ఎమ్మెల్యే అంజిబాబు అన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలపరిచి ముందుకు తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో జన సైనికులు కీలక పాత్ర పోషించాలని, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా జన సైనికులు, వీర మహిళలు ఒక పండుగగా జరుపుకుంటున్నారని అన్నారు. జనసేన పార్టీ కోసం కష్టపడిన ప్రతి సైనికునికి తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందన్నారు.రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ వేగేశ్న కనకరాజు సూరి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, ఏపిఐఐసి డైరెక్టర్ చెనమల్ల చంద్రశేఖర్, జెడ్పిటిసి గుండా జయప్రకాష్, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ యరకరాజు హరిహరరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ బండి రమేష్ మాట్లాడుతూ సామాన్యుడికి అండ జనసేన పార్టీ అని, రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం దిశగా జనసేన పార్టీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్థాపించారని అన్నారు, పార్టీ స్థాపించిన నాటి నుంచి ప్రజల పక్షాన అనేక పోరాటాలు చేశారన్నారు. అనంతరం కేక్ ను కట్ చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి, సర్పంచ్లు, ఎంపిటిసిలు, పార్టీ పట్టణ కార్యదర్శులు, మండల అధ్యక్ష, కార్యదర్శులు, ఎఎంసి డైరెక్టర్లు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, డైరెక్టర్లు, ఆయా దేవాలయాల చైర్మన్లు, పాలకవర్గ సభ్యులు, ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షులు యిర్రింకి సూర్యారావు, వబిలిశెట్టి రామకృష్ణ, పత్తి హరివర్ధన్, మోకా శ్రీను, కత్తుల నీలేంద్ర, బాలాజీ, సుంకర రవి, జనసేన పార్టీ ముఖ్య నేతలు, జన సైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

# అమరజీవి ఆశయాలు చిరస్మరణీయం

పొత్తూరి రామరాజు

**విజేత,(నరసాపురం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసం తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయుడు పొట్టి శ్రీరాములు అని, ఆయన చూపిన బాట నేటి తరానికి నిత్య స్ఫూర్తిదాయకమని నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు కొనియాడారు. పట్టణంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని, అమరజీవి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక రాష్ట్ర సాధన ధ్యేయంగా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణాలర్పించిన మహా పురుషుడు పొట్టి శ్రీరాములు అని శ్లాఘించారు. భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఆయనే మూలకారణమని గుర్తు చేశారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస సిద్ధాంతాలను తూచా తప్పకుండా పాటించడమే కాకుండా, హరిజనోద్ధరణ సామాజిక న్యాయం కోసం ఆయన నిరంతరం శ్రమించా రని పేర్కొన్నారు.



దళితుల అభ్యున్నతికి, వారి హక్కుల పరిరక్షణకు, మతపరమైన ప్రదేశాల్లో అందరికీ ప్రవేశం కల్పించేందుకు ఆయన చేసిన పోరాటాలు చరిత్రలో నిలిచిపోతాయని, అందుకే ఆయనను మనమంతా 'అమరజీవి'గా గౌరవించుకుంటున్నామని రామరాజు వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్, రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొలచిన పద్మ, జిల్లా టిడిపి నాయకులు భూపతి నరేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్లు అధికార అనంత రామారావు, పొన్నాల నాగబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నాగిడి రాంబాబు, నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు దొంగ పద్మారావు, పట్టణ ఐటీడీపీ అధ్యక్షులు మావూరి ఆనంద్ కుమార్ , పార్టీ నాయకులు సంకు భాస్కర్ నాయుడు, పట్నాల జగన్, ఉద్దగిరి అచ్యుతరామయ్య, లక్ష్మీనారాయణ, మల్లాడి మూర్తి, బసవని నాగమణి, అలివేలు మంగతాయారు, గుడాల సునీత, బొడ్డు సాంబమూర్తి, భోగి రెడ్డి ముత్యం, గునిశెట్టి రామకృష్ణ సహా పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని అమరజీవికి అంజలి ఘటించారు.

# నీటి వినియోగ విధానాలు పాటించాలి



జిల్లా వ్యవసాయ శాఖ అధికారి

కె. రాబర్ట్ పాల్

రైతన్న మీకోసం పై అవగాహన కార్యక్రమాలు.





**విజేత దేవరపల్లి ;** గ్రామస్థాయిలో అధికారుల బృందాలు రైతుల గృహాలను సందర్శించి వారి వ్యవసాయ స్థితిగతులు, సమస్యలు మరియు సూచనలు నమోదు చేయనున్నట్లు వివరించారు. ప్రతి ఆర్ఎస్కే పరిధిలో గృహాల సంఖ్యను బట్టి కార్యక్రమం నిర్వహించి, సేకరించినసమాచారాన్ని అనంతరం విశ్లేషిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్ తెలిపారు.ప్రపంచ పరిస్థితుల ప్రభావం, ముఖ్యంగా ఎల్నినో ప్రభావం మరియు మధ్యప్రాచ్య ఘర్షణలు కారణంగా వ్యవసాయంపై వచ్చే సవాళ్ల గురించి రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంధన ధరలు, ఎరువుల లభ్యత, రవాణా ఖర్చులు మరియు పంటల ఎగుమతులపై ప్రభావం ఉండే అవకాశాన్ని కూడా వివరించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రైతులు పిఎండిఎస్ పద్ధతి, పంటల యాజమాన్యం మరియు నీటి వినియోగ విధానాలను పాటించాలని సూచించారు. రైతులు ఫార్మర్ యాప్. ఈ పంట. ఈ కేవైసీ. ఫార్మర్ ఐడి అవసరమైన నమోదులు చేయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్ దేవరపల్లి మండలం ఎర్నగూడెం మరియు త్యాజంపూడి. గ్రామాలను సందర్శించి గ్రామస్థాయిలో జరుగుతున్న రైతన్న--మీకోసం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.మండల వ్యవసాయ అధికారి కమల్ రాజ్ పాల్గొన్నారు ఎర్నగూడెం గ్రామంలో గ్రామ సర్పంచ్ బొంత భరత్ బాబు, సొసైటీ అధ్యక్షులు పెనుమత్స రాజు. బొల్లిన భాస్కర్. గద్దె శ్రీనివాస్ రావు త్యాజంపూడి సొసైటీ అధ్యక్షుడు కోడూరి వెంకటరత్నం చిటికెన రామకృష్ణ. దావాల శ్రీనివాస్. అక్కిన భూపతిరావు. ఆదిరెడ్డి రాంబాబు. కొమ్మిరెడ్డి శ్రీనివాస్ ప్రకృతి వ్యవసాయ విభాగం సిబ్బంది, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, మరియు సచివాల

# ఇళ్ల స్థలాలకై ఖమ్మం జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

యూనియన్ల కతీతంగా హాజరై మద్దతు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు

ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్

ఖమ్మం ప్రెస్ క్లబ్లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభం







**విజేత ఖమ్మం ప్రతినిధి :** జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఖమ్మం జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై ఖమ్మం ప్రెస్ క్లబ్లో సోమవారం రిలే నిరాహార దీక్షలు ఉదయం 10 గంటలకు ప్రారంభించి సాయంత్రం 5గంటకు ముగించారు. తిరిగి మంగళవారం ఉదయం 10 గంటలకు రిలే నిరాహారదీక్ష ప్రారంభం అవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు కొరకొప్పుల రాంబాబు, టిఎస్ చక్రవర్తి లు మాట్లాడుతూ. ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించబడిన 23.02 ఎకరాల భూమిని సొసైటీలో సభ్యత్వం కలిగిన 320 మంది జర్నలిస్టులకు 200 గజాల చొప్పున వెంటనే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం చేపట్టిన రిలే నిరాహార దీక్షకు పలువురు సీనియర్ జర్నలిస్టులు ప్రజా సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజా సంక్షేమానికి పాటుపడే జర్నలిస్టులకు వెంటనే ఇళ్ల స్థలాలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. జర్నలిస్టుల చేత లబ్ధి చేకూరే అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగ, ఉపాధ్యాయ, విద్యార్థి, కార్మిక, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి జర్నలిస్టులకు మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. ఇళ్ల స్థలాల కోసం భూధాన్ భూమి, వెలుగుమట్ల పేద ప్రజలు సాధించిన పోరాటంను జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకొని పోరాటం చేయాలని కోరారు. సంఘీభావం తెలిపిన వారిలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పాలకుర్తి కృష్ణ, పూలే అంబేద్కర్ యువజన సంఘం నాయకులు దామాల సత్యనారాయణ, ఉద్యమ కారుల ఆకాంక్ష వేదిక బట్టు రాజేందర్ నాయక్, డెస్క్ జర్నలిస్ట్ నాయకులు కేతిరెడ్డి అచ్చిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కట్టెకోల చిన్న నర్సయ్య, పసుపులేటి సత్యనారాయణ, అమరవరపు కోటేశ్వరరావు, ఉపేందర్, భద్రయ్య, ఉత్కంఠం శ్రీనివాస్, బండి కుమార్, సామ్రాట్ గుప్త, పులి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, కూరపాటి నరేష్, కిరా9 రమేష్, డాక్టర్ లింగయ్య, డాక్టర్ చిన్ని, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు, నవాజీవన ప్రియా, బిక్షం, పాస్ట్ న్యూస్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలోఈత సరదాకు చెరువులు కుంటలలోకి వెళ్లి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిల్చవద్దు

పిల్లలను ఒంటరిగా ఈతకు వెళ్ళనివ్వద్దు"

జయశంకర్ భూపాలపల్లి

జిల్లాఎస్పీ

సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ ఐపీఎస్




**విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** వేసవిలో స్నేహితులతో కలసి ఈతకు వెళ్లాలనే సరదాతో చెరువులు,కుంటలలో,బావుల్లోకి వెళ్తూఉంటారు.ఒంటిపూట బదులు పిల్లలకు ప్రారంభమైన నేపథ్యంలో మరికొందరికి వేసవి సెలవులు ఇవ్వబడ్డాయి. ఈతకు వెళ్లే పిల్లల విషయంలో తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు

**అప్రమత్తంగాఉండాలని జయ**

శంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ గౌడ్ సూచించారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఈత సరదాతో ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు. పిల్లలకు నీటిలోతు తెలియకపోవడం వల్ల జారీ నీటిలో పడిపోయే ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. కంటికి రెప్పలా కాపాడాల్సిన పిల్లల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.ఒకవేళ పిల్లలకు ఈత నేర్పించాలంటే తల్లిదండ్రులు లేదా పెద్దల పర్యవేక్షణలో నేర్పించాలని సూచించారు.ఏదైనా ప్రమాదం జరగక ముందే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యమని పేర్కొన్నారు.పిల్లల సరదా తల్లిదండ్రులకు జీవితాంతం మిగిలే విషాదంగా మారకూడదని అన్నారు.గ్రామాలలోని చెరువులు,కుంటలు, బావుల వద్ద భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు గ్రామస్తులు అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు. జిల్లాలో విరివిగా చెరువులు,కుంటలు,బావులు, ఉన్నాయని వాటి వద్ద ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి ప్రమాదాలను అరికట్టాలని ఆయన అన్నారు.వీలైనంతవరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకొని చదువు లేదా పలు రకాల పనుల పై అవగాహన కల్పిస్తూ ఇతర మంచి విషయాలు నేర్పించాలని ఆయన సూచించారు.

# రైతులు ఉద్యాన పంటలు సాగు ద్వారా దీర్ఘకాలిక లాభాలతో పాటు మంచి ఆర్థిక ఆదాయం పొందే అవకాశం ఉంది

జిల్లాఉద్యాన శాఖ అధికారి

సునీల్ కుమార్





**విజేత జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రైతులు ఉద్యాన పంటల సాగు ద్వారా దీర్ఘకాలిక లాభాలతో పాటు మంచి ఆర్థిక ఆదాయం పొందే అవకాశం ఉందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి ఏ. సునీల్ కుమార్ తెలిపారు.సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో చిట్యాల మండలం,గుంటూరుపల్లి గ్రామంలో రైతులకు ఉద్యాన పంటల సాగుపై అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యాన పంటలు సాగు చేయడం ద్వారా తక్కువ భూమిలోనే ఎక్కువ ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు.మార్కెట్‌లో మంచి ధర లభించడంతో పాటు నీటి వినియోగం తక్కువగా ఉండటం వలన రైతుల ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు.పండ్ల తోటలు మరియు కూరగాయల పంటలు రైతులకు నిరంతర ఆదాయాన్ని అందిస్తాయని చెప్పారు.ఉద్యాన పంటల సాగులో చేపట్టాల్సిన వివిధ యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు.ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాల గురించి కూడా రైతులకు క్లుప్తంగా వివరించారు. ముఖ్యంగా సమగ్ర ఉద్యాన పంటల అభివృద్ధి పథకం, ఆయిల్ పామ్ పథకం, ఉద్యాన మిషన్ వంటి పథకాలను రైతులు సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలనిసూచించారు.మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి యూరియా యాప్ వినియోగంపైరైతులకు

**విపులంగా వివరించారు.**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డ్రిప్ కంపెనీ ప్రతినిధులు కుమార్ మరియు పరీక్షిత్ డ్రిప్ సాగు విధానం,దాని వినియోగం మరియుతీసుకోవాల్సిన జాగ్రత్తలగురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన విస్తరణ అధికారి రామాచారి,ఆయిల్ పామ్ ప్రతినిధులు సాయి, ప్రీతం, గవాస్కర్, పరిపూర్ కంపెనీ ప్రతినిధి పూర్ణచందర్,కుమార్ డ్రిప్ కంపెనీ ప్రతినిధి సమ్మయ్య, రైతులు కొంక హనుమంతరావు, పువ్వాటి సత్యనారాయణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ప్రశాంతంగా ప్రారంభమైన పది పరీక్షలు



ఎంఈఓ లు కే భరత రాజ్. కె ఆర్ ఎస్ వి వి అప్పారావు




**విజేత దేవరపల్లి :** దేవరపల్లి మండలంలోని పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఈ రోజున తెలుగు పబ్లిక్ పరీక్షకు ఏఎస్ఎన్ ఆర్ హై స్కూల్ దేవరపల్లి సెంటరు నందు 189 మంది విద్యార్థులకు గాను 185 మంది హాజరై 4 గురు హాజరు కాలేదు చైతన్య హై స్కూల్ సెంటర్ నందు 210 మంది కి 201 మంది విద్యార్థులు హాజరయ్యారు 9 మంది హాజరు కాలేదు భాష్యం ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ సెంటరు నందు 218 విద్యార్థులకు గాను 211 మంది హాజరై 7గురు ఆప్షన్ అయినారు.ఎర్నగూడెం హై స్కూల్ సెంటర్ నందు 220 మంది విద్యార్థులకు 219 హాజరై 1 రు ఆబ్సెంట్ అయినారు. చిన్నాయగూడెం హై స్కూల్ సెంటర్ నందు 209 మంది విద్యార్థులకు గాను 205 మంది హాజరై 4 గురు ఆబ్సెంట్ అయినారు. మొత్తం మీద దేవరపల్లి మండలంలోని ఐదు సెంటర్లలో 1046 మంది విద్యార్థులు హాజరు కావలసి ఉండగా 1021 మంది హాజరై 25 మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయినారు. ఆబ్సెంట్ అయిన విద్యార్థుల వివరములను విద్యార్థుల పాఠశాల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయడమైనది దేవరపల్లి మండలంలో మన స్థానిక తహసిల్దార్ ఎన్.శ్రీనివాస్ దేవరపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ నాయక్ యర్నగూడెం మరియు చిన్నాయగూడెం సెంటర్లను సందర్శించినారు మండల అభివృద్ధి అధికారి. నాగార్జున రావు దేవరపల్లి భాష్యము ,చైతన్య పరీక్ష సెంటర్లను పర్యవేక్షించి చీఫ్ సూపరెంట్ లకు పరీక్షల నిర్వహణకు సూచనలు సలహాలు ఇచ్చి ,సంబంధిత బందోబస్తు పోలీసు వారికి విద్యార్థికి ఎటువంటి ఇబ్బంది (డిస్టబెన్స్) లేకుండా పరీక్షలు నిర్వహించుకోవడానికి, వ్రాయడానికి తగిన బందోబస్తు చేయవలసిందిగా తెలియజేసినారు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాఠశాల సెంటర్ల వద్ద వైద్య సహాయానికి ఫస్ట్ ఎయిడ్ సెంటర్లను ఏర్పాటు చేసినారు. మొత్తం పరీక్షలు ప్రశాం

# పేదలకు అండగా కుటమి ప్రభుత్వం....



**విజేత,భీమవరం:** పేద మధ్య తరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారం కాకుండా అండగా కుటమీ ప్రభుత్వం నిలుస్తుందని టిడిపి రాష్ట్ర పోలీట్ బ్యూరో సభ్యురాలు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి తెలిపారు. భీమవరం నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తుదారులు 36 మందికి 28 లక్షల రూపాయల చెక్కులను టిడిపి నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా పార్టీ అధ్యక్షుడు ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీలో వర్తించని వైద్య చికిత్సలకు అప్పు చేసి వైద్య ఖర్చులు కట్టిన పేదలకు తోట సీతారామలక్ష్మి సిఫార్సుతో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించారన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ నియోజక వర్గ ఇన్చార్జి తోట సీతారామలక్ష్మి సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నేటికీ సుమారు రెండు కోట్ల రూపాయలను 150 మంది లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మెరగాని నారాయణమ్మ ఏపీ కృష్ణ బలిజ కార్పొరేషన్ చైర్మన్ గంటా త్రిమూర్తులు వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్ ఎండి షబీనా భీమవరం పట్టణ టిడిపి అధ్యక్ష కార్యదర్శులు మద్దుల రాము, చెల్లబోయిన గోవింద్ వీరవాసరం మండల అధ్యక్ష కార్యదర్శులు కొల్లేపర శ్రీనివాస్ వీరవల్లి శ్రీనివాస్ భీమవరం మండల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు కొయ్యలగడ్డ గణపతి తెలుగు యువత రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కోళ్ల నాగబాబు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మాదాసు కనకదుర్గ భీమవరం పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు గొలగాని రమేష్ ఉపాధ్యక్షుడు చెరుకు తిరుపతిరావు మాజీ కౌన్సిలర్ ఎద్దు ఏసు పాదం ఆలయ ధర్మకర్తలు గంధం రాధ కుమారి పాల రామకృష్ణ కోళ్ల చిన సీతారాం టిడిపి నాయకులు నేదునూరి గంగాధర్ తిలక్ పాల శ్రీరామదాసు యలమంచిలి శ్రీనివాస్ కొండ్రు శ్రీనివాస్ ఎస్కే రజియా బేగం వలవల ఆదిలక్ష్మి బండి రాజేష్ చింతా కనకయ్య కోరిపల్లి శ్రీనివాస్ చోడిశెట్టి నారాయణస్వామి జవ్వాది గణేష్ బొక్క శ్రీనివాస్ ఎండి ఫిరోజ్ క్లస్టర్ యూనిట్ బూత్ కన్వీనర్లు కోకన్వీనర్లు గ్రామ వార్డు అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇండో- అమెరికన్ ఒప్పందానికి వ్యతిరేకంగా ఢిల్లీ పార్లమెంటు

# వీధుల్లో కదం తొక్కిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు







ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి




**విజేత ఖమ్మం ప్రతినిధి :-** భారతదేశంలోని రైతుల కడుపు కొట్టే విధంగా కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న చీకటి ఒప్పందాలకు వ్యతిరేకంగా ఈరోజు అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిర్వహించిన పార్లమెంటు ముట్టడి కార్యక్రమానికి ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా కదం తొక్కారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయికుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం గతంలో కూడా భారతదేశంలో రైతులకు వ్యతిరేకంగా పార్లమెంటులో మూడు చట్టాలు తీసుకువస్తే వాటిని వెనక్కు తీసుకునే వరకు యువజన కాంగ్రెస్ పెద్ద ఎత్తున పోరాటాలు చేసిందని అదేవిధంగా ప్రస్తుతం అమెరికాపై భారత్ ప్రభుత్వం దిగుమతి సుంకాలను ఎత్తివేసి భారత దేశంలో రైతుల వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లేకుండా చేసిందని ఈ ఒప్పందం రద్దయ్య వరకు ఎటువంటి పోరాటాల కైనా, త్యాగాలకైనా సిద్ధంగా ఉంటామని, రాబోవు రోజుల్లో ప్రభుత్వం తీవ్రమైన ఆందోళనలు ఎదుర్కోవలసి వస్తుందని సాయికుమార్ హెచ్చరించారు ఈ కార్యక్రమం లో జిల్లా వైస్ ప్రెసిడెంట్ బెజ్జం బాల గంగాధర్, డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బెల్లంకొండ శరత్, సత్తుపల్లి, పాలేరు, వైరా అసెంబ్లీ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, గరిడేపల్లి కిషోర్, బానోత్ కిరణ్ కుమార్, ఐవైసీ డిస్ట్రిక్ట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బెల్లం సాయితేజ, మధిర, పాలేరు, ఖమ్మం అసెంబ్లీ ఉప-అధ్యక్షులు జంగం రాజేష్, అంబటి ఈశ్వర్, చల్లగొండ్ల సాయితేజ, ఖమ్మం మాజీ అసెంబ్లీ అధ్యక్షులు కొండూరి హృదయ్ కిరణ్, కొనిజర్ల మండల అధ్యక్షులు రెడ్డిబోయినా ముత్తారావు మరియు యడ్లపల్లి తరుణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కేఆర్ పురం ఐటీడీఏలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా కేఆర్ పురం ఐటీడీఏ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు హాజరై పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని తెలిపారు. ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకోసం ఆయన చేసిన నిరాహార దీక్ష దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని అన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, ప్రజల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాముల నాయక్, మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, ఏఎంసీ వైస్ చైర్మన్ కొండేపాటి రామకృష్ణ, ఐటీడీఏ సిబ్బంది, తదితర కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గాయపడ్డ జర్నలిస్టు నాగేష్ కు ఇబ్రహీంపట్నం సీఐ ఆర్థిక సహాయం





**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిగ్ టివి రిపోర్టర్ ముచ్చర్ల నాగేష్ ఇటీవల న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన నాగేష్ పరిస్థితిని గూర్చి టియుడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు పరిస్థితిని అర్థం చేసుకున్న ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి మానవ దృక్పథంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ నాగేష్ ను పరామర్శించి ఆయనకు 25,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి చెరుకూరి రాజు, సురమోని బాబు, హనుమంతు సుదర్శన్, పసునూరి వెంకటేష్, మొలుగు శ్రీను, కిషన్, గోవర్ధన్, సైదులు ఇతర యూనియన్ సభ్యులు పి.వెంకటేష్ పి.క్రాంతి, జె.కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ జట్టుకు 'శశి' విద్యార్థినుల ఎంపిక




**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** స్థానిక శశి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇంజినీరింగ్ (ాxుజు) విద్యార్థినులు క్రీడారంగంలో ప్రతిభ చాటారు. కాకినాడ జె.ఎన్.టి.యు హ్యాండ్‌బాల్ జట్టుకు ఈ కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థినులు ఎంపికైనట్లు యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థినులు ఎం. భావ్య శ్రీ, టి. అఖిల, మరియు ఎం. లహరి ఈ ఘనత సాధించారు. వీరు ఈ నెల 22 నుండి 26 వరకు కేరళలోని మహాత్మా గాంధీ యూనివర్సిటీ (కొట్టాయం) వేదికగా జరగనున్న 'సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ టోర్నమెంట్-2026'లో జేఎన్‌టీయూకే తరఫున తలపడనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను శశి విద్యాసంస్థల వైస్ చైర్మన్ శ్రీ మేకా నరేంద్ర కృష్ణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మహమ్మద్ ఇస్మాయిల్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ టి.వి. సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఫిజికల్ డైరెక్టర్ కుంకుటేశ్వరరావు అభినందించారు. వీరు జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

దేవరపల్లి సొసైటీ చైర్మన్ ఉప్పులూరి నోమేంద్ర రామారావు





**విజేత దేవరపల్లి :** దేవరపల్లిరైతన్న మీ కోసం ఆత్మీయ అన్నదాత కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ ఉప్పులూరి రామారావు తో కలసి సొసైటీ పరిధిలోని దేవరపల్లి కొత్తగూడెం ధూమంతుని గూడెం గ్రామంలో ప్రతి రైతు దగ్గర రైతన్న మీకోసం యాప్ ఇన్స్టాల్ చేసే విధంగా సచివాలయం సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.

# టెస్కోటెండర్ విధానంవెంటనే రద్దుచేయాలి

పద్మశాలి సంఘంజిల్లాఅధ్యక్షులు

క్యాతంసతీష్ కుమార్



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిది ,:** తెలంగాణ రాష్ట్రంలో వేలాదికుటుంబాలకు జీవనాధారమైన చేనేతపరిశ్రమప్రస్తుతం సంక్షోభాన్నిఎదుర్కొంటోందని జయశంకర్ భూపాలపల్లి పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్ అన్నారు.టెస్కో అమలు చేస్తున్న టెండర్ విధానం వల్ల చేనేత కార్మికులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.టెండర్ విధానం కారణంగా ధరల పోటీ పెరిగి మధ్యవర్తులు తక్కువ ధరలకుటెండర్‌లుపొందుతున్నారని తెలిపారు.దీని ప్రభావం నేరుగా చేనేత కార్మికులపై పడుతూ వారికి దక్కాల్సిన కూలి తగ్గిపోతుందనిఆయనపేర్కొన్నారు. కష్టపడి పనిచేసే కార్మికులకు తగిన పారితోషికం అందక వారి జీవనోపాధి సంక్షోభంలో పడుతోందని అన్నారు.అలాగే టెండర్విధానంవల్లమధ్యవర్తులు, పెద్ద కాంట్రాక్టర్ల ప్రాధాన్యం పెరిగి చేనేత కార్మికులు నేరుగా ప్రభుత్వ సంస్థలతో పనిచేసే అవకాశాలు తగ్గిపోతున్నాయని తెలిపారు.చిన్న చేనేత సహకార సంఘాలు పోటీలో నిలబడలేక ఆర్థికంగా దెబ్బతింటున్నాయని ఆయనఆవేదనవ్యక్తంచేశారు. సరైన ఆదాయం లేకపోవడం వల్ల యువత చేనేత వృత్తి నుంచి దూరమవుతున్నారని, ఇది కొనసాగితే సంప్రదాయ చేనేత వృత్తి క్రమంగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని క్యాతం సతీష్ కుమార్హెచ్చరించారు.ప్రభుత్వం టెస్కో టెండర్ విధానాన్ని వెంటనే పునఃపరిశీలించి చేనేత కార్మికులకు న్యాయమైన ధరలు కల్పించడంతో పాటు చేనేత సహకార సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరుతూ,చేనేత పరిశ్రమను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# సమస్య పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో అందజేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రజా వాణిలో సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు అందజేసిన దరఖాస్తుల పరిష్కారానికిఅధికారులుచర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుండి మొత్తం 52 దరఖాస్తులు స్వీకరించి తక్షణ చర్యలకు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అట్టి దరఖాస్తులను అధికారులు జాప్యం చేయక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన అన్ని దరఖాస్తులు వచ్చే సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి నాటికిపూర్తిగాపరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోసం ప్రజలు సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయానికి వచ్చి దరఖాస్తులు ఇస్తున్నారని, అందువల్ల అధికారులు దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల పరిష్కారంలో పర్యవేక్షణ లోపిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థలు ఆదనపు కలెక్టర్ , ఆర్డీఓ హరికృష్ణ, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

దేవరపల్లి సొసైటీ చైర్మన్ ఉప్పులూరి నోమేంద్ర రామారావు





**విజేత దేవరపల్లి :** దేవరపల్లిరైతన్న మీ కోసం ఆత్మీయ అన్నదాత కార్యక్రమంలో భాగంగా ఈరోజు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకట్రాజు ఆదేశాల మేరకు సొసైటీ చైర్మన్ ఉప్పులూరి రామారావు తో కలసి సొసైటీ పరిధిలోని దేవరపల్లి కొత్తగూడెం ధూమంతుని గూడెం గ్రామంలో ప్రతి రైతు దగ్గర రైతన్న మీకోసం యాప్ ఇన్స్టాల్ చేసే విధంగా సచివాలయం సిబ్బందితో కలిసి ఈ కార్యక్రమం నిర్వహించారు.

# భీమవరం కాస్మో క్లబ్ లో ఈ నెల 14నుండి టెన్నిస్ టోర్నమెంట్ మెంట్...



**విజేత,భీమవరం:** భీమవరం లో ఈనెల14వ తేదీ నుండి కాస్మోలో టెన్నిస్ టోర్నమెంట్ జరగనున్నట్లు నిర్వాహకులు యుఆర్పి.వర్మ, జాయింట్ సెక్రటరీ రుద్రరాజు పద్మరాజులు తెలిపారు. ఈటోర్నమెంట్ కి రాష్ట్రంలోని అనేకప్రాంతాల క్రీడాకారులు,ఇతర రాష్ట్రాల నుండిదాదాపుగా 170కు పైగా క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందని వారికి అన్నీ సౌకర్యాలు, ఏర్పాట్లు జరుగుతున్నాయని వయసు నియమం 35,45,55,65,70సం! లుగా సింగిల్స్ జరుగుతాయని 70o డబుల్స్ క్రీడాప్రోత్సాహకంలో భాగంగా 30 మెన్. కూడా పోటిల్లో పాల్గుంటారని ప్రతి ఏడాది లాగున ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ ఇంచార్జ్ వి.వి.ఎస్.ఎస్ వర్మ,నాగ వర్మ,రమేష్,అఖిలేష్ కె.నారాయణరావు కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులను సన్మానించిన

సర్పంచ్ హనుమంతు నాయక్ ఉప సర్పంచ్ తేజ నాయక్






**విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ దావూద్ గూడ తండా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను సర్పంచ్ హనుమతు నాయక్ డిప్యూటీ సర్పంచ్ ఆర్.తేజ నాయక్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ప్రతి వ్యక్తి గ్రామ పరిసరాల పరిశుభ్రతకు పాటుపడాలని గ్రామ సర్పంచ్ హనుమతు నాయక్ , ఉప సర్పంచ్ ఆర్.తేజ నాయక్, సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక99 లో భాగంగా పదవరోజు కందుకూర్ మండల పరిధిలోని దావూద్ గూడా గ్రామపంచాయతీ కార్యాలయం ప్రాంగణంలో పారిశుద్ధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది నిరంతరం గ్రామాన్ని ,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి, ప్రజలతో మమేకమై పరిశుభ్రత పాటించేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆర్.చిట్టి బాలు నాయక్, వి. రవీందర్ నాయక్, హీరమన్ నాయక్,వి.ప్రకాష్ నాయక్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి , పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జన విజ్ఞాన వేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి

మోరంపూడి సత్యనారాయణ మృతి



**విజేత ఖమ్మం ప్రతినిధి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా జన విజ్ఞాన వేదిక మాజీ ప్రధాన కార్యదర్శి మోరంపూడి సత్యనారాయణ సోమవారం మృతి చెందారు. ఆయన మృతికి జెవివి జిల్లా కమిటీ ప్రగాఢ సంతాపం తెలిపింది . వారి కుటుంబానికి సానుభూతిని తెలిపింది. సత్యనారాయణ జన విజ్ఞాన వేదిక పర్యావరణం, వ్యవసాయ వ్యవసాయం సబ్ కమిటీ కన్వీనర్ గా నూతన వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేయడంతో పాటు తన సొంత వ్యవసాయ క్షేత్రంలో నూతన వంగడాలు నూతన పద్ధతులను అమలు చేసేవారు. అలాగే బిటి పత్తి విత్తనాలను వ్యవసాయ శాస్త్రవేత్త ప్రొఫెసర్ వేణుగోపాలరావు సహకారంతో తయారు చేయించి కేజీ కేవలం 100 రూపాయలకే మన జిల్లా రైతులకు అందజేశారు. 1990 నుండి నిర్వహించబడిన అక్షరాస్యత ఉద్యమంలో జోనల్ కోఆర్డినేటర్ గాను, రిసోర్స్ పర్సన్ గాను బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి వేలాది మందిని అక్షరాసులుగా చేయడంలో తన వంతు పాత్రను పోషించారు. తల్లాడ ,కల్లూరు ప్రాంతాల్లో ఐక్య ఉపాధ్యాయ ఉద్యమ ప్రారంభకులలో ఆయన ఒకరు. గణిత ఉపాధ్యాయుడుగా, ప్రధానోపాధ్యాయుడిగా, ఎంఈఓ గా తన బాధ్యతలను అత్యంత క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వహించారు. ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక మార్పుకు రాజకీయ రంగంలో కూడా తన వంతు కృషి చేశారు. వారి లేని లోటు జన విజ్ఞాన వేదిక్కు భర్తీ చేయలేనిదని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.మోహన్ , కే రామారావు పేర్కొన్నారు ఈ మేరకు వారు ఒక ప్రకటన విడుదల చేసారు. వారి మృతికి ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు.

# దంత వైద్యం అతి సున్నితం .. దంత సంరక్షణ ఎంతో అవసరం...

భీమవరంలో ఆల్ఫాస్ మల్టీస్పెషలిటీ డెంటల్ కేర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ..



**విజేత,భీమవరం ;** దంత వైద్యం అతి సున్నితమైనదని, ఆధునిక టెక్నాలజీతో కూడిన దంత వైద్యం ప్రజలకు అందజేయాలని కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు, రాజ్యసభ సభ్యులు పాక సత్యనారాయణ అన్నారు. భీమవరం జెపి రోడ్డు – రాయలం రోడ్డులో ఆల్ఫాస్ మల్టీస్పెషలిటీ డెంటల్ కేర్ ను ఆదివారం ప్రారంభించారు. అత్యాధునిక పరికరాలతో మన ప్రాంతంలో డెంటల్ కేర్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. డాక్టర్ హర్షిత మాట్లాడుతూ దంతాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలని, దంత సంరక్షణకు వైద్యుల సూచనలు ఎంతో అవసరమని అన్నారు. అత్యాధునిక పరికరాలతో ఆల్ఫా డెంటల్ ఆసుపత్రిని ప్రారంభిం చామని అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికల పూడి గోవిందరావు, పట్టణంలోని వైద్యులు, ఆసుపత్రి వైద్యులు సిబ్బంది, జీవియర్ నాయుడు, నల్లం రఘుబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్.సి.పి.ఇన్‌ఛార్జ్ రాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్సార్ సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



**విజేత, భీమవరం ;** భీమవరం లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చినిమిల్లి వెంకట రాయుడు ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ 16వ ఆవిర్భావ దినోత్స వం కార్యక్రమాన్ని క్యాంప్ కార్యాల యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వైయస్ రాజశేఖర రెడ్డి చిత్ర పటానికి పూల మాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో పార్లమెంటు స్టేట్ సెక్రటరీ, ఎంపిపి పేరిచర్ల నరసింహరాజు , ఎ.ఎస్.ఎన్.రాజు మరియు పట్టణ అధ్యక్షులు గాదిరాజు రామరాజు , భీమవరం మండల అధ్యక్షులు జల్ల కొండయ్య, మరియు భీమవరం నియోజకవర్గ పార్టీ ముఖ్య నాయ కులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# భీమవరం కాస్మో క్లబ్ లో ఈ నెల 14నుండి టెన్నిస్ టోర్నమెంట్ మెంట్...



**విజేత,భీమవరం :** భీమవరం లో ఈనెల14వ తేదీ నుండి కాస్మోలో టెన్నిస్ టోర్నమెంట్ జరగ నున్నట్లు నిర్వాహకులు యుఆర్పి.వర్మ, జాయింట్ సెక్రటరీ రుద్రరాజు పద్మరాజులు తెలిపారు. ఈటోర్నమెంట్ కి రాష్ట్రంలోని అనేకప్రాంతాల క్రీడాకారులు,ఇతర రాష్ట్రాల నుండిదాదాపుగా 170కు పైగా క్రీడాకారులు పాల్గొనే అవకాశం ఉందని వారికి అన్నీ సౌకర్యాలు, ఏర్పాట్లు జరుగుతున్నాయని వయసు నియమం 35,45,55,65,70సం! లుగా సింగిల్స్ జరుగుతాయని 70o డబుల్స్ క్రీడాప్రోత్సాహకంలో భాగంగా 30 మెన్. కూడా పోటిల్లో పాల్గుంటారని ప్రతి ఏడాది లాగున ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టోర్నమెంట్ ఇంచార్జ్ వి.వి.ఎస్.ఎస్ వర్మ,నాగ వర్మ,రమేష్,అఖిలేష్ కె.నారాయణరావు కమిటీ మెంబెర్స్ పాల్గొన్నారు.


# చిట్లూరి పుల్లారావు ఆధ్వర్యంలో చలివేంద్ర ఏర్పాటు






**విజేత జీలుగుమిల్లి :** ఏలూరు జిల్లా జీలుగు మిల్లి మండల కేంద్రంలో హై స్కూల్ సెంటర్లో ఉన్న శ్రీ జగదాంబ తల్లి ట్రాలీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ యూనియన్ ప్రెసిడెంట్ చిట్లూరి పుల్లారావు ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఎస్సై క్రాంతి కుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మనోజ్, జనార్దన్, రాము, నాగరాజు,శ్రీను, వి.శ్రీను, రవీంద్ర, నరసింహ, గోపి, ఆనంద్, వీరబాబు, చిరంజీవి, మోహన్, దేవుడు, సునీల్, యాసీన్, బోస్, రాంబాబు, వినోద్, దేవుడు శ్రీను, యేసు, సత్యనారాయణ, మరియు ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# వైద్యుల పనితీరు మారాల్సిందే .. లేకుంటే చర్యలు తప్పవ్

ప్రభుత్వాసుపత్రిపై విమర్శలు ఎక్కువగా వస్తున్నాయ్...

లోపాలను సరిదిద్దుకోవాలి .. ఆస్పత్రులను తనిఖీ చేయాలని

ఎమ్మెల్యే అంజిబాబు డీఎంహెచ్ వో కు ఆదేశాలు




**విజేత,భీమవరం ;** భీమవరం ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ల పనితీరు మారాల్సిందేనని లేకుంటే చర్యలు తప్పవని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) హెచ్చరించారు. సోమవారం ప్రభుత్వాస్పత్రిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడారు. ప్రభుత్వాసుపత్రిపై విమర్శలు ఎక్కువగా వస్తున్నాయని, ఎక్కువగా కేసులను, టెస్టులను బయటకు రిఫర్ చేస్తున్నారని, వైద్య సేవలు సక్రమంగా అందించాలన్నారు. లోపాలు ఇలాగే కొనసాగితే ఈసారి చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు సిబ్బంది సమన్వయంతో సేవాభావంతో పని చేయాలని, పేదలకు ప్రేమతో దయతో వైద్య సేవలు అందించాలన్నారు. లోపాలు ఇలాగే కొనసాగితే ఈసారి జరిగే ఆకస్మిక తనిఖీలలో చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి నెల తనిఖీలు చేపట్టాలని డీఎంహెచ్ వో కు సూచించారు. కార్యాలయంలో కలెక్టర్ నాగరాణి, ఆసుపత్రి వైద్యులు ఉన్నారు.

# గిరిజన క్రీడాకారుల ప్రతిభావేట కార్యక్రమం ప్రారంభం

ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**విజేత పోలవరం :** రంపచోడవరం ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలలో మార్చి 16, 17 తేదీల్లో నిర్వహిస్తున్న గిరిజన క్రీడాకారుల ప్రతిభా వేట కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి దంపతులు విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్ పాస్ట్ నిర్వహించి డైరెక్టర్‌ను స్టేజ్ వద్దకు ఆహ్వానించారు. కార్యక్రమంలో విద్యార్థుల క్రమశిక్షణతో కూడిన మార్చ్ పాస్ట్ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి అజీజ్, రాష్ట్ర క్రీడా అధికారి రమణ, అల్లూరి జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జగన్మోహన్, అలాగే పలువురు క్రీడా కోచ్‌లు పాల్గొన్నారు. గిరిజన ప్రాంతాల నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# కేఆర్ పురం ఐటీడీఏలో గిరిజన యువత కోసం ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్

ప్రారంభించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.



**విజేత పోలవరం :** కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలోని యూత్ ట్రైనింగ్ సెంటర్ ఆధ్వర్యంలో గిరిజన యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించి ఉపాధి అవకాశాలు పెంచే లక్ష్యంతో ఏర్పాటు చేసిన డ్రైవింగ్ స్కూల్‌ను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన వాహనాలను పరిశీలించి, శిక్షణ పొందనున్న గిరిజన యువతతో ఎమ్మెల్యే మాట్లాడి వారికి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని యువతకు సరైన శిక్షణ, మార్గదర్శనం అందితే వారు ఏ రంగంలోనైనా ముందుకు వెళ్లగలరని అన్నారు. గిరిజన యువత నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. యూత్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం వల్ల యువతకు భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. డ్రైవింగ్ శిక్షణ పూర్తిచేసుకున్న యువత తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని ఎమ్మెల్యే సూచించారు. అవసరమైతే వాహనాలు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ద్వారా అందుబాటులో ఉన్న పథకాలపై కూడా అధికారులు వారికి అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గిరిజన యువత ఆర్థికంగా బలపడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు. అలాగే గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. యువత తమ ప్రతిభను చాటుకుని సమాజంలో మంచి స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాముల నాయక్, వైటీసీ మేనేజర్ రాజు, జనసేన మండల అధ్యక్షుడు మెట్ట బుచ్చిరాజు, గ్రీనరీ అండ్ బ్యూటీఫికేషన్ డైరెక్టర్ పాదం కృష్ణ, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకురాలు బొరగం వెంకటలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ రామకృష్ణ, ఆర్టీవో అధికారులు, ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గిరిజన యువత పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి

### రాష్ట్ర అధ్యక్షుడు సిరుపాటి వేణు



**విజేత, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** జయశంకర్-భూపాలపల్లి జిల్లాలోనిచిట్యాలమండలం లోని చిట్యాల, చల్లగరిగే,నైన్ పాక గ్రామాలలో గత 40 సం॥రాల నుండి మా బేడ బుడగ జంగం కులానికి సంబంధించిన వారు నివసిస్తున్నారు.వీరు 1950లోనే ఎస్.సి.లు గుర్తించబడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో మొన్న జరిగిన యస్.సి.వర్గీకరణలో భాగంగా గ్రూపు-1లో క్ర.సం. 2లో బేడ బుడగ జంగం కులానికి చెందిన వారిని పొందుపర్చినారు.బిడ్డ బుడగ జంగం రాష్ట్ర అధ్యక్షుడు సిరిపాటి వేణు అదనపు కలెక్టర్ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణాలో వివిధ జిల్లాలలో,వివిధ మండలాలలో వేరే కులానికి సంబంధించిన ఎస్.సి.లు గా కాకుండా వీరు వేరే కులానికి చెందిన వారని తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు ఉదాహరణకు చిట్యాల, చల్లగరిగే, నైన్ పాక గ్రామంలో నివసిస్తున్నారు. వారి పై తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుంది.అధికారులు మాకు సహకరించడం లేదన్నారు. విద్య పరంగా, ఉద్యోగ పరంగా, రాజకీయంగా ఆర్థికంగా ఏ రంగంలోనైన ఎదుగాలంటే కుల ధృవీకరణ పత్రం బేడ (బుడగ) జంగం గ్రూపు-1 క్ర.సంఖ్య 2 కుల ధృవీకరణ పత్రాలు మంజూరి చేయాలని అధికారులను డిమాండ్ చేస్తున్నారు. మా బేడ (బుడగ) జంగాల కులాని సంబంధించిన కొన్ని ఇంటి పేర్లు మీకుతెలియపరుస్తున్నాను. 1) పురాణం, 2) గంధం, 3) తూర్పాటి, 4) చిత్తారి, 5) మోటం, 6) బొమ్మల, 8 ) చేర్ల, 9) టేకు 10) కొండపల్లి, మొదలగు ఇంటిపేర్లు ఉన్నాయని వారు వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరల చందు, చేర్ల చందు, పురాణం సారయ్య,పురాణం లింగమూర్తి, చిత్తార్ సమ్మయ్య, పురాణం సంపత్, సిత్తారి వెంకటస్వామి, చిత్తారి తిరుపతి, పురాణం ప్రభాకర్,పురాణం నాగరాజు,పురాణం లక్ష్మణ్, తోర్పాటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయం మహేశ్వరంలో కొనసాగించాలి



రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్



### మహేశ్వరం మండల కేంద్రంలోనె సబ్ రిజిస్టర్ కార్యాలయం కొనసాగించాల ప్రజల డిమాండ్

**విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మండలకేంద్రమైన మహేశ్వరం గ్రామ పరిధిలో కొనసాగుతున్న సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ఇతర ప్రాంతాలకు తరలించాలని ఊహాగానాలపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం మహేశ్వరం శంషాబాద్, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయాలను కలిపి ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం గా ఏర్పాటు చేసి జిహెచ్ఎంసి పరిధిలోని మంకల్ రెవెన్యూ ప్రాంతంలో నిర్వహించనున్నట్లు పత్రికలో వార్తలు వస్తుండడంతో మహేశ్వరం మండల ప్రజలు దీనికి అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు, మహేశ్వరం సబ్ రిజిస్టర్ కార్యాలయం తరలిస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తాం మహేశ్వరం గ్రామం 1995 సంవత్సరం నుంచి సబ్ రిజిస్టర్ కార్యాలయానికి కేంద్రంగా కొనసాగుతూ నియోజకవర్గం ప్రజలకు రిజిస్ట్రేషన్స్ సేవలను సులభతరం చేస్తుంది ఈ కార్యాలయం ద్వారా ప్రభుత్వానికి కూడా అధిక మొత్తంలో ఆదాయం సమకూర్తోంది ఇటీవల మహేశ్వరం ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతూ ఉండడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం పెరిగి రిజిస్ట్రేషన్ సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది అదేవిధంగా మహేశ్వరం ప్రాంతం కందుకూరు కడ్తాల్ ఆమనగల్ ప్రాంతాలకు మధ్య సంస్థగా ఉండడంతో ఆ ప్రాంతాల ప్రజలు కూడా ఇక్కడే సులభంగా రిజిస్ట్రేషన్ ను నిర్వహించుకుంటున్నారు ఒకవేళ ఈ కార్యాలయాన్ని జిహెచ్ఎంసి పరిధిలోకి తరలిస్తే ప్రజలకు ప్రయాణ సౌకర్యాలు సమయం ఇతర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది అని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ నేపథ్యంలో మహేశ్వరం మండల ప్రజలు తమ వినతిని రిజిస్ట్రేషన్, స్టాంపు శాఖ అధికారులకు తెలియజేశారు, అనంతరం అధికారులు మహేశ్వరం మండల కేంద్రంలోని సిరిగిరిపురం గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 71 లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు, అదేవిధంగా ఆర్డీఓ కూడా ఆ ప్రదేశాన్ని సందర్శించి సర్వే నిర్వహించినట్లు తెలిసింది కాబట్టి మహేశ్వరం మండల కేంద్రంలోనే సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని కొనసాగించాలని మహేశ్వరం మండల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు, మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్,ఆధ్వర్యంలో మహేశ్వరం మండల సర్పంచులు అంతా కలిసి కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో.మహేశ్వరం: సర్పంచ్ మునగపాటి నవీన్, నాగిరెడ్డిపల్లి : భయాంచి దేవుల నాయక్,నాగారం: లింగం ముదిరాజ్, మాణిక్యమ్మగూడ : పద్మ కృష్ణ,సిరిగిరిపురం కృష్ణవేణి శ్రీనివాస్,దుబ్బచర్ల: శివారెడ్డి


కల్వకోల్: లక్ష్మమ్మ
దిల్వార్గూడ: మంజుల చక్రనాయక్,
కేసి తండా: సుజాత మోతిలాల్
అమీర్పేట్: మల్లమ్మ,
పోరండ్ల : జయమ్మ కృష్ణ,
పులిమత్త :జగదీష్,
ఆకనపల్లి :జ్యోతి కుమార్ నాయక్,
గట్టుపల్లి : శంకరయ్య,


బిఆర్ఎస్ మండల పార్టీ పెద్దలు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్ పోతర్ల అంబయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ పాండు యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, మహేశ్వరం ఉపసర్పంచ్ జోరల రమేష్,రావీణ, మహేశ్వరం వార్డు సభ్యులు ఆజాం,హనుమంతు నాయక్, మహేశ్వరం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు దుద్దు కృష్ణ, కటికల మహేందర్,జెల్ల రాఘవేందర్, తదితరులు పాల్గొన్నారు,


# చెరువు శిఖం భూముల్లో క్వారీలకు అనుమతులు రద్దు చేయాలి: మత్స్యకారుల ఆవేదన








మత్స్యపారిశ్రామిక సహకార సంఘం


మత్స్యపారిశ్రామిక సహకార సంఘం

**విజేత :రఘునాథపల్లి :** రఘునాథపల్లి మండలంలోని కోమళ్ళ గ్రామంలోని 'కర్నాల కుంట' సమీపంలో గల శిఖం భూముల్లో క్వారీ మరియు క్రషర్ ఏర్పాటుకు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని స్థానిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు జిల్లా అధికారులను కోరారు. ఈ మేరకు మత్స్యకారులు తమ వినతి పత్రాన్ని అందజేశారు.

**ప్రధాన సమస్యలు మరియు అభ్యంతరాలు:**

కోమళ్ళ గ్రామంలోని కర్నాల కుంటపై ఆధారపడి సుమారు 60 మత్స్యకార కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయి. సర్వే నంబర్ 48లోని ఈరన్నగుట్ట, పొట్టిగుట్ట ప్రాంతాల్లో క్వారీ పనులు చేపడితే తమకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నీటి కాలుష్యం: క్వారీ, క్రషర్ల నుండి వెలువడే రసాయనాలు, వ్యర్థాలు, రాతి ధూళి నేరుగా చెరువు నీటిలో కలవడం వల్ల నీరు కలుషితమవుతుందని వారు పేర్కొన్నారు. దీనివల్ల నీటిలో ఆక్సిజన్ శాతం తగ్గి చేపలు చనిపోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో చేపల పెంపకం అసాధ్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ధ్వని కాలుష్యం ఄ పర్యావరణం: క్వారీలో చేసే భారీ పేలుళ్ల ధ్వనికి చేపలు ఒత్తిడికి గురై చనిపోతాయని, అలాగే క్వారీ తవ్వకాల వల్ల చెరువులోకి వచ్చే నీటి ప్రవాహ మార్గాలు మూసుకుపోయి చెరువు ఎండిపోయే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. జీవనోపాధికి ముప్పు: ప్రకృతి సిద్ధంగా ఉన్న గుట్టలను ధ్వంసం చేయడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కాకుండా, మత్స్యకారుల ఆర్థిక పరిస్థితి దారుణంగా పడిపోయి అప్పుల పాలు కావాల్సి వస్తుందని వారు వాపోయారు.

**డిమాండ్:**

తమ జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే క్వారీ మరియు క్రషర్ అనుమతులను రద్దు చేసి, చెరువును, దానిపై ఆధారపడ్డ మత్స్యకార కుటుంబాలను కాపాడాలని జిల్లా మత్స్య శాఖ అధికారులను కోమళ్ళ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కోరుతోంది.

# ట్రాన్స్ జండర్స్ బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం

### మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్





**విజేత,పాపన్నపేట :** ట్రాన్స్ జెండర్లు ప్రజలను ఇబ్బంది పెట్టొద్దని, శుభకార్యాలకు వెళ్లి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ హెచ్చరించారు. సోమవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్స్ లో ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిఎస్పీ మాట్లాడుతూ సొసైటీలో అందరూ భాగస్వాములే అని, వివిధ గ్రామాలు, ఏడుపాయల్లో శుభ కార్యాలలో ఇష్టారీతిన డబ్బులు డిమాండ్ చేయవద్దన్నారు. ఏడుపాయలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పెండ్లిలు, గృహప్రవేశాలతో పాటు ఇతర శుభకార్యాలకు వెళ్లి అసభ్యంగా ప్రవర్తిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తూ వీరంగం సృష్టిస్తున్నట్లు తమకు సమాచారం ఉందని అన్నారు. పండగ వాతావరణం కాస్త డిస్టర్బ్ చేస్తూ, ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇకముందు శుభకార్యాలలో కానీ ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని, కేసులు సైతం నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గౌరవంగా ప్రవర్తించని యెడల చట్టం పరంగా చర్యలు ఉంటాయన్నారు. జిల్లా సంక్షేమ అధికారిణి హేమాభార్గవి, సీఐ జార్జి, ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు పబ్బతి ప్రభాకర్ రెడ్డి, ఆయా పార్టీల నాయకులు,ట్రాన్స్ జండర్స్ తదితరులు పాల్గొన్నారు.



# సిసి రోడ్లకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన జైపాల్ రెడ్డి

**విజేత, ఇబ్రహీంపట్నం :-** నోముల గ్రామంలో సిసి రోడ్లకు 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని కందకట్ల జైపాల్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా మంచాల మండలం నోముల గ్రామానికి సిసి రోడ్ల కోసం 50 లక్షల రూపాయలు స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో హెచ్ఎండిఏ నిధులనుండి నోముల గ్రామంలో పల్లాటి భాస్కర్ ఇంటి వద్ద కల్వర్టు సీసీ రోడ్డుకు 25 లక్షల రూపాయలు, ఎస్సీ కమిటీ హాల్ నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు సిసి రోడ్డు 25 లక్షల రూపాయలు మంజూరు చేసినందుకు నోముల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందకట్ల జైపాల్ రెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడీ కేంద్రంలో బాలింతలకు పౌష్టికాహారం పంపిణీ చేసిన సర్పంచ్ కుంజా వినోద్



**విజేత, ములకలపల్లి :** జగన్నాధపురం పంచాయతీ నెల్లివారిగూడెం గ్రామంలో అంగన్వాడి టీచర్ కొమరం రాజేశ్వరి ఆదేశాల మేరకు సర్పంచ్ కుంజా వినోద్ ఫీడింగ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతినెల క్రమం తప్పకుండా అందె వసతులు తప్పనిసరిగా అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్.కె ఇబ్రహీం గ్రామ కమిటీ అధ్యక్షులు పామర్తి కృష్ణ వార్డు సభ్యులు బైట వెంకటలక్ష్మి సున్నం మంగ పిడియాల వెంకటేశ్వర్లు కటారపు వెంకట్రావు కురం రామకృష్ణ సున్నం నాగేష్ పాల్గొన్నారు అనంతరం రేగులకుంటలో ఇటీవల ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొంది ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న కోర్స రాము పరామర్శించి ధైర్యం చెప్పారు వారితో మాట్లాడుతూ నేను హెల్త్ పరంగా ఏ విషయమైనా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని భరోసా ఇస్తూ వారితో కాసేపు ముచ్చటించారు

# వీరాంజనేయ స్వామి దేవస్థానం షాపింగ్ కాంప్లెక్స్ లో కిరాయి చెల్లింపు పై బహిరంగ వేలం

### దేవస్థానం కార్య నిర్వహణ అధికారి.

**విజేత ఖమ్మం ప్రతినిధి :-** శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయస్వామి దేవస్థానం కాల్వ ఒడ్డు, ఖమ్మం పట్టణం. ఈ దేవస్థానమునకు చెందిన 'బి' బ్లాక్ మరియు 'ఏ' బ్లాక్ షాపింగ్ కాంప్లెక్స్ అడ్వర్టైజ్మెంట్ బోర్డులను కిరాయి చెల్లింపుపై పెట్టుకొనుటకు గాను బహిరంగ వేలము ది.23.03.2026న సోమవారం ఉదయం గం.11.00లకు దేవస్థాన ఆవరణయందునిర్వహించబడును. ఇట్టి పాటలో పాల్గొనుటకు గాను రూ.5,000/-డిపాజిట్ను డి.డి. / నగదు రూపములో చెల్లించి పాటలో పాల్గొనవలయును. బకాయిదారులు పాటలో పాల్గొనుటకు అనర్హులు. మిగిలిన షరతుల వివరములకు ఆలయము నందు సంప్రదించి తెలుసుకొనగలరు. ఈ వేలంపాటను వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు లేదా నిలుపుదల చేయుటకు దేవస్థానము వారికి అధికారము కలదు.

# పట్టాభి రామాలయానికి విరాళం

**విజేత, గణపురం :** గణపురం మండలకేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామ చంద్రస్వామి దేవాలయానికివర్ధన్నపేట వాస్తవ్యులు బుజ్జా సురేందర్ టీచర్ మిత్రుడు అమెరికాలో నివాసం ఉంటున్న ఇరుకుల్ల శ్రీనివాస్ రూ.10,116 లను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయంలో సోమవార వేద పండితులు అర్చకులు శ్రీ గోవర్ధన శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూలామ శ్రీనివాస్ గౌడ్ బటిక స్వామి,మాదాసు అర్జున్ గౌడ్ మాదాసు మొగిలి గౌడ్ బూర రాజగోపాల్ గౌడ్ మోటపోతుల రాజన్న గౌడ్ పాండవుల భద్రయ్య దయ్యాల భద్రయ్య ఉయ్యాల బిక్షపతి గౌడ్ గోరంట్ల రాజన్న గుప్తా లు పాల్గొన్నారు.

# 108 కలశాలతో ఘనంగా కోటి తలంబ్రాల దీక్ష

### రాంసాగర్ రామాలయం నుండి భద్రాచలానికి తలంబ్రాలు

### రామకోటి రామరాజుకు రామాలయ కమిటీ సన్మానం

### మొదటి సారి మా గ్రామానికి తలంబ్రాలు రావడం అదృష్టమన్న భక్తులు





**విజేత గజ్వేల్ :** భద్రాచల సీతారాముల కళ్యానానికి అందించే గోటి తలంబ్రాల కార్యక్రమం కోటి తలంబ్రాల దీక్ష సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల్ రాంసాగర్ గ్రామంలో రామాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఘనంగా జరిగింది. శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు భద్రాచలం నుండి తీసుకొచ్చిన గోటి తలంబ్రాలను హనుమాన్ దేవాలయం నుండి రామాలయం వరకు 108 కలశాలలో నింపి బాజా బజంత్రిలతో కాషాయ జెండాలతో గ్రామ పురవీధుల గుండా భగవన్నామ స్మరణతో భారీ ర్యాలీతో రామాలయంకు చేరుకున్నారు.భక్తులచే 3గంటల పాటు రామనామ స్మరణ చేయిస్తూ గోటితో వడ్లను ఓలిచి తలంబ్రాలుగా మార్చారు. భక్తులు అక్కడే రామకోటి రామరాజుకు అందజేశారు.4సారి కళ్యానానికి 3క్వింటాల గోటి తలంబ్రాలు తెలంగాణ రాష్ట్రం నుండి అందిస్తూన్నామని రామకోటి రామరాజు తెలిపారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా, మేము ఓలిచే తలంబ్రాలు భద్రాచల కళ్యానానికి వెళ్లడం ఎన్నో జన్మల పుణ్యఫలం భక్తులు ఆనందాన్ని వెళుబుచ్చారు. ఇంతటి అదృష్టాని అందించిన రామకోటి రామరాజును రామాలయం కమిటీ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రామాలయం కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# చెట్లతిమ్మాయిపల్లి లో రోజు రాత్రి వేళలో మట్టి దందా



**విజేత, మాసాయిపేట :** మెదక్ జిల్లా మాసాయిపేట మండలం చెట్ల తిమ్మయిపల్లి గ్రామంలో పులిగుట్ట తండా శివారులో రోజు రాత్రి వేళలో ఎలాంటి అనుమతులు లేకుండా ఏడవ వార్డ్ మెంబర్ మాలోత్ సాగర్ టిప్పర్ లో అక్రమంగా వెంచర్లకు మట్టి తరలిస్తూ గ్రామ సంపదను దోచుకుంటున్నాడు. గతంలో కూడా పర్మిషన్ లేకుండా దొరికి కేసు బుక్ అయినంక మళ్లీ యధావిధిగా మట్టి అమ్ముకోవడం జరుగుతుంది. మట్టి తవ్వడం వల్ల ప్రభుత్వానికి ఆదాయం నష్టం కలుగుతుంది మరియు ప్రకృతి వనరులు దెబ్బతింటాయి కాబట్టి స్థానికులు అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దయచేసి అధికారులు వెంటనే స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నిరుద్యోగ యువత సద్వినియం చేసుకోవాలి

**విజేత మహబూబాబాద్ :** జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,మహబూబాబాద్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుటకు నిట్ సంస్థ ద్వారా ఐసిఐసిఐ బ్యాంక్ నందు సేల్స్ రిలేషన్షిప్ మేనేజ్మెంట్ ఎస్ఆర్ఎమ్ఉద్యోగాల భర్తీకి బుధవారంనా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి.రజిత సోమవారం ప్రకటనలో తెలిపారు.పురుష అభ్యర్థులు మాత్రమే ఈ ఉద్యోగానికి అర్హులని,అభ్యర్థులు ఏదైనా విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత ఫ్రెషర్స్ కూడా దరఖాస్తు చేసుకోవచ్చు25 సంవత్సరాల లోపు వయస్సు తో కమ్యూనికేషన్ ఇంటర్ పర్సనల్ స్కిల్స్ ఉండాలని,అభ్యర్థులకు సేల్స్,రిలేషన్షిప్ మేనేజ్మెంట్ రంగంలో పని చేయడానికి ఆసక్తి ఉండాలని ఇంజనీరింగ్,డిప్లొమా ఇంజనీర్,సీఏ,ఎంబీఏ అర్హతలు ఉన్నవారు అర్హులు కారని,విద్యలో గ్యాప్ లేకుండా ఉండాలని అన్నారు.ఎంపిక అయిన అభ్యర్థులకు సుమారు వార్షిక వేతనంగా3.2లక్షలు సీటీసీ వరకు ఉంటుందని అన్నారు.ఎటువంటి అప్లికేషన్ ఫీజు లేదని,ఎటువంటి ట్రైనింగ్ ఫీజు లేదని నిట్ ద్వారా15 రోజుల రెసిడెన్షియల్ ట్రైనింగ్ ఉంటుందని,ట్రైనింగ్ పూర్తి చేసిన తరువాత ఐసీఐసీఐ బ్యాంకులో నేరుగా ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందని అన్నారు.అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటా,విద్యార్హత ధ్రువపత్రాలు,ఆధార్ కార్డు ప్రతులతో బుధవారం ఉదయం 10.30 గంటలకు మహబూబాబాద్ లో జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం,రూమ్25రెండవ అంతస్తు,సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం,కురవి రోడ్,మహబూబాబాద్ లో గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి పేర్కొన్నారు.

# గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు



**విజేత మరిపెడ :** మరిపెడ మండలంలోని గాలివారిగూడెం గ్రామంలో నేరాల నియంత్రణతో పాటు రోడ్డు ప్రమాదాల నిర్ధారణకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని మరిపెడ ఎస్సై ఈ వీరభద్రరావు తెలిపారు. ఈ నేపథ్యంలో గాలివారిగూడెం గ్రామ సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలోని ముఖ్య ప్రదేశాలలో 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్సై వీరభద్రరావు మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలను తగ్గించడంతో పాటు ప్రమాదాల సమయంలో నిజానిజాలను త్వరగా గుర్తించేందుకు సహాయపడుతుందని తెలిపారు. అలాగే మరిపెడ మండలంలోని ఇతర గ్రామాల సర్పంచులు కూడా తమ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.గ్రామ అభివృద్ధి, భద్రత కోసం ముందడుగు వేసిన గాలివారిగూడెం సర్పంచ్ నారెడ్డి కవిత సుదర్శన్ రెడ్డి ఎస్సై ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆంధ్ర రాష్ట్రం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలు





**విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి :** పట్టణంలో నగర పంచాయతీ కార్యాలయం దగ్గర ఉన్న పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ఉభయగోదావరి జిల్లా ఆర్యవైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ గొల్లపూడి త్రిమూర్తులు,ఏలేశ్వరం మండలం ఆర్యవైశ్య అధ్యక్షుడు,సిహెచ్సి చైర్మన్ వాగు రాజేష్ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి సీనియర్ నాయకులు కౌన్సిలర్ అలమండ చలమయ్య,యువ నాయకులు బోదిరెడ్డి గోపి,మూది నారాయణస్వామి హాజరయ్యారు.ముందుగా విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్రానికి చేసిన సేవలు మరుగులేనివని,58 రోజుల అమర నిరాహార దీక్ష చేసి ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అని,తెలుగుజాతి గర్వించదగ్గ వ్యక్తి అని కొనియాడారు.అలాగే కూటమి ప్రభుత్వం అమరావతిలో పొట్టి శ్రీరాములు 58 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.పెనుగొండ ఊరు పేరును వాసవి పెనుగొండ గా మార్చిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎండగుండి నాగబాబు,మామిడి లలిత,రుచి రమేష్,కోణాల వెంకటరమణ,రాయుడు చిన్న,ఆర్యవైశ్యులు వాగు గున్నంరాజు,మట్టే సుబ్బారావు,శరణ్య శ్రీను,ప్రగళ్లపాటి పెదబాబు,ఎల్లంపల్లి దత్తుడు,రాతికింద సతీష్,వి.కామేష్,ఏ. శ్రీను,ఊర నానాజీ,వాగు బద్రిష్,పి.కామేష్,మణికంఠ,పి. సురేష్,వాగు రమేష్,నరసింహ,బలరాం,వినోద్,హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంలో హెల్మెట్ వాడకంపై ప్రజలకు అవగాహన

హెల్మెట్ భారం కాదు భరోసా.

హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తే కఠిన చర్యలు : సీఐ బాల సురేష్,ఎస్సై పవన్ కుమార్.



**విజేత పోలవరం :** పోలవరం మండలంలోని పట్టిసీమ గ్రామంలో హెల్మెట్ వాడకంపై పోలవరం సీఐ బాల సురేష్, ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉరుకులు పరుగులు జీవితంలో వేగానికి ఉన్న ప్రాధాన్యత భద్రతకు ఇవ్వకపోవడంతో భారీ మూల్యం చెల్లించక తప్పడం లేదు చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ లేకపోవడంతో చాలామంది అక్కడికక్కడే మృతిచెందిన, గాయాలైన సందర్భాలు నిత్యం చూస్తూనే ఉన్నాం. అవగాహన లేని వాహనదారుల నిర్లక్ష్యం ధోరణి కారణంగా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉండదని పోలీసులు చెబుతున్నప్పటికీ గమ్యానికి త్వరగా చేరుకోవాలనే ఆతృతతో హెల్మెట్ వాడకాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



**విజేత : తుర్కపల్లి :** వెంకటాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కె రమేష్ అన్నారు ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా ఇప్పించాలని అన్నారు. గ్రామంలో 182 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి, డాక్టర్ రామారావు ,జిఎం మహేష్, హర్ష, ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు శంషుద్దీన్ ,రాఘవేంద్ర, రైతులు గుంటి మహేష్, పాల్గొన్నారు

# విద్యార్థుల సమస్యను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఢిల్లీ భానుప్రసాద్




**విజేత మహేశ్వరం :** విద్యార్థుల కోట్ల స్కాలర్షిప్‌ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి.రాష్ట్రంలోని విద్యారంగానికి కనీసం 15% బడ్జెట్ కేటాయించాలి. విద్యారంగం సమస్యలపై వెంటనే రాష్ట్రం స్పందించాలి. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ భాను ప్రసాద్ .మాట్లాడుతు విద్యార్థుల సమస్యలపై ముఖ్యమైన అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రాబోయే మార్చి 20న ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి కనీసం 15 శాతం బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఒక రాష్ట్ర అభివృద్ధి విద్యపై ఆధారపడి ఉంటుందని, విద్యను బలోపేతం చేయకుండా రాష్ట్ర అభివృద్ధి సాధ్యం కాదని అన్నారు.రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యాశాఖకు ఇప్పటివరకు పూర్తిస్థాయి మంత్రి నియామకం జరగకపోవడం వల్ల విద్యారంగానికి సంబంధించిన అనేక కీలక నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యారంగ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. ఇంకా రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యం కావడం వల్ల అనేక మంది విద్యార్థులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువు కొనసాగించడంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కొన్ని సందర్భాల్లో ఫీజులు చెల్లించలేక విద్యార్థులు కళాశాలలకు హాజరు కాలేకపోతున్న పరిస్థితులు ఏర్పడుతున్నాయని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు అని, ఆ హక్కును రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్‌లో ఉన్న అన్ని స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్లను విడుదల చేయడంతో పాటు విద్యారంగానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో విద్యార్థి ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కందుకూరు నగర కార్యదర్శి గంగవరం వినయ్, స్పోర్ట్స్ కన్వీనర్ మణి,ఢిల్లీ జశ్వంత్, పాల్గొన్నారు.

# మార్చి 23 నుంచి 30 వరకు జరిగే షేహీద్ భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ 92 వ వర్ధంతి సభలను జయప్రదం చేయండి

టి. లక్ష్మణ్,పి వై ఎల్,పి డి ఎస్ యు



**విజేత ఖమ్మం ప్రతినిధి :** రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా భారతదేశ విముక్తి కోసం అతి చిన్న వయసులోనే తన నిండు ప్రాణాలను బలిదానం చేసినటువంటి విప్లవ యువకిశోరాలు భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవ్ లు మార్చి 23 నాటికి వారు అమృత్వం పొంది 92 సంవత్సరాలవుతుంది. ఈరోజు ఖమ్మం నగరంలోని భగత్ సింగ్, రాజుకురు,సుఖదేవ్ 92వ వర్ధంతి సభలా పోస్టర్స్ ని ఖమ్మం నగరంలో ఆవిష్కరించడం జరిగింది. అనంతరం పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.భరత్ పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి.లక్ష్మణ్ మాట్లాడుతూ భారత మాత విముక్తి కోసం తమ నిండు ప్రాణాలను ఆత్మబలిదానం చేస్తున్నటువంటి యువకిశోరాలు వారి ఆశయాల లక్ష్యాల కోసం విద్యార్థి యువకులకు పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. నేడు అధికారంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వము వారి ఆశయాలను తుంగలో తొక్కి కులమత విద్వేషాలతో దేశాన్ని పరిపాలిస్తున్నటువంటి పరిస్థితి ఉన్నది స్వదేశం పేరుతోనేడు విదేశ విధానాలను అమలు చేస్తున్నటువంటి నరేంద్ర మోడీ ప్రజా వ్యతిరేక విధానాల మీద యువత విద్యార్థులు పోరాడాలని నేడు నిరుద్యోగం సమస్య విలయతాండవం చేస్తున్నప్పటికీ పాలకులు పట్టించుకునే స్థితిలో లేరు మతం కులం పేరుతో ప్రజలను వేరుచేసి మత విద్వేషాలు పెంచి పోషిస్తున్నట్లు పరిస్థితి ఉన్నది. దీనికి వ్యతిరేకంగా నేడు విద్యార్థి యువకులు ఉద్యమించాలని సమానత్వం కై కులమతాలకు వ్యతిరేకంగా నిరుద్యోగ సమస్య పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహించాలని ఆ పోరాటంలో యువత భాగస్వాములు కావాలని వారు పిలుపు ఇవ్వడం జరిగింది. భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవు ఈ దేశం విముక్తి కోసం తమ నిండు ప్రాణాలు ఇచ్చారు కానీ నేడు అధికారం ఉన్నటువంటి పాలకవర్గాలు విదేశీ పాట పడుతున్నటువంటి స్థితి ఉన్నది కాబట్టి మార్చి 23 నుండి 30 వరకు జరిగే భగత్ సింగ్ రాజ్ గురు సుకుదేవ్ వర్ధంతి సభల్లో విద్యార్థి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని సభలను విజయవంతం చేయాలని కోరినారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పి వై ఎల్ డివిజన్ సెక్రటరీ ధరణి, జిల్లా నాయకులు అశోక్,పిడిఎస్ యు జిల్లా నాయకులు స్టాలిన్, శ్రవణ్,మహేష్, తదితరులు పాలుకున్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు...




**విజేత, తరిగొప్పుల :** అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సంఘం,వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానిక పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మాశెట్టి వేణుగోపాల్, కోశాధికారి జిడిగం సుధాకర్, ప్రధాన కార్యదర్శి జీడిగం శ్రీనివాస్, మండలాధ్యక్షుడు బెజుగం లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షుడు బెజుగం రాజేందర్, తుమ్మలపల్లి లక్ష్మినారాయణ, జిడిగం కనకయ్య, చొక్కారపు రాజు, గోలి సతీష్, నాగబండి శివశంకర్, బెజుగం సత్తయ్య, తుమ్మలపల్లి శివకుమార్, బెజుగం రాజు, జిడిగం ప్రదీప్, జిడిగం మహేష్, నాగబండి రాజు తదితరులు పాల్గొన్నారు.।

# జగిత్యాల 8వ వార్డులో విచిత్ర డ్రైనేజ్ నిర్మాణం



**విజేత జగిత్యాల :** జగిత్యాల పట్టణంలోని మున్సిపల్ 8వ వార్డు గోత్రాల కాలనీ లో డ్రైనేజ్ నిర్మాణంలో నిర్లక్ష్యం బయటపడింది. కల్వర్టు కిందుగా వెళ్లాల్సిన డ్రైనేజ్‌ను పైభాగంలో ఏర్పాటు చేయడంతో మురుగు నీరు కల్వర్టుపై నుంచి ప్రవహిస్తోంది. చెత్త అడ్డం పడితే మురుగు నిలిచిపోతూ దుర్వాసన, అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని కాలనీవాసులు చెబుతున్నారు. కలెక్టర్ కార్యాలయానికి సమీపంలోనే ఇలాంటి పనులు జరగడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శిస్తున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# కలెక్టర్ ని కలిసేందుకు వెళ్లిన విషారదన్ మహారాజ్ ని అరెస్టు చేసిన పోలీసులు




**విజేత ఖమ్మం ప్రతినిధి :** వెలుగుమట్ల భూదాన బాధితుల న్యాయం కోసం భారీ ధర్నాను నిరవర దీక్షలను చేపట్టి ఈ రాజ్యం మెడలు వంచి ఆ వెలుగుమట్ల భూమిలోనే ఇల్లు నిర్మించేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చింది. కానీ 311మందికే అని ప్రకటించడం 101 మందికి వారి గ్రామాల్లో ఇందిరమ్మ స్కీమ్ ఇస్తామని అనటం ఇంకా 400 మంది అర్హులైన వారిని గుర్తించకపోవడం పట్ల విశారధన్ మహారాజ్ కలెక్టర్ ని కలిచేందుకు మధ్యాహ్నం ఒంటిగంటకు ఆ సమీప ప్రాంతనికి రాగానే పోలీసులు అరెస్టు చేశారు. కొణిజర్ల పోలీస్ స్టేషన్ నుండి వైరా పోలీస్ స్టేషన్కు తరలించి అక్కడ నుండి మధిర టౌన్ పోలీస్ స్టేషన్ నుండి మధిర రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించారు. విశారదన్ రాక తెలుసుకున్న కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ కలెక్టరేట్ కే రాకుండా ఉండటం అనేది సిగ్గుచేటు. మీరు ఎన్ని అరెస్టులు చేసినా ఎంత నిబంధన పెట్టినా ఈ ఉద్యమాన్ని ఈ దేశ రాజధాని ఢిల్లీ దాకా తీసుకువెళ్లిన సరే అమర నిరాహార దీక్షలు చేసైనా సరే 62 ఎకరాల భూదాన భూమిని న్యాయబద్ధంగా సాధిస్తాం. మీరు కూల్చిన 725 ఇళ్లను మీతోనే పక్కాభవనాలు అదే ప్లేస్ లో కట్టిస్తాం. అప్పటివరకు మా పోరాటం ఆగదని విషారాధన మారాజు వెల్లడించారు. ఖమ్మం ప్రాంతానికి చెందిన పోడకండి రాంబాబు బీసీ ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శిగా ఉంటూ ఈ బాధితులను ఆర్గనైజ్ చేస్తున్నాడని అతని ఇంటి చుట్టూ పోలీసులు పాహారాబెట్టి అతను అరెస్టు చేయాలని చూస్తున్నారు. రాంబాబు జోలికి వెళితే పోలీసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని అన్నారు. విశారదన్ ని వెంటనే విడుదల చేయాలని బాధితులు అతని వెంటే అన్ని స్టేషన్లకు తిరుగుతున్నారు.

# ఘనంగా ఇఫ్తార్ విందు

అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవిస్తే సమాజంలో ఐక్యత బలపడుతుంది.

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.




**విజేత, ఇబ్రహీంపట్నం :-** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఏ బ్లాక్ ముస్లిం మైనారిటీ సోదరులకు గార్డెన్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముఖ్య అతిథిగా ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి హాజరయ్యారు. పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసి వారికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రంజాన్ మాసం సహనం, సేవాభావం, సోదరభావానికి ప్రతీక అని అన్నారు. అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవంతో కలిసి జీవిస్తే సమాజంలో ఐక్యత మరింత బలపడుతుందని తెలిపారు. పేద ప్రజలకు సహాయం చేయడం, అవసరమైన వారికి చేయూత అందించడం రంజాన్ మాసం ఇచ్చే గొప్ప సందేశమని పేర్కొన్నారు. అనంతరం అక్కడి ప్రజలతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముస్లిం సోదరుల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ద

# అంబేద్కర్ విగ్రహ గద్దెను కూల్చడం దురదృష్టకరం

యువతపై నమోదు చేసిన కేసులు వెంటనే ఎత్తివేయాలి

అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అధికారులు అనుమతి ఇవ్వాలి

జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్



**విజేత గజ్వేల్ :** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అందరివాడని ఆయన విగ్రహ ఏర్పాటుతో ఎవరికి ఎలాంటి ఇబ్బంది ఉండదని జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ పేర్కొన్నారు.వర్గల్ మండలం నాచారం వద్ద అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం నిర్మించిన గద్దెను కూల్చిన ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అట్టడుగున నిలిచిన ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి వర్గాల అభ్యున్నతికి కృషి చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా చిన్న రాష్ట్రాల ఏర్పాటుతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని స్పష్టం చేయగా అదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం ఏర్పడినట్లు చెప్పారు. అయితే అందరి ఆరాధ్యదైవమైన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటును అడ్డుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా గద్దె నిర్మాణ నిర్వాహకులపై పోలీసులు కేసులు నమోదు చేయడం భావ్యం కాదని పేర్కొంటూ రహదారికి సమీపంలో విగ్రహ ఏర్పాటును స్వాగతిస్తూ సంబంధిత అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. సున్నితమైన ఇలాంటి అంశాన్ని ఏకపక్ష నిర్ణయాలతో పరిష్కరించలేరని, అన్ని వర్గాలతో చర్చించి వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ విషయంపై యంత్రాంగం ప్రజా ప్రతినిధులు త్వరితగతిన స్పందించి చర్యలు చేపట్టాలని వివరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దండుగళ్ల కిషన్ జిల్లా అధ్యక్షులు ముకద్దశీ సుధాకర్, నాచారం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీలో కనీస సౌకర్యాలు కల్పించాలి



**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ మండలం చింతగూడలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉపాధి హామీలో ముఖ ఆధారిత ఫోటో హాజరు విధానాన్ని రద్దు చేసి, పాత పద్ధతిలోనే వ్యవస్థను కొనసాగించాలని కోరారు. పని ప్రదేశాల్లో టెంట్, మంచినీరు వంటి కనీస సౌకర్యాలు లేకపోవడంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, ఫీల్డ్ అసిస్టెంట్లకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని, కూలీలకు ప్రతివారం వారి ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని, సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే వి. బి. జి రాంజీ చట్టాన్ని రద్దు చేసి, కూలీలకు పనిముట్లు అందించాలని ఆయన కోరారు.

# ఉపాధి హామీ కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం

## బిడిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



**విజేత గజ్వేల్ :** ఉపాధి హామీ కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ పిలుపునిచ్చారు.దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో సోమవారం రోజు గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని వి బి గ్రామ్ జీ చట్టాన్ని రద్దు చేయాలని సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కూలీలకు పని హక్కులను కల్పించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేయడం తగదన్నారు. చట్టబద్ధంగా కూలీల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వి బి గ్రామ్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంవత్సరంలో 60 రోజులు పని కల్పించమని, పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం 90 నుండి 60 శాతానికి నిధులు తగ్గిస్తే , వి బీ గ్రామ్ చట్టాన్ని తీసుకువచ్చారని శంకర్ ఆందోళన వ్యక్తం చేశారు. కూలీల హక్కులను రద్దు చేసే వివి గ్రామ్ చట్టాన్ని రద్దు చేసే వరకు ఉద్యమించాలని కూలీలకు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో నేటికీ కుల వివక్ష కొనసాగడం దారుణం అన్నారు. ప్రభుత్వ పథకాలను చట్టబద్ధంగా అమలు చేసుకునేందుకు మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సామాజిక సేవకురాలు మమ్మద్ సుల్తానా మాట్లాడుతూ మహిళల హక్కుల ను అడుగడుగునా అణచివేస్తున్నారని చెప్పారు. మహిళలు ఐక్యంగా పోరాటం చేయాలని చెప్పారు. పనిచేసి ఏడాది దాటుతున్న కూలీ డబ్బులు రాలేదని అనంతరావుపల్లి గ్రామ కూలీలు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు వారాల కూలి డబ్బులు రావాలని జాలిగామ కూలీలు, పనిచేసి రెండు నెలలు దాటు తున్న డబ్బులు ఇవ్వలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు వేతనాలను చెల్లించాలని గజ్వేల్ ఏపీవోను కోరారు.ఈ సదస్సులో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాయ్ సంజీవ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి ,జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు,మండల అధ్యక్షుడు చంద్రం, కనక ప్రసాద్,అనంతరావుపల్లి, బెజుగమ, జాలిగమ, సింగాటం,గ్రామ లలో ఉపాధి పథకంలో పని చేస్తున్న కూలీలు తదితరులు పాల్గొన్నారు

# మేజర్ గ్రామపంచాయతీ శివంపేటకు డంపింగ్ యార్డ్ స్థలం కేటాయించాలని గ్రామసభలో తీర్మానం!

## సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్!!

## పాలకవర్గం సభ్యులు!!!

**విజేత,శివంపేట :** శివంపేట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా శివంపేటలో గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ అధ్యక్షతన గ్రామ కార్యదర్శి రమాదేవి ఆధ్వర్యంలో సోమవారం గ్రామసభను ఏర్పాటు చేశారు. గ్రామ సభలో వివిధ రకాల సమస్యలను పరిష్కారం దిశగా గ్రామసభను ఏర్పాటు చేశారు. అందులో భాగంగా ముఖ్యంగా శివంపేటలో ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను డంపు చేసేందుకు స్థలం లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది అని మేజర్ పంచాయతీలో ఎక్కడ ప్రభుత్వ భూమి లేకపోవడంతో చెత్తను ఎక్కడ వేయాలో తెలియడం లేదని పారిశుద్ధ కార్మికులు అపోతున్నారు. స్థలం కొరత కారణంగా పూర్తిస్థాయిలో చెత్త సేకరణ నిలిచిపోతుంది అని తెలంగాణ బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలనే సంకల్పంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇండ్ల నుంచి సేకరణ కోసం ట్రాక్టర్లు ఏర్పాటు చేశారు. డంప్ యార్డ్ లేకపోవడంతో చెత్త సేకరణ జరగక పరిశుద్ధ లోపం ఏర్పడే ఆస్కారం ఉందని, దీంతో గ్రామ ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానిక సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసు గారి మల్లేష్ మరియు గ్రామ పంచాయతీ పాలకవర్గం సభ్యులు గ్రామ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామపంచాయతీకి డంపింగ్ యార్డ్ స్థలం కేటాయించాలని, వివాదం లేని ప్రభుత్వ భూమి కేటాయించగలరని శివంపేట ఎమ్మార్వో కమలాద్రి చారి కి వినతి పత్రం సమర్పించినామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆర్డిఓ దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు. డంపే అడుగు స్థలం కేటాయించకపోతే తాహసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని అన్నారు. అలాగే బెల్ట్ షాపులు తొలగించాలని, ఆర్ఎంపీ డాక్టర్లు స్థానికంగా ఉండాలని పలు అంశాలపై గ్రామ సభలో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మియ్యడి ముత్యాలు, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్, కొవ్వూరి యాదగిరి,శేరిపల్లి నరేష్, కిషన్, అధికారులు,గ్రామస్తులు తదితరులు ఉన్నారు.



# యుద్ధాల సాకుతో నిత్యవసరాల ధరల పెంపు: పేదవాడిపై మోయలేని భారం



## రఘునాథపల్లిలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ నిరసన

**విజేత :రఘునాథపల్లి:** అంతర్జాతీయంగా ఇరాన్, ఇజ్రాయెల్, అమెరికా మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణాన్ని సాకుగా చూపి నిత్యవసర సరుకుల ధరలను పెంచడం సామాన్యుడికి శాపంగా మారిందని సిపిఐ మండల కార్యదర్శి కావటి యాదగిరి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలో సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.

**ఈ సందర్భంగా కావటి యాదగిరి మాట్లాడుతూ..**

ఆకాశాన్నంటుతున్న ధరలు: యుద్ధాల వల్ల రవాణా వ్యవస్థ దెబ్బతిని, నిత్యవసర సరుకులతో పాటు వంట గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సామాన్య, మధ్యతరగతి ప్రజల జీవనాన్ని ఛిన్నాభిన్నం చేస్తోందని అన్నారు.

గ్యాస్ కొరత: ఇప్పటికే గ్యాస్ ధరలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు మార్కెట్లో సిలిండర్లు దొరకక వినియోగదారులు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు.

పభుత్వాల బాధ్యత: యుద్ధ ప్రభావం వల్ల ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ధరలను అదుపులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిత్యవసరాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.

**పాల్గొన్న నాయకులు:**

ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ మండల సహ కార్యదర్శి కందుకూరి మల్లేశం, పసుల దానేలు, జెనిగల అంజయ్య, ముప్పిడి ఎల్లయ్య, గుడ్ల మురళి, భాషపాక ఏలియా, కృపానందం, గుండె సుధాకర్, శ్రీకాంత్, వేల్పుల ప్రవీణ్, గొంగళ్ల వెంకటయ్య, పండుగ మల్లేశం, చేపూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడి లో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో ధర్నా

**విజేత :చిగురుమామిడి :** చిగురుమామిడి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పెరిగిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని సిపిఐ శ్రేణులు ధర్నా నిర్వహించారు.ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ బాంబు దాడులను కేంద్ర బిజెపి ప్రభుత్వం ఖండించాలని,ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మౌనం వీడాలని సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అందే స్వామి,సీపీఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డిలు తెలిపారు.సిపిఐ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కరీంనగర్ జిల్లా గ్యాస్ కృత్రిమ కొరత లేకుండా చూడాలని డిమాండ్ చేస్తూ కాళీ సిలిండర్ లతో ధర్నా,రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ బాంబు దాడులను తీవ్రంగా ఖండిస్తూ,కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యం వల్ల పెరిగిన వంటగ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు.పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో గ్యాస్ సరఫరా తగ్గి, ధరలు సామాన్యుడికి భారంగా మారాయని నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపాలని,యుద్ధ వాతావరణం పేరుతో కేంద్రం పెట్రోలియం ఉత్పత్తులు,గ్యాస్ ధరలను విపరీతంగా పెంచుతుందని మండిపడ్డారు.గ్యాస్ కొరతను నివారించి,పాత ధరలకే సిలిండర్లను అందించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విడ్డూరంగా గ్యాస్ గోదాముల వద్ద ప్రజలు క్యూలో ఉంటూ నానా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. హోటల్,హాస్టల్లో గ్యాస్ లేక నానా ఇబ్బందులు పడుతున్నారని వారు గుర్తు చేశారు.యుద్ధలతో ప్రాణ నష్టం జరుగుతుందని,దీంతో సామాన్యుడు పై పెనుబారం పడుతుందని చెప్పారు.సిపిఐ నాయకులు రోడ్డుపై రాస్తారోకో చేయడంతో పెద్ద ఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.ఎస్.ఐ పృథ్విధర్ గౌడ్ ఆధ్వర్యంలో అక్కడికి చేరుకొని సిపిఐ నాయకులతో మాట్లాడి రాస్తారోకోను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గోలి బాపురెడ్డి,మాజీ సింగిల్ విండో డైరెక్టర్లు చాడ శ్రీధర్ రెడ్డి, ముద్రకోల రాజయ్య,నాయకులు గూడెం లక్ష్మి, అందే చిన్నస్వామి,రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు





తూప్రాన్ డిఎల్పిఓ యాదయ్య!!

# ఫిర్యాదు పై దర్యాప్తు చేపట్టిన డిఎల్పిఓ యాదయ్య!

**విజేత, శివంపేట :** శివ్వంపేట మండలం గూడూరులో ఒకటవ వార్డులో పోటీ చేసిన అభ్యర్థి శ్రీకాంత్ ఇచ్చిన ఫిర్యాదు పై స్పందించి సోమవారం విచారణ చేపట్టారు. తూప్రాన్ డిఎల్పిఓ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో బీఆర్ఎస్ తరపున శ్రీకాంత్ పోటీ చేయగా, కాంగ్రెస్ పార్టీ తరఫున యాదగిరి యాదవ్ పోటీ చేసి గెలుపొందాడు. అయితే, యాదగిరి యాదవ్ సివిల్ కాంట్రాక్టర్ గా విధులు నిర్వహిస్తూనే గూడూరు గ్రామపంచాయతీకి ఒకటో వార్డు సభ్యునిగా పోటీ చేశాడు. దీంతో ఓటమి చెందిన అభ్యర్థి శ్రీకాంత్ కాంట్రాక్టర్గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ ను అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ అప్పటి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఫిర్యాదు చేశాడు. దీంతో స్పందించిన అధికారులు సోమవారం విచారణ చేపట్టారు. ఇదే విషయమై డిఎల్పిఓ యాదయ్య వివరణ కోరగా గూడూరు ఒకటవ వార్డు సభ్యుని గా గెలుపొంది యాదయ్య యాదవ్ పైవిచారణ కొనసాగుతుందని, పూర్తి ఆధారాలు సేకరించిన తర్వాత తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని డిఎల్పి యాదయ్య సోమవారం మీడియా సమావేశంలో తెలిపారు.

**ఫిర్యాదు దారునికి బెదిరింపులు:-**

సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న యాదగిరి యాదవ్ పై శ్రీకాంత్ ఫిర్యాదు చేయడంతో, యాదగిరి యాదవ్ తో పాటు అతని అనుచరులు కక్షగట్టి, శ్రీకాంత్ దారి మధ్యలో దొరికించుకొని మాపైనే కంప్లైంట్ చేస్తావా, నీ అంతు చూస్తాం, చంపేస్తాం అని బెదిరించారు. దీంతో శ్రీకాంత్ యాదగిరి యాదవ్ వల్ల తనకు ప్రాణభయం ఉందని, తనకు రక్షణ కల్పించడంతోపాటు, అక్రమ మార్గంలో గెలుపొందిన యాదగిరి యాదవ్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.

# ముందస్తు బుకింగ్ చేసుకున్నా దక్కని యూరియా: గ్రోమోర్ యాజమాన్యంపై రైతుల ఆగ్రహం

**విజేత, ములకలపల్లి :** మండల కేంద్రంలోని గ్రోమోర్ సెంటర్‌లో యూరియా నిల్వల విషయంలో రైతులకు, యాజమాన్యానికి మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం చోటుచేసుకుంది. డబ్బులు చెల్లించి ముందస్తుగా బుకింగ్ చేసుకున్నప్పటికీ, "యూరియా లేదు" అని యాజమాన్యం సమాధానం చెప్పడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత సాగు సీజన్‌లో యూరియాకు డిమాండ్ పెరగడంతో, ములకలపల్లి పరిసర ప్రాంత రైతులు సకాలంలో ఎరువులు అందుతాయనే నమ్మకంతో స్థానిక గ్రోమోర్ కేంద్రంలో తమకు కావాల్సిన యూరియా కట్టలను ముందే బుక్ చేసుకున్నారు. అయితే, స్టాక్ వచ్చిన సమాచారంతో కేంద్రానికి చేరుకున్న రైతులకు యాజమాన్యం షాకిచ్చింది. యూరియా నిల్వలు లేదని, బుకింగ్ చేసుకున్న వారికి కూడా ఇవ్వలేదు దీంతో.బుకింగ్ చేసుకున్న రైతులకు వెంటనే యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని ములకలపల్లి మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ కరటూరి కృష్ణ, కాంగ్రెస్ నాయకులు సురభి వెల్కమ్ వెంకటేష్ గుంట్రు సాయి మేకల నరి రైతులు.కోరారు.



# దుండిగల్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో తాగునీటి సమస్యకు పరిష్కారం



**విజేత, దుండిగల్ :-** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ గండిమైసమ్మ 294 డివిజన్‌లోని డబుల్ బెడ్‌రూమ్ సముదాయంలో నెలకొన్న తాగునీటి సమస్యపై కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు, బీకేఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు బొంగునూరి కిషోర్ రెడ్డిని కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. ముఖ్యంగా తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో వెంటనే స్పందించిన కిషోర్ రెడ్డి బీకేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోర్ వేయించి కాలనీ ప్రజలకు తాగునీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు.తాగునీటి సమస్యకు త్వరితగతిన పరిష్కారం కల్పించినందుకు కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తూ కిషోర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో దుండిగల్ మాజీ సర్పంచ్ కావలి గణేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ.ఆర్. సాదు యాదవ్, డబుల్ బెడ్‌రూమ్ జనరల్ సెక్రటరీ నాగేష్, సంతోష్, పాషా, భాస్కర్‌తో పాటు కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు, మహిళల భద్రతపై షీ టీం అవగాహన కార్యక్రమం



**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో షీ టీం ఆధ్వర్యంలో బాలికలు, మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం ఇన్చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, ఆపద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డయల్ 100 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు, ఈవ్ టీజింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వేధింపులు ఎదురైనా వెంటనే సమాచారం ఇవ్వాలని, సమస్యలు ఎదురైతే కాగజ్ నగర్ షీ టీం నంబర్ 8712670565 కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్పో సిరి, ఉపాధ్యాయులు, షీ టీం సభ్యులు బి. రమాదేవి, శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు.

# 4వ వార్డు బస్తీలో కరెంట్ సమస్య పరిష్కరించాలి




**విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి మున్సిపాలిటీలోని 4వ వార్డు బెల్లంపల్లి బస్తీలో విద్యుత్ సమస్యను తక్షణమే పరిష్కరించాలని వార్డు కౌన్సిలర్ ఈట కమల మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేశారు.బస్తీలో ప్రస్తుతం సింగరేణి విద్యుత్ లైన్లు ఉన్నప్పటికీ, కనీసం వీధి దీపాలు కూడా ఏర్పాటు చేయలేదని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా సింగరేణి యాజమాన్యం కరెంట్ తొలగిస్తామని ప్రజలను హెచ్చరిస్తున్నారని తెలిపారు. దీంతో బస్తీ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్ ద్వారా టీజీఎన్‌పీడీసీఎల్ అధికారులతో చర్చించి, ప్రభుత్వ విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి కొత్త విద్యుత్ లైన్ వేయాలని, వాటికి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కమల కోరారు. దీంతో బస్తీ ప్రజలకు శాశ్వతంగా విద్యుత్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆమె తెలిపారు. బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** సమగ్ర శిక్షలో పనిచేస్తున్న ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని టీఎస్ యూటీఎఫ్ (టిఎస్ యూ టిఎఫ్) మండల అధ్యక్షుడు బాలకృష్ణ, కార్యదర్శి మహేష్ డిమాండ్ చేశారు. ఉద్యోగులకు హెల్త్ కార్డులు మంజూరు చేసి నగదు రహిత వైద్యం అందించాలని, గత ఏడాది సమ్మె కాలపు వేతనాన్ని తక్షణమే విడుదల చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# రామాలయం అభివృద్ధికి ఆర్థిక చేయూత



**విజేత, గణపురం :** గణపురం మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన కాకతీయుల కాలం నాటిశ్రీపట్టాభిసీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఆలయంలో అర్చకు శ్రీ గోవర్ధన శ్రీనివాసచార్యులు ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు.పూజ అనంతరం వర్ధన్నపేట వాస్తవ్యులు శ్రీ బుజ్జా సురేందర్ టీచర్ వారి మిత్రుడు ఇరుకుల్లా శ్రీనివాస్( అమెరికా) అభివృద్ధిలో భాగంగా శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి అభివృద్ధిలో భాగంగా రూపాయలు10116 ను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్, మూలా శ్రీనివాస్ గౌడ్,బటిక స్వామి,మాదాసు అర్జున్ ,మాదాసు మొగిలి,బూర రాజగోపాల్ మోటపోతుల రాజన్న గౌడ్,పాండవుల భద్రయ్య, దయ్యాల భద్రయ్య, ఉయ్యాల బిక్షపతి,గోరంట్ల రాజన్న గుప్తా పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు వితరణ చేసిన ఉపాధ్యాయులు

## సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ



**విజేత, ములకలపల్లి :** మండల పరిధిలో ముకమామిడి పంచాయతీలో ఎంపియుపిఎస్ గుట్టగూడెం పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్,గ్లాస్ లు మరియు ఏడవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్ వితరణ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి చేతులు మీదుగా పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి మాట్లాడుతూ. పాఠశాల ఉపాధ్యాయులందరూ కలిసి విద్యార్థులకు ప్లేట్స్ గ్లాసులు మరియు జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేయడం చాలా సంతోషమని. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చక్కటి చదువులను చెప్పే ఉపాధ్యాయులు ఉన్నారని. విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గూగులోతు బద్రు నాయక్ పాఠశాల యొక్క సమస్యలను స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. పాఠశాల ఆవరణలో పెద్ద చెట్లు ఉండడంవల్ల వాటి కొమ్మలు విరిగి కింద పడుతున్నాయని,ఆ కొమ్మలు పిల్లల మీద పడే ప్రమాదం ఉందని,పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మాణం చేయాలని,మన ఊరు మనబడి కార్యక్రమంలో పనులు ఆగిపోయాయని,పాఠశాల ఆవరణలో గ్రావెల్ మట్టి పొయ్యాలని,వర్షాకాలం పాఠశాల ఆవరణ మొత్తం వర్షపు నీటితో నిండి పోతుందని తెలిపారు. సమస్యలను తెలుసుకున్న సర్పంచ్ సానుకూలంగా స్పందించి సమస్యలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత వరకు పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పాఠశాల బృందం స్థానిక సర్పంచ్ కోర్సా ఆదిలక్ష్మి రామకృష్ణ దంపతులను శాలువా తో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు గూగులోతు బద్రు ఉపాధ్యాయులు కీసర రాంబాబు బట్టు లక్ష్మణ్ ఆంగోత్ శ్రీను గుగులోతు కృష్ణ వాడే రామచంద్రు మరియు నవభూమి రిపోర్టర్ ఆర్కే ప్రజా గొంతుక రిపోర్టర్ గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల వేతనాలు చెల్లించాలి





**విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** మిషన్ భగీరథ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐటియూసి ఆధ్వర్యంలో కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ.. నెలల తరబడి జీతాలు రాకపోవడంతో కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయిలు చెల్లించాలని కోరారు.

# ఎన్నికల హామీలను అమలుచేయాలి...

## ఆవుల శ్రీనివాస్



**విజేత,తరిగొప్పుల :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలుచేయలేదని, వెంటనే సీఎం రేవంత్రెడ్డి ప్రతీ ఒక్క హామీని తక్షణమే అమలుచేయాలని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దారు వినతిపత్రం అందజేశారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు పింఛన్స్, తులం బంగారం, రైతు భరోసా తదితర హామీలను అమలుచేయడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏదెల్లి రాంనర్సింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, కొన్నె రాజు, భూక్య శ్రీకాంత్, జొన్నగోని రాజు, పబ్బోజు రాంబ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.


# నీటి కుంటలో పడి గొర్లకాపరి మృతి...

## తరిగొప్పుల:



ప్రమాదవశాత్తు కుంటలో పడి గొర్రెల కాపరి మృతిచెందాడు. ఈ సంఘటన సోమవారం మండలంలో చోటు చేసుకుంది. కుటుంబసభ్యులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చిల్పూర్ మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పిట్టల వెంకటయ్య(60) జీవాలను పెంచుతూ జీవనోపాధి పొందుతున్నాడు. కాగా సోమవారం తరిగొప్పుల మండలకేంద్రం శివారులోని కొయ్యడొల్ల కుంటలో జీవాలకు నీరుతాగేందుకు తీసుకెళ్లగా అందులో కొన్ని జీవాలు కుంటలోకి వెళ్లాయి. దీంతో వాటిని బయటకి వెళ్లగొట్టేందుకు వెంకటయ్య కుంటలోకి దిగాడు. ఈ క్రమంలో కుంటలో లోతైన గుంతలు ఉండడంతో ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. కొద్ది దూరంలో ఉన్న మరొక గొర్ల కాపరి గమనించి వచ్చేలోపే కుంట లోతుగా ఉండడంతో పిట్టల వెంకటయ్య నీట మునిగి మృతిచెందాడు. కుటుంబసభ్యులకు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న సీఐ అబ్బయ్య సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది, గజ ఈతగాళ్లతో మృతదేహం కోసం గాలింపుచర్యలు చేపట్టారు. ప్రమాద స్థలాన్ని ఆర్పి ఆంద్రయ్య పరిశీలించారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి






**విజేత,రాయికోడ్ :** అనుమానాస్పద స్థితిలో తీవ్ర రక్తస్రావం అయ్యి వ్యక్తి మృతి సంఘటన సోమవారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం మహ్మదాపూర్ నుండి నల్లంపల్లి గ్రామానికి వెళ్లే మార్గ మధ్యలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటక బీదర్ జిల్లా అష్టూర్ గుమ్మా కు చెందిన సమీర్ పాషా(26) గుర్తు తెలియని వాహనం ఢీకొనడం వలన లేక తన ద్విచక్ర వాహనంపై నుండి పడడం వలన మృతి చెందడా అనే కోణంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని మరియు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించమని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా వెంటనే విడుదల చేయాలి

## అఖిలభారత ఐక్య రైతు సంఘం డిమాండ్



**విజేత, ములకలపల్లి :** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ములకలపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి వెంటనే రైతు భరోసా ఇవ్వాలని,మొక్కజొన్న,ఎర్రజొన్న అన్ని రకాల పంటలకు ఎంఎస్పి మద్దతు అమలు చేయాలని పోడు సాగు చేసుకుంటున్న రైతుల అందరికీ పోడు పట్టాలు ఇవ్వాలని. పోడు సాగుదారులపై అధికారుల దాడులను నిలిపివేయాలని తదితర పంటలకు కనీస మద్దతు ధరల అమలుచేయాలనీ తదితర డిమాండ్స్ తో ములకలపల్లి మండల ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్ తో కూడిన ఎమ్మార్వో భాగ్యలక్ష్మి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్ మాట్లాడుతూ. దేశంలోనూ రాష్ట్రంలోనూ రైతాంగం బ్రతుకులు రోజురోజుకూ కష్టతరంగా మారుతున్నాయి. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు సకాలంలో స్పందించడంలో విఫలమవుతున్నాయని దీనివల్ల రైతులు మరింత ఆర్థిక ఇబ్బందుల్లో పడుతున్నారు. ఈ నేపథ్యంలో రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి అఖిల భారత ఐక్య రైతు సంఘం తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతాంగానికి రైతు భరోసా పెంచి ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి అవసరమైన సమయంలో రైతు భరోసా అందక పంటల పెట్టుబడులకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈనాటి వరకు కూడా ఇవ్వకపోగా మాటల గారడీ తో రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రులు మోసం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఇప్పటికైనా రైతు భరోసా రైతు బంధు విడుదల చేయాలని అన్నారు. వర్షాకాలం సీజన్ ముగిసి యాసంగి(రభీ) సీజన్ ప్రారంభమై అర్ధకాలం గడిచింది. రైతులు భూములు చదును చేయడం,విత్తనాలు కొనుగోలు చేయడం,ఎరువులు వేసుకోవడం వంటి పనుల కోసం పెద్ద మొత్తంలో పెట్టుబడులు అప్పులు చేసి పెడుతున్నారని అయితే ఈ సీజన్కు సంబంధించిన రైతు భరోసా (రైతు బంధు) ఇప్పటివరకు విడుదల కాలేదని దీనివల్ల రైతులు అప్పుల పాలై తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని అన్నారు. ప్రస్తుతం మొక్కజొన్న కు రూ 2400 కనీస మద్దతు ధర ప్రకటించినప్పటికీ మార్కెట్లో రూ 1600 నుండి రూ. 1700 వరకు మాత్రమే ధర లభిస్తోంది. దీనివల్ల రైతులు దాదాపు రూ 1000 వరకు నష్టపోతున్నారు. అలాగే ఎర్రజొన్నలకు కూడా ప్రకటించిన కనీస మద్దతు ధర అమలు కావడం లేదు. మార్కెట్లో రైతులకు రూ 3300 వరకు కూడా సరైన ధర లభించడం లేదు. దీనివల్ల రైతాంగం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. కాబట్టి పై పేర్కొన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని రైతులకు తక్షణమే న్యాయం జరిగే విధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా అఖిల భారత ఐక్య రైతు సంఘం,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డిమాండ్ చేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సంయుక్త మండల కార్యదర్శి కోర్సా రామకృష్ణ,రచన్నగూడెం సర్పంచ్ మడకం విజయ,రైతు సంఘం డివిజన్ కార్యదర్శి నకిరేకంటి నాగేశ్వరరావు,కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి శాస్త్ర బోయిన వెంకటేశ్వర్లు,ముకేశ్ రావు,గడ్డం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# రైతన్నలు మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు

## తాడేరులో రైతన్న నీకోసం" కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు, కలెక్టర్ నాగరాణి...



**విజేత,భీమవరం :** రైతన్నల ప్రయోజనాలను కాపాడుతూ మరింత ఆర్థిక అభివృద్ధిని సాధించే దిశగా ప్రభుత్వం నిరంతరాయ చర్యలు చేపట్టిందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. భీమవరం మండలం తాడేరు గ్రామంలో వీరభద్ర స్వామి దేవాలయం వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో "రైతన్న నీకోసం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో కార్యక్రమాలను చేస్తున్నారని, దీనిలో భాగంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన ప్రతి ఒక్క రైతు ఖాతాలో మూడు విడతలుగా రూ 20 వేలను పెట్టుబడి సాయంగా జమ చేయడం జరిగిందన్నారు. పోలవరం పూర్తి అయితే మూడు పంటలు పండించుకునే అవకాశంతో పాటు పంట భూముల విలువ కూడా పెరుగుతాయన్నారు. మార్కెట్లో డిమాండ్ ఆధారిత పంటలు, సన్న రకాలను పండించాలని సూచించారు. మన జిల్లాలో పండించేది ఎక్కువగా ఎగుమతికి వెళ్తుందని, స్థానిక ప్రజలు వినియోగించే రైతులను మాత్రమే పండించాలని సూచించారు. జిల్లాలోని పంట భూములకు అనువైన సన్న రకాలను పండించడానికి వ్యవసాయ శాఖ పూర్తి సహకారం అందించాలని అన్నారు. రైతులకు మేలు జరిగే విధంగా పుంత రోడ్లను మార్కెట్ యార్డ్స్ ద్వారా నిర్మించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వారి ఆదేశాల మేరకు పుంత రోడ్ల నిర్మాణాలు జరుగుతాయని, జిల్లాలో సాగునీరు పారుదలలో ఇబ్బంది కారణంగా పొలాలు దెబ్బతింటున్నాయని, కాలువలు, డ్రెయిన్ లు పూడికతీత పనులు, సీమౌత్ డ్రగ్జింగ్ పనులు, ఉప్పుటేరు ప్రక్షాళన పనులను చేయాలని రాష్ట్ర మంత్రితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి వివరించడం జరిగిందన్నారు. వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. నాన్ ఆక్వా జోన్లో కూడా విద్యుత్ సబ్సిడీ పై అసెంబ్లీలో మాట్లాడడం జరిగిందని, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ముందుకు వస్తే సబ్సిడీతో మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ రైతులు సాంకేతికను అందిపుచ్చుకుని పెట్టుబడిని తగ్గించుకోవాలని, డ్రోన్ వినియోగంతో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందవచ్చునని అన్నారు. ప్రభుత్వం 6 రోజులపాటు రైతన్న నీకోసం కార్యక్రమాన్ని చేపట్టడానికి నిర్దేశించిందని, 16,17,18, 23,24,25 తేదీలలో వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య శాఖల అధికారులు, సిబ్బంది జిల్లాలోని ప్రతి రైతు ఇంటికి వెళ్ళి రైతు ప్రయోజనాలను, వ్యవసాయంలో సాంకేతికత జోడింపు, పంట మార్పిడి ప్రయోజనాలు, రైతు యాప్ ప్రయోజనాలు, తదితర అంశాలపై రైతులకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రతి రైతు తప్పనిసరిగా రైతు యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వినియోగించేలా వివిఎలు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కరపత్రాన్ని ఆవిష్కరించారు. అధికారులు, గ్రామస్తులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# ఆల్ ది బెస్ట్ ..టెన్షన్ పడొద్దు .. ప్రశాంతంగా పరీక్షలు రాయండి .. ఎమ్మెల్యే అంజిబాబు...

**విజేత, భీమవరం ;** పబ్లిక్ పరీక్షల వేళ విద్యార్థులు టెన్షన్ పడొద్దని .. పరీక్ష కేంద్రానికి ముందుగానే వెళ్లి మనసుని ప్రశాంతంగా ఉంచుకుని పరీక్షలు బాగా రాయండి .. మీ అందరికి ఆల్ ది బెస్ట్ అని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఏడాదిపాటు నిద్రపోకుండా చదివిన మీ కష్టాన్ని ప్రతిబింబించేలా ప్రతి ప్రశ్నకు నైపుణ్యంతో జవాబు రాయాలని అన్నారు. ప్రతి రోజు రాత్రిపూట 10 గంటల దాక చదవండి .. తెల్లవారు ఝామున 4.30 లకు నిద్రలేవండి .. మనసులో ఆందోళన లేక ప్రశాంతంగా వుండండి .. ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానివ్వకండి ... పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి. ఉదయం 8.30 కల్లా దూరం వారు, 8.45 కల్లా దగ్గర వారు పరీక్షకు బయలుదేరండి. 8:30 నుండి తొమ్మిదిన్నర వరకు గంట సేపు ఎవరితో మాట్లాడకండి .. 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోండి. తోటి విద్యార్థులతో మాట్లాడకండి .. ప్రశాంతం గా పరీక్ష హాలు లోకి చిరునవ్వుతోవెళ్ళండి ఉపాధ్యాయులు (ఇన్విలాటిర్) చెప్పే సూచనలు గమనించండి .. జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి .. ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి .. బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి. తప్పులు,కొట్టివేతలు లేకుండా వ్రాయండి .. రాసేటప్పుడు ప్రశ్న నెంబరు సెక్షన్ రాయండి .. జవాబు అవ్వగానే గీత కొట్టండి. మరొక ప్రశ్నకు ఉపక్రమించండి. ముందు అన్ని తెలిసిన ప్రశ్నలు తప్పులు లేకుండా వ్రాయండి. గుర్తు రాకపోతే చిరునవ్వుతో మూడుసార్లు ఊపిరి పూర్తిగా పీల్చుకొని వదలండి స్ట్రెస్ మొత్తం వెళ్ళిపోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి.. చివరి 15 నిముషాలు వ్రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.. తప్పులు, ప్రశ్న నెంబర్లు సరి చూడండి. మ్యాప్,గ్రాఫ్ బుక్లెట్ తర్వాత దారంతో కట్టండి .. వార్నింగ్ బెల్ కొట్టినా లేవకండి. అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి... చక్కని జయాన్ని అందుకుని – అమ్మ, నాన్న, మీ ఉపాధ్యాయుల ఆకాంక్షలను నెరవేర్చండి.



# ప్రశిక్షణ తో ఉత్తమ నాయకత్వ లక్షణాలు



**విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో :** ప్రశిక్షణ కార్యక్రమాల ను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉత్తమ నాయకత్వ లక్షణాలను పెంపొందించు కొనిఎందరో కార్యకర్తలు మంచి నాయకులు గా రూపు దిద్దుకున్నారని పలువురు బీజేపీ నేతలు పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయం లో సోమవారం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను అధ్యక్షతన దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేశారు. ప్రశిక్షణ జిల్లా కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి, ప్రధాని నరేంద్ర మోడీ, పైడికొండల మాణిక్యాలరావు ఇటువంటి ప్రచక్షణా కార్యక్రమాల ద్వారా నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా మంత్రులుగా ప్రధాన మంత్రులుగా ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. కార్యకర్తలు ప్రశిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, ప్రశిక్షణకు కావలసిన ఏర్పాట్లకు అందరూ సహకరించాలని కోరారు. బిజెపి జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యు లు కర్రి ప్రభాకర బాలాజీ మాట్లాడుతూ భారతీయ జనసంఘ పేరిట ఆవిర్భవించిన పార్టీ దేశ అభ్యున్నతి కోసం పాటుపడిందన్నారు. ఎందరో కార్యకర్తలను ఉన్నత నాయకులుగా అత్యున్నత స్థాయికి వేయించి తీర్చిదిద్దారన్నారు. యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల మాట్లాడుతూ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహాభి యాన్ కార్యక్రమంలో అందరూ పాల్గొని మంచి నాయకులుగా ఎదిగేందుకు ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా మీడియా ఇన్చార్జ్ సోమేశ్వరరావు మాట్లాడుతూ ప్రశిక్షణ లో వివిధ అంశాలను ప్రస్తావించారు. కార్యకర్తలు నుంచి నాయకులు వరకు ఈ శిక్షణ సద్వినియోగం చేసుకునేలా చూడాలన్నారు. ఇందుకు కమిటీకి సహకరించాలని కోరారు. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు తాడాల సూర్యకుమారి,ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు,ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు సంగీతం శేషగిరి, ప్రధాన కార్యదర్శి పడాల కావ్య రెడ్డి,ఈతకోట తాతాజీ, సింధు గట్టిం,ప్రశిక్షణ ఇంచార్జీలు గట్టిం మాణిక్యాల రావు, నరిసే సోమేశ్వర రావు,పాటే నాగేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వర రావు, కర్రి ప్రభాకర బాలాజీ,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు,ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకులు సింగం జగపతి రామయ్య,యువమోర్చ జిల్లా అధ్యక్షులు పత్స గోపాల కృష్ణ పాల్గొన్నారు.

# 10 వ వార్షికోత్సవం జరుపుకున్న గోపాలపట్నం కళాసేవ పీఠం



**విజేత గోపాలపట్నం:** సంస్థలు పెడుతుంటారు,ఆశయాలను మధ్యలోనే గాలికి వదిలేస్తారు కానీ ఈ కళా సేవ పీఠం 10 సంవత్సరాలు క్రితం ఏ ఆశయాల కోసమైతే ఏర్పాటు చేశారో నేటికీ అదే ఆశయంతో పనిచేస్తూ సిద్ధాంతాలకు కట్టుబడి ఎవ్వరి నుండి ఏది ఆశించకుండా మన సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి చేస్తున్న కళాపీఠం నేటికీ పది వసంతాలు పూర్తి చేయడం ఎంతో అభినందనీయం అన్నారు బెహరా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ బెహరా భాస్కరరావు,గత పదిసంవత్సరాల క్రితం చిన్న మొక్క గా మొదలై నేడు మహా వృక్షమై కళా సేవా రంగంలో అలరారుతుంది గోపాలపట్నం కళా సేవా పీఠం, సామాజిక కార్యకర్త నందవరపు సోములు వ్యవస్థాపక అధ్యక్షుడు గా పురుడు పోసుకున్న ఈ కళాపీఠం నేటికి పది వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవం ను గోపాలపట్నం కుమారీ కళ్యాణమండపంలొ ఆదివారం ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా గా హాజరయిన బెహరా భాస్కరరావు మాట్లాడుతూ నాడు పది మందితో ఏర్పడిన ఈ సంస్థ నేడు వంద మందికి పైగా సభ్యులు ఉన్నారంటే ఈ కళా పీఠం నడిపించు విధానం, గొప్పతనం తెలుస్తుందని,జిల్లాలోనే కాదు రాష్ట్రంలోనే ఇలాంటి కళా సేవ పీఠం లాంటి సంస్థలు అరుదుగా ఉంటాయని అన్నారు,విశిష్ట అతిథిగా విచ్చేసిన మాజీ డిప్యూటీ మేయర్ జియాని శ్రీధర్ మాట్లాడుతూ ఊరు బాగుంటే దేశం బాగుంటుంది అనే సిద్ధాంతం ఈ కళా పీఠం అవలంబించడం ఎంతో ఆనందంగా ఉంది, అన్నారు ,గోపాలపట్నం పరిసర ప్రాంతాల్లో అనేక రంగాల్లో అద్భుత ప్రతిభ కలిగిన అనేకమంది కళాకారులు ఉన్నారన్నది ఈ పీఠం ద్వారా తెలుస్తుందని మట్టిలో మాణిక్యాలను వెలికి తీసినట్టు ప్రతిభ ఉండి గుర్తింపు లేని కళాకారులను ఒక వేదిక పైకి తీసుకొని వచ్చి వారిని సమాజం గుర్తించే విధంగా వారి ప్రతిభకు తగు గౌరవ మర్యాదలు ఇస్తూ వారికి సన్మాన సత్కారాలు చేస్తుంది ఈ కళా సేవ పీఠం అన్నారు ,ఎలాంటి లాభాపేక్ష లేకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం వలన కళాకారులకు కళలల పట్ల మరింత ఉత్సాహంతో వారు ఆయా రంగాల్లో రాణించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ఇలాంటి సంస్థను స్థాపించి దిగ్విజయంగా 10 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ సంస్థ సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు,సభకు అధ్యక్షత వహించిన కళా సేవా పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కళలలకు పూర్వ వైభవం తీసుకురావలసిన గురుతర బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు,గౌరవాధ్యక్షులు లిచందు సుబ్బారావు ప్రసంగిస్తూ నేటి యువత పాశ్చాత్య పోకడలకు ప్రాధాన్యమిస్తూ వాటి పట్ల ఆకర్షితులై మన సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను నిర్లక్ష్యం చేస్తున్నారని ఈ పరిస్థితి మారాలని, మన సంస్కృతి సాంప్రదాయాలు, కళలకు పూర్వ వైభవం తీసుకురావాలన్నారు, అధ్యక్షులు గోరపల్లి బంగారాజు ప్రసంగిస్తూ నేటి సమాజంలో కళా సంస్థల పట్ల, కళాకారుల పట్ల గౌరవం పెంపొందించేందుకు కళా సేవ పీఠం కృషి చేస్తుందని , అలాగే విద్యార్థి దశ నుండి బాలబాలికలను మన సంస్కృతి, సాంప్రదాయాల కళలలపట్ల ఆసక్తి పెరిగేటట్లు వారిని ప్రోత్సహించడం జరుగుతుందని అన్నారు, మాజీ అధ్యక్షులు గోరకల రామదాసు ప్రసంగిస్తూ ఈ సంస్థ స్వచ్ఛందంగా కార్యక్రమాలు నిర్వహిస్తుంది బయట వ్యక్తుల నుండి గాని వివిధ సంస్థల నుండి గాని ఎలాంటి ఆర్థిక సహాయం తీసుకోకుండా 10 సంవత్సరాలుగా కళా సేవాపీఠం కార్యక్రమాలు నిర్వహించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది ఒక్క రూపాయి కూడా బయట వ్యక్తుల నుండి తీసుకోకుండా పది సంవత్సరాలుగా కార్యక్రమాలు నిర్వహించడం జిల్లాలోనే ఓ ప్రత్యేకమైన సంస్థగా గౌరవాన్ని పొందిందని అన్నారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు శ్రీనివాసరావు ప్రసంగిస్తూ కళా సేవ పీఠం సేవా కార్యక్రమాలతో పాటు సామాజిక చైతన్య కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం మొక్కల పంపిణీ కార్యక్రమం నిషేధిత ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు, ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు,ప్రధాన కార్యదర్శి లికొంత నూకరాజేశ్వరరావు ప్రసంగిస్తూ గత పది సంవత్సరాలుగా కళా సేవ పీఠం ద్వారా విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని కార్యక్రమాలు నిర్వహణకు గోపాలపట్నంలో సరియైన భవనం లేకపోవడం ఇబ్బందిగా ఉంది ఈ విషయంలో ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించి గోపాలపట్నంలో ఒక కళా భవనాన్ని నిర్మించినట్లయితే అందరికీ ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు, ఈ సందర్భంగా ఎం. ఎన్. వి. శ్రీనివాస్, వల్లూరి జగదీష్ చంద్రశేఖర్, భాస్కర్ పాణిగ్రహి, కంపర కోటేశ్వరరావు, ఖ.నా. =.కిషోర్, ముదపాక శివ సత్యనారాయణ, బి రమేష్, చింత దుర్గా మల్లేశ్వర ప్రసాద్, ఏ. విశ్వేశ్వరరావు,చీ. మల్లికా చౌదరి, కంపర రాజ్యలక్ష్మి, ఏ శోభారాణి ,కె వెంకట నాగలక్ష్మి తదితరులు ప్రసంగించారు, అనంతరం పీఠం సభ్యులకు ముఖ్య అతిథులు బెహరా భాస్కరరావు, జియాని శ్రీధర్ చేతుల మీదగా మెమొంటో సాలువ తో సత్కరించారు.



# 'సలార్' తర్వాత ఓజీ ది గ్రేట్ : శ్రీయా రెడ్డి



ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. పవన్ కళ్యాణ్ హీరోగా సుజీత్ తెరకెక్కిస్తున్న గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా ఓజీ రాక కోసం అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల చివరిలో సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. దే కాల్ హిమ్ ఓజీ– ఈ సీజన్ మోస్ట్ అవైటెడ్ చిత్రంగా సంచలనాలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో ఒక కీలక పాత్రలో నటించిన శ్రీయా రెడ్డి మాట్లాడుతూ.. –సలార్ తర్వాత ఇటీవల కాలంలో పోషించిన అత్యంత ప్రామాణికమైన నటప్రదర్శన ఓజీలో చూస్తారని తెలిపారు. ఓజీలో తన పాత్ర ప్రత్యేకత గురించి శ్రీయా రెడ్డి ఏదీ దాచడం లేదు. ఈ పాత్ర చాలా వాస్తవికమైనది.. కఠినమైనది అని అభివర్ణించారు. ఇది కమర్షియల్ డ్రామా అయినా కానీ, నా లుక్స్– పెర్ఫార్మెన్స్ రెండింటిలోనూ వాస్తవానికి దగ్గరగా ఉండటం సంతోషాన్నిచ్చిందని తెలిపింది.945 మందికి ఫుడ్ పంపిణీ వయసు, శరీరం బయటికి కనిపించే ప్యాకేజీలను నేను చూడను.. నేను ప్రామాణికమైన, అర్థవంతమైన, ఎగ్జయిట్ చేసే పాత్రలను పోషించగలిగినంత కాలం పాత్ర వయస్సు లేదా శారీరక స్వరూపం పట్టించుకోను అని తెలిపారు. కాంప్లికేటెడ్ లేదా డీటెయిల్డ్ పాత్రలను ఇష్టపడతానని అన్నారు. ప్రభాస్ సలార్ చిత్రంలో రాధా రామ మన్నార్ అనే డెప్త్ ఉన్న పాత్రలో నటించింది. ఓజీలో పాత్ర అంతకుమించి అలరిస్తుందని శ్రీయా రెడ్డి ప్రామిస్ చేస్తున్నారు. ఓజీలో పవన్ ఓజాస్ గంభీర అనే పాత్రలో నటిస్తున్నారు. విదేశాల నుంచి ముంబైకి భారీ మిషన్‌పై వచ్చే గ్యాంగ్ స్టర్ గా పవన్ నటిస్తున్నారు. ప్రియాంక అరుల్ మోహన్ మహిళా కథానాయికగా నటించగా, బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మి విలన్ ఓమి భావు పాత్రలో నటించారు. థమన్ సంగీతం అందించిన మూడు పాటలు విడుదల చేయగా అద్భుత స్పందన వచ్చింది.

## అమరన్ తో భారీ హిట్.. కానీ ఇప్పుడు నో సౌండ్.



రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. కోలీవుడ్ యంగ్ హీరో శివ కార్తికేయన్.. రీసెంట్ అమరన్ మూవీతో ఎలాంటి హిట్ అందుకున్నారో అందరికీ తెలిసిందే. 2014లో జమ్ముకశ్మీర్ లో ఉగ్రవాదులతో పోరాటం చేస్తూ అసువులు బాసిన వీరుడు మేజర్ ముకుంద్ వరదరాజన్ జీవిత కథతో రూపొందిన ఆ సినిమా ఆడియన్స్ ను విపరీతంగా అలరించింది. రూ.335 కోట్లు సాధించింది. ఆ తర్వాత నెట్ ఫ్లిక్స్ ఓటీటీలోకి వచ్చి కూడా మంచి రెస్పాన్స్ అందుకుంది. దీంతో శివకార్తికేయన్ అప్ కమింగ్ చిత్రాలపై అందరి ఫోకస్ పడింది. ఇప్పుడు ఆయన మదరాసి మూవీతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. సెప్టెంబర్ 5వ తేదీన సినిమా విడుదల కానుంది. యాక్షన్ ప్యాక్డ్ ఎంటర్టైనర్ గా మదరాసిని ఏఐర్ మురుగదాస్ తెరకెక్కించారు. రుక్మిణీ వసంత్ హీరోయిన్ గా నటించిన సినిమాలో విద్యుత్ జమ్వాల్, బిజు మీనన్, విక్రాంత్, షబీర్ కల్లరక్కల్ కీలక పాత్రలు పోషించారు. శ్రీ లక్ష్మీ మూవీస్ బ్యానర్‌పై ఎన్. శ్రీలక్ష్మి ప్రసాద్ నిర్మించారు. అయితే అమరన్ వంటి విజయం తర్వాత శివకార్తికేయన్ నటిస్తున్న సినిమా కావడంతో ఆడియన్స్, అభిమానులు అంతా అంచనాలు పెట్టుకున్నారు. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు మురుగదాస్ కు కమ్ బ్యాక్ మూవీ అవుతుందని అంచనా వేశారు. ఎందుకంటే తుపాకీ, కత్తి, గజినీ వంటి బ్లాక్ బస్టర్ హిట్స్ ను సొంతం చేసుకున్న ఆయన.. కొంతకాలంగా సరైన హిట్ ను అందుకోలేకపోతున్నారు. అందుకే ఇప్పుడు మదరాసితో అలరిస్తారని.. కమ్ బ్యాక్ ఇస్తారని సినీ ప్రియులు ఊహించారు. అదంతా బాగానే ఉన్నా.. ఇప్పుడు సినిమాపై ఎలాంటి సౌండ్ లేదు. రిలీజ్ కు మరికొన్ని గంటల సమయమే ఉన్నా.. పెద్దగా మూవీ సందడి కనపడడం లేదు. తెలుగులో అలా అనుకుంటే కోలీవుడ్ లో పరిస్థితి అలాగే ఉంది. అక్కడ ఆయనకు మంచి క్రేజ్ ఉన్నా కూడా సినిమాపై బజ్ యావరేజ్ గా ఉందని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అమరన్ తో రూ.300 కోట్ల హిట్ అందుకున్నా ఇప్పుడు సౌండ్ లేకపోవడం గమనార్హం. ఆ రేంజ్ హైప్ లేకపోవడం కాస్త కలవరపెట్టే విషయం. దీంతో అమరన్ కు వచ్చిన ఓపెనింగ్స్.. ఇప్పుడు రావడం కష్టంగా ఉందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. మౌత్ టాక్ పాజిటివ్ గా.. స్ట్రాంగ్ గా ఉంటే తప్ప సాలిడ్ వసూళ్లు రాబట్టదని అంచనా వేస్తున్నారు. మరి ఏం జరుగుతుందో.. సినిమా ఎలా ఉంటుందో వేచి చూడాలి.

## మరీ ఇంత 'ఎ' కంటెంట్ అవసరమా..?




ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడు తున్నారు. కమర్షియల్ సినిమా అంటే మినిమం యూ/ఎ సర్టిఫికెట్ ఉండాల్సిందే అనేది ప్రస్తుత మాట. ఇక పెద్ద హీరోలు, ఇంకాస్త గట్టి కమర్షియల్ ఎలిమెంట్స్ ఉంటే ఎ సర్టిఫికెట్ రావాల్సిందే. గతంలో తమ సినిమాలకు ఎ సర్టిఫికెట్ వస్తే ఎక్కడ ఫ్యామిలీ ఆడియన్స్ దూరం అవుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు మాత్రం సినిమా వారి తీరు మారింది. ఎ సర్టిఫికెట్ వస్తే యూత్ ఆడియన్స్ ఖచ్చితంగా థియేటర్లకు క్యూ కడుతారని, ఫ్యామిలీ ఆడియన్స్ కి కూడా అలవాటే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. హింసాత్మక సన్నివేశాలు, రక్తపాతం కనిపించే సన్నివేశాలు ఈ మధ్య కాలంలో సినిమాల్లో చాలా కామన్ అయింది. ఒకప్పుడు ఎ సినిమా అంటే అడల్ట్ కంటెంట్ మూవీ అనేది. కానీ ఇప్పుడు యాక్షన్ సీన్స్ కి కూడా ఎ ఇస్తున్నారు అంటే ఏ స్థాయిలో హింసను ఆ సినిమాల్లో చూపిస్తున్నారో అర్థం చేసుకోవచ్చు. బాలీవుడ్ నుంచి మరో భారీ యాక్షన్ మూవీ.. ఆ మధ్య వచ్చిన కొన్ని యాక్షన్ సినిమాలకు ఎ సర్టిఫికెట్ రావడం ద్వారా మంచి వసూళ్లు నమోదు అయ్యాయి. బాలీవుడ్‌తో పోల్చితే ఈ మధ్య కాలంలో సౌత్ ఇండియాలో ఎక్కువగా హింస ఉంది. సింపుల్ సినిమాలు తీసే మలయాళం ఇండస్ట్రీ వారు సైతం ఎ సినిమాలను తీస్తున్నారు అంటే ఏ స్థాయిలో ప్రేక్షకులు యాక్షన్‌ను ఇష్టపడుతున్నారో అర్థం చేసుకోవచ్చు. హింసాత్మక సన్నివేశాలను కొందరు ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తారు.. కొందరు నార్మల్‌గా తీసుకుంటారు. ఓవరాల్‌గా హింస ఉండటం వల్ల పబ్లిసిటీ దక్కుతుంది, అంతే కాకుండా ప్రేక్షకుల అటెన్షన్‌ను ఎక్కువగా దక్కించుకోవచ్చు. అందుకే ఎ కంటెంట్ సినిమాలు ఈ మధ్య కాలంలో బాలీవుడ్‌లోనూ కామన్ అవుతున్నాయి అంటూ సినీ విశ్లేషకులు, ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. టైగర్ ష్రాఫ్ హీరోగా బాఘీ 4 మూవీ బాలీవుడ్ నుంచి రాబోతున్న బాఘీ ఫ్రాంచైజీ మూవీ బాఘీ 4 పై అంచనాలు భారీగా ఉన్నాయి. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలను సొంతం చేసుకున్న బాఘీ ఫ్రాంచైజీ సినిమాలకు ఏమాత్రం తీసి పోకుండా బాఘీ 4 సినిమాను రూపొందించారు. కానీ ఇప్పటి వరకు లేని విధంగా బాఘీ 4 సినిమాలో హింసాత్మక సన్నివేశాలు చాలానే ఉన్నాయట. సెన్సార్ నుంచి వచ్చిన సమాచారం ప్రకారం సినిమాలోని కొన్ని సీన్స్‌ను చూసి మరీ ఇంత హింస అవసరమా అన్నట్లుగా ప్రశ్నించారట.

## విలనీగా అనుష్క సిద్ధం..ఛాన్స్ తీసుకునేది ఎవరు?



స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. స్వీటీ అనుష్క ను వెండి తెరపై హీరోయిన్ గా చూసాం. కమర్శియల్ చిత్రాల్లో తానేంటే రుజువు చేసింది. 'అరుంధరి', 'భాగమతి' లాంటి చిత్రాల్లో సోలో నాయికగా సత్తా చాటడం చూసాం. %-%బాహుబలి%-% ఫ్రాంచైజీలో యువరాణిగా అలరించింది. టాలీవుడ్ లో దాదాపు స్టార్ హీరోలందర్నీ కవర్ చేసింది. చిరంజీవి, బాలయ్య, పవన్ కళ్యాణ్ తప్ప అందరితో నటించింది. కమర్శియల్ హీరోయిన్ గా అనుష్క కొత్తగా సాధించాల్సింది ఇక్కడేం లేదు. వైవిధ్యమైన చిత్రాలు..పాత్రలతో ప్రయోగాలు చేయడం తప్ప! అంతకు మించి స్వీటీ తెపై చెప్పాల్సింది ఏమీ లేదు. రొటీన్ పాత్రలతో బోర్ ఫీలైన నటి: అందుకే తనలో రెండవ కోణాన్ని తెరపైకి తేవడానికి తాను కూడా సిద్దంగా ఉన్నట్లు వెల్లడించింది. హీరోయిన్ పాత్రలు పోషించి తాను కూడా బోర్ ఫీలవుతుంది. అందుకే వాటికి భిన్నంగా ఉండే ప్రతి నాయిక పాత్రలు పోషించాలని ఉందన్న విషయాన్ని ఓపెన్ గా షేర్ చేసింది. అవును ఈ సంగతి తానే స్వయంగా రివీల్ చేసింది. వెండి తెరపై విలనీగా అలరించాలని ఉందని మనసులో మాటను బయట పెట్టింది. ఈ తరహా పాత్రలకు అనుష్క అన్నిరకాలుగా అర్హురాలే. ఎత్తుకు ఎత్తు..బరువుకు బరువు గల నటి. వాళ్లిద్దరి తర్వాత ఆమె: ప్రతి నాయిక ఆహార్యంలోనూ అదిరిపోతుంది. ఆమె ఇమేజ్ కు తగ్గ విలనీ పాత్ర పడిందంటే? అందులో అనుష్క మంచి నటిగా ఆరితేరుతుంది. అసలే టాలీవుడ్ లో విలన్ల కొరత ఉండనే ఉంది. అందులోనూ లేడీ విలన్లు అంటే ఒక్కరూ కూడా కనిపించదరు. అనుష్క లాంటి నటి విలన్ అయితే చాలా మందిని రీప్లేస్ చేస్తుంది. మేల్ విలన్స్ ను చూసి చూసి తెలుగు ప్రేక్షకులు కూడా బోర్ ఫీలవుతున్నారు. రమ్య కృష్ణ తర్వాత నీలాంబరి రేంజ్ లో ఎవరూ సక్సెస్ అవ్వలేదు. ఎవరు తీసుకుంటారా ఛాన్స్: ఆ తర్వాత కొంత మంది నటీమణులు నెగిటివ్ పాత్రలు పోషించారు గానీ పెద్దగా పండలేదు. రమ్యకృష్ణ తర్వాత తమిళ నటి వరలక్ష్మి కొన్ని చిత్రాల్లో ది బెస్ట్ పెర్ఫార్ మెన్స్ తో అదర గొట్టింది.

## కూలీ ఓటీటీలోకి వచ్చేదప్పుడే!




కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో వచ్చిన సినిమా కూలీ. ఈ సినిమాలో భారీ తారాగణం నటించింది. బాలీవుడ్ నుంచి ఆమిర్ ఖాన్ ఈ సినిమాలో ఓ గెస్ట్ రోల్ చేయగా, టాలీవుడ్ నుంచి కింగ్ నాగార్జున కూలీలో విలన్ గా నటించారు. కన్నడ స్టార్ ఉపేంద్ర, మలయాళ నటుడు సౌబిన్ షాహిర్ కూలీలో కీలక పాత్రల్లో నటించారు.భారీ క్యాస్టింగ్ తో తెరకెక్కిన ఈ సినిమాపై రిలీజ్ కు ముందు భారీ అంచనాలున్నాయి. కోలీవుడ్ నుంచి మొదట రాబోయే రూ.1000 కోట్ల సినిమా ఇదేనని కూలీ సినిమాపై చాలానే ఆశలు పెట్టుకున్నారు తమిళ ఆడియన్స్. కానీ రిలీజ్ తర్వాత వారి అంచనాలన్నీ తారుమారయ్యాయి. కూలీ సినిమాకు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం దక్కలేదు.దీంతో ఈ సినిమాకు మిక్స్డ్ టాక్ వచ్చింది. అయితే టాక్ ఎలా ఉన్నా కూలీ మూవీ వరల్డ్ వైడ్ గా రూ.500 కోట్లు వసూలు చేసింది. ఆగస్ట్ 14న ప్రేక్షకుల ఇండిపెండెన్స్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన కూలీ సినిమా బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలవగా, ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ఓ వర్గం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.ఈ నేపథ్యంలోనే కూలీ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్ గురించి అప్డేట్ వచ్చింది. సెప్టెంబర్ 11నుంచి ప్రైమ్ వీడియోలో కూలీ సినిమా రిలీజ్ కానున్నట్టు మేకర్స్ వెల్లడిస్తూ ఓ స్పెషల్ పోస్టర్ ను కూడా రిలీజ్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో కూలీ సినిమా సెప్టెంబర్ 11 నుంచి స్ట్రీమింగ్ కానుందని ప్రైమ్ వీడియో వెల్లడించింది. శృతి హాసన్, సత్యరాజ్ కీలకపాత్రలో నటించిన కూలీ సినిమాలో పూజా హెగ్డే స్పెషల్ సాంగ్ చేయగా సన్ పిక్చర్స్ సంస్థ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో నిర్మించిన విషయం తెలిసిందే.

## మా ఇద్దరికీ చాలా పోలీకలున్నాయి



దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. దుల్కర్ సల్మాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఎంతో మంది అమ్మాయిలకు రాకుమారుడు ఈయన. మలయాళ హీరో అయినప్పటికీ తెలుగులోనూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు దుల్కర్. ఓకే బంగారం సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించిన దుల్కర్ అప్పట్నుంచి తన ప్రతీ సినిమానూ తెలుగులోకి డబ్ చేస్తూ వస్తున్నారు. టాలీవుడ్ లో వరుస హిట్లతో దూసుకెళ్తున్న దుల్కర్ తెలుగులో తనకు మంచి ఆదరణ ఉందని గుర్తించిన దుల్కర్ మహానటి సినిమాలో జెమినీ గణేషన్ గా జీవించి ఎంతో మందిని మెప్పించారు. తర్వాత సీతారామం సినిమాతో రామ్ గా ఎంతో మంది మనసుల్ని గెలుచుకున్న దుల్కర్, రీసెంట్ గా లక్కీ భాస్కర్ తో మరో మంచి సక్సెస్ ను అందుకుని సక్సెస్‌ఫుల్ గా దూసుకెళ్తున్నారు. అయితే ఓ వైపు హీరోగా నటిస్తూనే దుల్కర్ తన బ్యానర్ లో సినిమాలు నిర్మిస్తారనే విషయం తెలిసిందే. సూపర్ హిట్ గా దూసుకెళ్తున్న కొత్త లోక తాజాగా దుల్కర్ తన సొంత బ్యానర్ అయిన వేఫేరర్ ఫిల్మ్స్ లో కొత్త లోక అనే సినిమాను తెరకెక్కించగా ఆ సినిమా సూపర్ హిట్ గా నిలిచి మంచి కలెక్షన్లతో బాక్సాఫీస్ వద్ద దూసుకెళుతుంది. కేవలం మలయాళంలోనే కాకుండా తెలుగులో కూడా ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వస్తుంది. రీసెంట్ గా ఈ సినిమా సక్సెస్ మీట్ ను హైదరాబాద్ లో నిర్వహించగా అందులో దుల్కర్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఆ హీరోయిన్ నాకు చెల్లి దుల్కర్ లాంటి అందమైన హీరో ఓ హీరోయిన్ గురించి మాట్లాడుతూ ఆమె తన చెల్లి లాంటిదన్నారు. కొత్త లోక హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ తనకు చెల్లి లాంటిదని, గత జన్మలో తామిద్దరూ ట్విన్స్ గా పుట్టి ఉంటామని అన్నారు. తనకు, కళ్యాణికి సేమ్ వర్రీస్, సేమ్ ఇన్‌సెక్యూరిటీస్ ఉంటాయని, చాలా విషయాల్లో ఇద్దరం సిమిలర్ గా ఉంటామని దుల్కర్ చెప్పగా ఇప్పుడాయన మాటలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఇక కొత్త లోక సినిమా విషయానికొస్తే డొమినిక్ అరుణ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఆగస్ట్ 28న రిలీజైంది. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మంచి టాక్ రాగా, మొదటి రోజే కొత్త లోక రూ.2.7 కోట్లు కలెక్ట్ చేసింది. సుమారు రూ.30 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా ఇప్పటికే నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లకు భారీ లాభాల్ని తెచ్చిపెట్టింది

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethateluguday@gmail.com